సామాజిక, రాజకీయ పక్షపత్రిక

25 మే 2017
పేజీలు : 36
వెల : 10/-

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల




## మూడేళ్ల ముచ్చటైన పాలన

# జనసందేశ్

జాతీయ చైతన్య జ్వాల

సామాజిక, రాజకీయ పక్షపత్రిక

సంపుటి:27 | సంచిక:13 | 25 మే 2017


ఈ సంచికలో...


- చేతులు తిప్పకుని, చేతలు దిద్దుకోవాలి! ... 3
- మౌలిక రంగాల పథకాల్లో అద్భుత పురోగతి ... 6
- మూడేళ్ల ముచ్చటైన పాలన ... 7
- మేలు చేస్తున్న మోదీ పథకాలు ...10
- తెలంగాణకు రెండు లక్షల కోట్ల కేంద్ర నిధులు ...12
- ఒకే దేశం - ఒకే పన్ను ...13
- నగరాలకు నూతన శోభ ...14
- 'దిక్కుతోచని స్థితిలో ప్రతిపక్షాలు' ... 17
- మిర్చి రైతులకు సంకెళ్లు ...18
- కాలం కబళించని నాయకులు! ... 20
- ధర్మమే మతం కాదు ... 21
- అంబేద్కర్ దృక్పథంతో నవ భారత నిర్మాణం ... 23
- 'తలాక్'పై ముస్లిం మహిళల నిరసనోద్యమం ... 24
- ప్రజాసంక్షేమమే మోదీ ప్రభుత్వం పరమావధి ...26
- సంఘ్ పరివార్‌పై ఫాసిస్టు ముద్రా..?! ...28
- అమిత్ షా పర్యటనతో మారనున్న రాజకీయ సమీకరణాలు ...29
- జిల్లాలకు, మోర్చాలకు నూతన ఇంచార్జీలు ...30
- మూడేళ్లలో ఎంత మార్పు! ...32



మీ వార్తలు, సంబంధిత ఫోటోలు (ఫోటోలోని వారి పేర్లు, బాధ్యతలతో సహా) మెయిల్‌ద్వారా కూడా జనసందేశ్‌కు క్షణాల్లో పంపించవచ్చు. మీరు పంపవలసిన చిరునామా (ఈ-మెయిల్): janasandesh@yahoo.co.in

janasandeshmag@gmail.com

Phone No :040 24650866



Editor, Printer & Publisher : **MANTHRI SRINIVASULU**
on behalf of Bharateeya Janata Party and
Printed at Kala Jyothi Process Pvt. Ltd., RTC 'X' Roads, Hyderabad.
Published at: Dr.Shyam Prasad Mukharji Bhavan,
Opp: Exhibition Grounds, Nampally, Hyderabad - 500 001.


# సంపాదకీయం

## చేతులు తిప్పకుని, చేతలు దిద్దుకోవాలి!

తెలుగు పాలకుల తీరు పురాణాల్లోని భస్మాసుర గాథను గుర్తుచేస్తున్నది. తెలంగాణ రాష్ట్రాన్ని సొంత జాగీరులా భావించి కుటుంబపాలన సాగిస్తున్న తెరాస అధినేత ఉద్యమాలు, నిరసనలే ఊపిరిగా రాజకీయ ప్రగతి సాధించిన వైనం ఎల్లరెరిగినదే.

తెలుగుదేశం పార్టీని స్థాపించిన నాటి నుండి అడుగడుగునా పార్టీ అధినేతకు తోడ్పాటుగా మీడియా సాగించిన ప్రచారం, 'ఖుఖ్ఖమూతి పిందెలు' వంటి వినూత్న పద ప్రయోగాలతో సాగిన వారి తిట్టుకవితల ప్రసంగాలకు మీడియా కల్పించిన ప్రాచుర్యం అగ్నికి ఆజ్యంలా తోడైన ఫలితంగా వారు అనతికాలంలో అధికారాన్ని అందుకోగలిగారన్న సత్యం మీడియా పుటల్లో భద్రంగా ఉంది.

పార్టీ అధినేతను పదవీచ్యుతుణ్ణి చేసిన చర్యను ఒకసారి వెన్నుపోటుగా ప్రచారం చేసి అధినేతకు అండగా నిల్చిన మీడియా అదే చర్య పునరావృతమైనప్పుడు దుష్టశక్తి నుండి పార్టీ రక్షణ చర్యగా మద్దతు తెలిపిన ఫలితంగా రెండో వెన్నుపోటుదారులు పాలకులు కాగలిగారన్నది జనంలో ఉన్న విమర్శ.

విచిత్రంగా తెలుగు పాలకులు ఇరువురూ ప్రజల భావ ప్రకటనా స్వేచ్ఛపైన, నిరసన తెలిపే హక్కుపైన ఇప్పుడు కత్తులు దూస్తున్నారు. తెలుగు పాలకుల వైఫల్యాలను ఎండగట్టే కథనాలపై భగ్గుమంటున్నారు. వారి చర్యలను తప్పుపట్టే విమర్శను, కార్టూన్లను సైతం సహించలేక పోతున్నారు. నిరసన తెలిపే ప్రజావేదిక లాంటి ధర్నాచౌక్‌ను ఎత్తివేయడానికి  తెరాస పాలకులు సంకల్పించడం నిరంకుశ ధోరణికి నిలువెత్తు నిదర్శనం.

రాజకీయ అవసరాల కోసం పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించుకోడానికి సైతం తెలుగు పాలకులు సిగ్గుపడడంలేదు. పోలీసు అండతో భయపెట్టి సోషల్ మీడియాను కట్టడి చేసే ప్రయత్నాలు తెదేపా కనుసన్నల్లో జరుగుతున్న వార్తలు వచ్చాయి. భాగ్యనగర్‌లో ఇందిరా పార్కు నుండి ధర్నాచౌక్ ఎత్తివేతకు నిరసన తెలిపే విపక్షాల ప్రయత్నాన్ని శాంతి భద్రతల సమస్యగా చిత్రించి విఫలం చేయడానికి, పోలీసులను సాధారణ దుస్తుల్లో రంగంలోకి దింపిన ఘటన తెరాసను కుట్రదారుల స్థాయికి దిగజార్చింది.

నిరసన తెలిపే దారులను  మూసేసిన పాలకులకు పట్టే గతికి శ్రీమతి ఇందిర పాలన, ఎమర్జెన్సీ అనంతర ఫలితాలే సాక్ష్యం. ధర్నాచౌక్ ఆక్రమణ ఫలించలేదని కాంగ్రెస్, కమ్యూనిస్టుల్లాంటి పార్టీలు నిరాశపడవచ్చు. గెలిచానని తెరాస సంబరపడవచ్చు.

విలక్షణమైన పార్టీగా బిజెపి విలక్షణ కార్యక్రమాలతో తెరాస ఆట కట్టించనుంది. పార్టీ సిద్ధాంతకర్త పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ శతజయంతి సంవత్సరాన్ని పురస్కరించుకుని జాతీయ స్థాయిలో రూపొందించిన కార్యక్రమాల్లో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ రంగంలోకి దిగనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 29 నుండి జూన్ 16 వరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పార్టీ విస్తరణ ప్రధాన లక్ష్యంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనే కార్యకర్తలు నాయకులు తమ స్వంత కార్యక్షేత్రాలను వదిలి పార్టీ యోజన ప్రకారం నూతన ప్రాంతాల్లో పార్టీ సిద్ధాంత ప్రచారం, విస్తరణ కోసం పనిచేస్తారు.

పోలింగ్‌బూత్ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమంలో పార్టీ సిద్ధాంతాలను వివరిస్తారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తారు. క్షేత్రస్థాయిలో అర్హులైన వారికి కేద్ర పథకాలు సజావుగా అందుతున్నవో లేదో విచారిస్తారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రప్రభుత్వ వైఫల్యాలు, అవకతవకలపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. పాలకుల వైఫల్యాలు, అవినీతి, అక్రమాలను ఖండిస్తూ నిరసన తెలిపే హక్కును హరిస్తున్న నిరంకుశధోరణికి వ్యతిరేకంగా జనచేతనను మేల్కొలిపి నిరసన ప్రదర్శనలకు సిద్ధం చేస్తారు. భాగ్యనగర్‌లోని ధర్నాచౌక్ మూసేసిన పాపానికి రాష్ట్రంలోని వేలాది పోలింగ్ బూత్‌ల నిరసన జ్వాలలు పాలకులను దహిస్తాయి. అధికారం సమాజ పరమేశ్వరుని వరమనే సత్యాన్ని మరచి, ప్రజాస్వామ్యహక్కులపై హస్తం మోపాలని చూసే పాలకులు భస్మాసురుల్లా దగ్ధం కాకముందే చేతులు తిప్పకుని చేతలు దిద్దుకోవాలి!

వర్తమానం

# మౌలిక రంగాల పథకాల్లో అద్భుత పురోగతి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పెట్రోలియం, సహజవాయువు, విద్యుత్, సంప్రదాయేతర ఇంధన వనరులు, గృహనిర్మాణం రంగాలతో సహా కీలకమైన మౌలిక సదుపాయాల రంగాలకు చెందిన పథకాలలో పురోగతిని మే 9న సమీక్షించారు. ఏప్రిల్ చివరి వారంలో అనుసంధానం సంబంధిత మౌలిక రంగాలపై నిర్వహించిన సమీక్షకు కొన సాగింపుగా నిర్వహించిన ఈ సమీక్షా సమావేశం దాదాపు 3 గంటల పాటు సాగింది. కేంద్ర ప్రభుత్వంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన అన్ని మంత్రిత్వ శాఖలు, ప్రధాన మంత్రి కార్యాలయం, నీతి ఆయోగ్ ఉన్నతాధి కారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

నీతి ఆయోగ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఈ సందర్భంగా ఒక ప్రజెంటేషన్‌ను సమర్పిస్తూ, సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి, తక్కువ ఖర్చుతో చేపట్టే ఇళ్ళ నిర్మాణం, గ్రామీణ ప్రాంతాలలో గృహ నిర్మాణం, ఎల్ఈడి బల్బులు సహా అనేక రంగాలలో ప్రశంసాయోగ్యమైన పురోగతి నమోదు అయిన తీరును సమావేశం దృష్టికి తీసుకువచ్చారు.

'ప్రధాన మంత్రి ఉజ్జ్వల యోజన' ఇంతవరకు 1.98 కోట్ల పేద (బిపిఎల్) కుటుంబాలకు ప్రయోజనాన్ని అందించింది. ఇంధన వనరులలో గ్యాస్ వాటా 8 శాతానికి పెరిగింది. 81 నగరాలు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌లలో భాగంగా లబ్ధిని పొందుతున్నాయి.

ఇథనాల్ మిశ్రమంపై మరింత శ్రద్ధ తీసుకోవాలని, ఇటువంటి పద్ధతులు విజయ వంతమైతే తద్వారా వ్యవసాయదారులు చాలా వరకు లాభపడతారని ప్రధాన మంత్రి సూచించారు. వ్యవసాయ సంబంధ వ్యర్థాలను వినియోగించుకోవడం కోసం 2వ తరానికి చెందిన బయో- ఇథనాల్ శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేయడం మరింత ముమ్మరం కావాలని ఆయన అన్నారు.

గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. మొత్తం 18,452 గ్రామాలకు



గాను, 13,000కు పైగా గ్రామాలకు విద్యుత్ సౌకర్యాన్ని సమకూర్చారు. అనుకున్న ప్రకారం 1,000 రోజుల లోపల దీనిని పూర్తి చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. 2016-17లో గ్రామీణ ప్రాంతాలలోని 22 లక్షలకు పైగా పేద కుటుంబాలకు విద్యుత్ కల్పించారు. అదే కాలంలో 40 కోట్లకు పైగా ఎల్ఈడి బల్బులను పంపిణీ చేశారు. ప్రాంతాల మధ్య విద్యుత్ ప్రసార సామర్థ్యాన్ని గణనీయంగా పెంపొందిం చారు. 2014 మే నెల నుండి 2017 ఏప్రిల్ మధ్య 41 గీగావాట్ల విద్యుత్ ప్రసార సామర్థ్యాన్ని జోడించారు.

మొత్తం సంప్రదాయేతర విద్యుదుత్పత్తి 57 గీగావాట్లను అధిగమించింది. గత ఆర్థిక సంవత్సరంలో ఈ రంగంలో 24.5 శాతం పెరుగుదల నమోదైంది. 2017 ఆర్థిక సంవత్సరంలో సౌర శక్తి రంగంలో అత్యధిక స్థాయిలో 81 శాతం సామర్థ్యాన్ని అదనంగా సంతరించుకోవడం జరిగింది. సౌర, పవన విద్యుత్ టారిఫ్‌లు ప్రస్తుతం గ్రిడ్‌తో సమాన స్థాయికి చేరుకున్నాయి. ఈ రేట్లు ఒక కిలోవాట్ గంటకు 4 రూపాయల కన్నా తక్కువ స్థాయిలో ఉన్నాయి. విద్యుత్తు అవసరాలన్నింటినీ పూర్తిగా సౌరశక్తి ద్వారానే తీర్చే విధంగా కొన్ని నమూనా సౌర నగరాలను ఏర్పాటు చేయాలంటూ ప్రధాన మంత్రి పిలుపునిచ్చారు. ఇదే కృషిని కిరోసిన్ విషయంలోనూ (కిరోసిన్ రహిత గ్రామాల ఆవిష్కరణ దిశగా) సాగించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

సౌరశక్తి సంబంధిత సామగ్రి తయారీకి ప్రాధాన్యం ఇవ్వాలని, ఇది ఉపాధి కల్పనకు ఊతం ఇచ్చే విధంగా ఉండాలని, అలాగే సంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి నుంచి కూడా గరిష్ట ప్రయోజనాన్ని పొందాలని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

'ప్రధాన మంత్రి ఆవాస్ యోజన'లో భాగంగా పల్లె ప్రాంతాలలో ప్రశంసా యోగ్యమైన పురోగతి సాధ్యపడినట్లు ఈ సమీక్ష సమావేశంలో గమనించారు. ఈ పథకం పురోగతిని పర్యవేక్షించడానికి ఐటి, అంతరిక్ష ఆధారిత సేవలను విస్తారంగా ఉపయోగించు కుంటున్నారు. 2017 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలో 32 లక్షలకు పైగా గృహాల నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ పథకంలో పాలుపంచుకొంటున్న పల్లె ప్రాంతాలకు చెందిన తాపీ పనివారికి ఇస్తున్న శిక్షణను, వారి నైపుణ్యాల స్థాయి ఎలా ఉంటుందో ప్రధాన మంత్రి ఈ సందర్భంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు.

విద్యుదీకరణ, ఐటి నెట్‌వర్క్‌లు, గృహ నిర్మాణం వంటి వేరు వేరు పథకాల విషయంలో ఒక ఏకీకృత విధానాన్ని పాటించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోరారు. ప్రతి ఒక్క పథకం విషయంలో అధ్వాన్న పనితీరును చాటుతున్న 100 జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందని ఆయన సూచించారు. తదుపరి సమీక్షలలో జిల్లా స్థాయి సమస్యలపై దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. అలా చేస్తే తగిన విధమైన పనితీరును కనబరచ లేకపోతున్న జిల్లాల తాలూకు పురోగతిని మరింత మెరుగైన రీతిలో పర్యవేక్షించడం వీలుపడుతుందని ఆయన అన్నారు.

-జనసందేశ్ ప్రతినిధి



మనం చేస్తున్నది పేదరికంపై పోరాటం. వారి లోపల దాగున్న ప్రతిభను జాగృతంచేసి విజయం సాధిద్దాం.

# ప్రధానితో జమాతే-ఉలేమా-ఎ హింద్ నాయకుల సమావేశం



ట్రిపుల్ తలాక్‌ను రాజకీయం చేయడాన్ని ముస్లిం సముదాయం అనుమతించకూడదని ప్రధాని నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఈ విషయంలో సంస్కరణను మొదలుపెట్టే బాధ్యతను తీసుకోవాలని జమాతే–ఉలేమా–ఎ హింద్ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. జమాతే–ఉలేమా–ఎ హింద్ నేతృత్వంలో 25 ముస్లిం మతపెద్దలు నరేంద్ర మోదీతో మే 9 న సమావేశమయ్యారు. ఈ ప్రతినిధి బృందంతో ప్రధాని మాట్లాడుతూ, సామరస్యం, మైత్రి అనేవి ప్రజాస్వామ్యం బలమని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశం ప్రత్యేకత అన్నారు. కశ్మీర్ సమస్యను నరేంద్ర మోదీ మాత్రమే పరిష్కరించగలరని ఆ ప్రతినిధులన్నారు. తలాక్ అంశంపై ప్రధాని వైఖరిని ప్రశంసించారు.

# సర్వోన్నత న్యాయస్థానంలో 'డిజిటల్ ఫైలింగ్' ప్రారంభం




ప్రధానమంత్రి నరేంద్రమోదీ మే 10న సర్వోన్నత న్యాయస్థానం వెబ్‌సైట్‌లో ఇంటిగ్రేటెడ్ కేస్ మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను అప్‌లోడ్ చేశారు. ఇది సుప్రీం కోర్టులో డిజిటల్ ఫైలింగ్ పద్ధతికి బాటవేస్తుంది. దీంతో కాగితరహితం దిశగా సుప్రీం ఒక ముందడుగు వేసినట్లయింది. కాగిత రహిత కార్యక్రమాలు పర్యావరణాన్ని పరిరక్షిస్తాయని, ఇది భవిష్యత్ తరాలకు అందించే గొప్ప సేవగా చెప్పారు.

# అనిల్ దవే మృతి తీరని లోటు



కేంద్ర పర్యావరణ, అటవీశాఖ మంత్రి అనిల్ మాధవ్ దవే మే 18న హఠాన్మరణం చెందారు. దవే మృతిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దవే మృతి వ్యక్తిగతంగా తనకు తీవ్ర నష్టమని, ముందురోజు సాయంత్రం వరకూ తనతో కీలక విధానాలు చర్చించినట్లు నరేంద్ర మోదీ తెలిపారు. దవే ఒంట్లో నలతగా ఉందని ఇంట్లో చెప్పడంతో కుటుంబసభ్యులు ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు దవే. 1956లో జూలై 6న మధ్యప్రదేశ్‌లోని బాద్‌నగర్‌లో దవే జన్మించారు. ఆరెస్సెస్‌లో చేరిన దవే.. నర్మదా నది సంరక్షణ కోసం పోరాడారు. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. దవే హఠాన్మరణంపై పలువురు కేంద్ర మంత్రులు, బిజెపి శ్రేణులు సంతాపం తెలిపాయి.

# బుద్ధుని బాటలో నడిచేందుకు కృషి చేద్దాం



ప్రధాని నరేంద్రమోదీ మే 11, 12న రెండు రోజుల పాటు శ్రీలంకలో పర్యటించారు. శ్రీలంక అధ్యక్షుడు మైత్రీపాల సిరిసేన, ప్రధాని రానిల్ విక్రమసింఘేలతో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇంటర్నేషనల్ వెసాక్ డే ఉత్సవాల సందర్భంగా ప్రసంగిస్తూ...భారతదేశం– శ్రీలంకలు బుద్ధ భగవానుడు బోధించిన ఆదర్శాల మేరకు సంయుక్తంగా పనిచేస్తాయని ప్రధాని ఆకాంక్షించారు. శాంతి, సహజీవనం, సార్వజనీనత, కరుణ తదితర విలువలతో కూడిన పాలన జరగాలని కోరారు. దురాశ, ద్వేషం, అజ్ఞానమనే మూడు విషాలను వ్యక్తులు, కుటుంబాలు, సమాజాలు, దేశాలు త్యజించాలన్నారు. పవిత్ర వెసాక్ దినోత్సవం నాడు అంధకారం నుండి బయటపడేందుకు జ్ఞానదీపాన్ని వెలిగించి, ఆత్మశోధన చేసుకుందామని, మిగిలినవన్నీ పక్కకునెట్టి సత్యానికి పెద్దపీట వేద్దామన్నారు. ప్రపంచాన్ని దేదీప్యమానం చేస్తున్న బుద్ధుని బాటలో నడిచేందుకు కృషి చేద్దామని సూచించారు.

# 2019 ఎన్నికల్లో విజయమే లక్ష్యం



సామాజిక సమరసతలో భాగంగా మే 10న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, ఛత్తీస్‌గఢ్ బస్తర్ పార్లమెంటు సభ్యుడు దినేశ్ కశ్యప్ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లక్ష్మన్ మాట్లాడుతూ.. పోరాడి సాధించుకున్న తెలంగాణలో టీఆర్ఎస్ నిరంకుశ పాలన సాగిస్తోందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఉదారంగా సాయం అందిస్తున్నా, ఆ నిధులను రాష్ట్రం దారి మళ్లిస్తోందని ఆరోపించారు. తెలంగాణలో 2019 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్, టీడీపీ బలహీనపడటంతో టీఆర్ఎస్‌కు బిజెపి మాత్రమే ప్రత్యామ్నాయమని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. కేజీ టు పీజీ విద్య, విద్యార్థుల ఫీజు రీఎంబర్స్‌మెంట్, దళితులకు 3 ఎకరాల భూమి, రెండు పడక గదుల ఇళ్ల పథకం అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఖమ్మంలో రైతులు ఆందోళన చేస్తే రౌడీలు, గుండాలుగా చిత్రీకరించి జైలుకు పంపిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని మిరప క్వింటాకు రూ.6250 మద్దతు ధర ప్రకటిస్తే, ఆ ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయకుండా అన్నదాతకు మరింత నష్టం కలిగిస్తోందన్నారు. దినేశ్ కశ్యప్ మాట్లాడుతూ తమ రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వమే వడ్డీలేని రుణాలను ఇస్తోందన్నారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మారావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్షులు సన్నే ఉదయ్ ప్రతాప్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# పార్టీని గడపగడపకూ తీసుకెళ్లాలి!



సామాజిక సమరసతలో భాగంగా మే 6న సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ బూత్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా కేంద్రమంత్రులు ఎం.వెంకయ్యనాయుడు, బండారు దత్తాత్రేయ, అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డితో పాటు రాష్ట్రనేతలు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... ప్రధాని మోదీ ఇంటింటికీ సుపరిచితుడయ్యారనీ, ఇక పార్టీని గడపగడపకూ తీసుకెళ్లే బాధ్యత కార్యకర్తలదేనని అన్నారు. మూడేళ్ల పాలనలో ఎక్కడా అవినీతికి చోటులేకపోవడం గొప్ప విజయమన్నారు. ఇటీవల ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే, కమ్యూనిస్టులు ఒక్క స్థానాన్నీ గెలవలేకపోయారన్నారు. దేశద్రోహులకు అండగా నిలబడటం, పార్లమెంటుపై దాడిచేసిన అఫ్జల్‌గురుకు వత్తాసు పలకడం వంటి పొరపాట్లే కాంగ్రెస్, కమ్యూనిస్టుల ఓటమికి కారణమన్నారు. తెలంగాణలో పేదలందరికీ సొంతిళ్లు ఉండాలని కేంద్రం తలిస్తే... రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిర్లిప్తంగా ఉందని కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ ఆరోపించారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో 9,800 ఇళ్లు నిర్మించాల్సి ఉండగా, 1400 ఇళ్లనే మంజూరు చేశారనీ, వాటికీ ఇంతవరకు శంకుస్థాపన చేయలేదన్నారు. 2019 నాటికి నియోజకవర్గంలోని అన్ని బస్తీల్లోనూ మరుగుదొడ్లు నిర్మిస్తామన్నారు.

# కేంద్ర పథకాలపై టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం




మే 11న మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో సామాజిక సమరసత కార్యక్రమాలు సందడిగా సాగాయి. ఈ కార్యక్రమాలో కేంద్ర మంత్రి అనంత్ కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు, సీనియర్ నాయకుడు నాగం జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. షాద్‌నగర్ జానంపేటలో స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్నారు. దళితవాడలో అల్పాహారం సేవించారు.

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అనంతకుమార్ ఆరోపించారు. పథకాలపై ప్రచారం చేయకపోవడంతో రాష్ట్ర ప్రజలు ఆ పథకాల ఫలాలు అందుకోలేకపోతున్నారన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు మాట్లాడుతూ అన్నంపెట్టే రైతులపై కేసులు పెట్టి నీచ రాజకీయాలను సాగిస్తున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనా తీరును దుయ్యబట్టారు. బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి బిజెపి నేతలు టి.ఆచారి, నాగూరావు నామాజీ, శాంతికుమార్, కొండయ్య, పడాకుల బాలరాజు, రతంగ్‌పాండురెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వం ఏ పార్టీదైనా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించాలి. - దీన్‌దయాళ్జీ




# మూడేళ్ల ముచ్చటైన పాలన

• భువన

ముఖచిత్ర కథనం



**స్వచ్ఛాగ్రహిగా మారుదాం !**
**స్వచ్ఛభారత్‌ను నిర్మిద్దాం !!**

### మోదీ ప్రధాని కాకముందు:

పాలకుల్లో నిర్ణయరాహిత్యం.. అడుగడుగునా అవినీతి, అక్రమాలు, కుంభకోణాలు.. నత్తనడకన అభివృద్ధి కార్యక్రమాలు.. ప్రజల్లో అలముకున్న నిరాశ, నిస్పృహలు.. ఇదీ నాటి భారతావని దుస్థితి.

### మోదీ వచ్చిన తర్వాత:

ధైర్యంగా నిర్ణయాలు తీసుకునేతత్వం... ప్రత్యర్థులు సైతం వేలెత్తి చూపలేనంత పారదర్శకత, జవాబుదారీతనం... శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు, పకడ్బందీగా సంక్షేమ పథకాలు.. బంగారు భవిష్యత్తుపై ప్రజల్లో ఆత్మవిశ్వాసం.. ఇది ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి.

బెంబేలెత్తించే దుస్థితి నుంచి ఆశలు పుట్టించే పరిస్థితికి కారణమైన మేలి మలుపు... **2014 మే 26!** భారత ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ బాధ్యతలు స్వీకరించిన రోజు... సరికొత్త భారత నిర్మాణానికి బీజం పడిన రోజు.

ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేస్తూ పొరుగు దేశాధినేతలను ఆహ్వానించి నూతన భారత నిర్మాణానికి తొలి అడుగు వేసిన నరేంద్ర మోదీ.. ఆ మహాయజ్ఞాన్ని నిర్విరామంగా కొనసాగిస్తూనే ఉన్నారు. ఆరుగాలం శ్రమించే రైతు నుంచి దేశ రక్షణకు ప్రాణాలు తెగించే సైనికుడి వరకు... కష్టాన్ని నమ్ముకున్న కార్మికుడి నుంచి అద్భుత ప్రతిభా, సామర్థ్యాలు సొంతం చేసుకున్న నిపుణుడి వరకు... పేదలు, దళితులు, వెనకబడిన వర్గాలు, చిరువ్యాపారులు, విద్యార్థులు, మహిళలు... అన్ని వర్గాలు వారిలో.. అన్ని రంగాలకు చెందినవారిలో సానుకూల మార్పు సుస్పష్టంగా కనిపిస్తుంది. అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. సంఘవ్యతిరేక శక్తులు అశక్తంగా మారిపోయాయి. ఎగవేతదారులకు మార్గాలు మూసుకుపోయాయి.

ఆర్థికవేత్తలు అభివృద్ధికి కొలమానంగా భావించే జీడీపీ, ద్రవ్యోల్బణం లాంటి అంకెలు మెరుగయ్యాయి. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభావితం చూపే అంశాలపై అంతర్జాతీయంగా ప్రసిద్ధి చెందిన సంస్థలిచ్చే రేటింగ్స్‌లో దేశం గణనీయంగా ముందడుగు వేసింది. అన్నింటికీ మించి దేశ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. వారి మోములో మళ్లీ చిరునవ్వు తొంగిచూసింది.


ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడేళ్ల పదవీ కాలంలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. అందులో పెద్దనోట్ల రద్దు, వస్తు సేవల పన్ను చట్టం తీసుకురావడం ఆర్థిక రంగంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు. ఈ రెండూ దేశ ఆర్థికస్థితిని మార్చగలిగేవే. దేశంలో వేళ్లూనుకున్న అవినీతి, నల్లధనాన్ని అంతమొందించడానికి దాదాపు 85 శాతంగా ఉన్న 500, 1000 నోట్లను రద్దు చేశారు. దీనిద్వారా తొలుత ఇబ్బందులు ఎదురవుతాయని, తద్వారా ప్రతిపక్షాలు బురద చల్లేందుకు యత్నిస్తాయని తెలిసినా దేశ క్షేమం కోసం దూరదృష్టితో కఠిన నిర్ణయం తీసుకున్న మోదీ దమ్మున్న నాయకుడు అనిపించుకున్నారు. ఇప్పటికే దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. దేశంలో డిజిటల్ లావాదేవీలు పెరగడమే కాకుండా పన్ను వసూళ్లు గణనీయంగా పెరిగాయి.

ఒకే దేశం, ఒకే పన్ను అంటూ వస్తు సేవల పన్ను జీఎస్టీని తీసుకురావడం మోదీకే చెల్లింది. ప్రతిపక్షాలను, రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించి ఈ చట్టాన్ని సాధించుకుంది మోదీ ప్రభుత్వం. నిర్ణయాలు తీసుకునే ధైర్యమే కాదు.. అనుకున్నది సాధించుకునే చతురతనూ కనబర్చింది. దీంతో రకరకాల పన్నులు పోయి ఒకే జీఎస్టీ రానుంది. భావితరాలకు కుంభకోణరహిత, డిజిటల్ వ్యవస్థను అందజేయడానికి ఈ చట్టం ఉపకరిస్తుంది. మెరుగైన భారత నిర్మాణం కోసం దోహదం చేస్తుంది.

### పెరిగిన భారత ప్రతిష్ఠ

2016లో పాకిస్థాన్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలపై చేసిన సర్జికల్ స్ట్రైక్స్ దేశ శక్తిసామర్థ్యాలు ప్రపంచానికి చాటిచెప్పాయి. ఉగ్రవాదంపై పోరులో భారత వైఖరికి ప్రపంచ దేశాల నుంచి విశేష మద్దతు లభించింది. అటు దాయాది దేశం ఒంటరిగా మిగిలిపోయింది. ఫలితంగా పాకిస్థాన్‌లో జరిగిన సార్క్ సమావేశాన్ని సభ్య దేశాలన్నీ బహిష్కరించాయి. మన సైనికుల శక్తి సామర్థ్యాలను మరింత పెంచేందుకు మోదీ ప్రభుత్వం ఆయుధ సంపత్తిని సమకూర్చుకుంటోంది. జపాన్‌తో అణు ఒప్పందం, చైనాను అదుపు చేయడం, వియత్నాం, తైవాన్, బంగ్లాదేశ్, నేపాల్‌తో సంబంధాలు మెరుగు పర్చుకోవడం, బ్రిక్స్- బ్రెజిల్ రష్యా, చైనా దక్షిణాఫ్రికా దేశాల కూటమిలో కీలక పాత్ర నిర్వహించడం కీలక పరిణామాలు. అటు ఆగ్నేయాసియా దేశాల కూటమిలో తూర్పు ఆసియా దేశాల బృందం సమావేశాలకు హాజరు కావడమే కాకుండా వందల కోట్ల రూపాయలు విలువ చేసే ఒప్పందాలు కుదుర్చుకోవడం, ఈ దేశాల వ్యవహారాలలో నాయకత్వ పాత్ర పోషించడం, అన్నింటికీ మించి క్షిపణి సాంకేతిక నియంత్రణ వ్యవస్థలో ప్రవేశం సంపాదించడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందనడంలో సందేహం లేదు.

| 31 MARCH, 2014 | ECONOMIC INDICATORS | 31 MARCH, 2017 |
|---|---|---|
| 9.46% | Consumer Inflation | 3.81% |
| -0.10% | Industrial Production | 5.2% |
| 10.25% | Home loan interest rate | 8.60% |
| 6.60% | GDP growth | 7.10% |
| $303.7 Billion | Foreign reserves | $372.7 Billion |
| $24.2 Billion | Foreign investment | $56.3 Billion |
| 4.6% | Fiscal deficit | 3.2% (2017-18 expected) |
| 22,386/6,704 | Sensex/ Nifty | 29,620/9,316 |




ఇక 2015 నాటి బాలల న్యాయ (బాలల సంరక్షణ) చట్టం ఆమోదించడం వల్ల మైనారిటీ తీరకుండానే హేయమైన నేరాలకు పాల్పడే వారిని విచారించడానికి న్యాయస్థానాలకు అవకాశం కలిగింది. ఆత్మహత్యను శిక్షార్హమైన నేరంగా పరిగణించకుండా ఉండడానికి 2016నాటి మానసిక ఆరోగ్య బిల్లు ఆమోదించారు. 2016 నాటి ప్రసూతి ప్రయోజన (సవరణ) బిల్లు ప్రసూతి సెలవును 12 వారాల నుంచి 26 వారాలకు పొడిగించడానికి ఉపయోగపడుతుంది. ఉద్యోగాలు చేసే మహిళలకు ఇది విశేషంగా ఉపకరిస్తుంది. ఫలితంగా ఉద్యోగినులు తమ పిల్లల సంరక్షణ పట్ల మరింత సమయం కేటాయించడానికి వీలు కలుగుతుంది. 2017 నాటి హెచ్.ఐ.వి., ఎయిడ్స్ బిల్లులు చికిత్సలో, విద్యలో, ఉద్యోగాలలో సమానత్వానికి అవకాశం కల్పిస్తాయి. మోదీ ప్రభుత్వం ఇలాంటి విప్లవాత్మక చట్టాలెన్నింటినో తీసుకొచ్చింది. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా చూడడానికి మోదీ ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంది.

అవకాశాలు లేని 7.5 కోట్ల మందికి ముద్రా బ్యాంకు ద్వారా రూ.3.5 కోట్ల మేర రుణాలు అందాయి. ఈ రుణాలు ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారికే దక్కాయి. వ్యవసాయేతర, నైపుణ్యం లేని కార్మికుల కనీస వేతనాన్ని 246 నుంచి 350 రూపాయలకు పెంచారు. బోనస్ చట్టాన్ని సవరించి కనీస బోనస్ రూ.3,500 నుంచి రూ.7000కు పెంచారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మెరుగులు దిద్దారు. దీని కోసం రికార్డు స్థాయిలో రూ.48,000 కోట్లు కేటాయించారు.

2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న లక్ష్యంగా మోదీ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టింది. ఫసల్ బీమా, ఈ-నామ్, యూరియాకు వేపపూత, భూసార కార్డులు, కిసాన్ ఛానెల్ ఆ కోవలోనివే. అటు గ్రామీణ విద్యుదీకరణకు అత్యంత ప్రాధాన్యతినిస్తోంది. యుద్ధ ప్రాతిపదికన దీనిని పూర్తి చేస్తుంది. ఫలితంగా రైతులకు విద్యుత్ అందుబాటులోకి వస్తుంది. సంప్రదాయక ఇంధన వనరులతో పాటు పవన విద్యుత్, సౌర విద్యుత్ లాంటి పర్యావరణహిత ఇంధన వనరులను పెంపొందించేందుకు విశేష కృషి చేస్తుంది.

అటు పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఉజ్జ్వల పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్లనిస్తుంది. స్వచ్ఛ భారత్‌తో మరుగుదొడ్లను నిర్మిస్తుంది. 2022 నాటికి అందరికీ సొంతిల్లు కల్పించాలనే లక్ష్యంతో


వివిధ పథకాల కింద పేదలకు ఇళ్లు కట్టిస్తోంది. మధ్యతరగతికి గృహ రుణాల్లో భారీగా వడ్డీ రాయితీనిస్తుంది. సామాజిక భద్రత కల్పించేలా పెన్షన్, బీమా యోజన ప్రవేశపెట్టింది. డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా ఇలా చెప్పుకుంటే మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలెన్నో ఉన్నాయి. అవన్నీ దేశాభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు దోహదం చేసేవే.

### మైనారిటీల కోసం

మోదీ ప్రభుత్వం చేపట్టిన గొప్ప పనుల్లో ముస్లిం మహిళలపై వివక్షకు కారణమైన తలాక్ సంప్రదాయానికి స్వస్తి పలికేందుకు ఉపక్రమించడాన్ని ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ట్రిపుల్ తలాక్ ముస్లిం మహిళల ప్రాథమిక హక్కులను హరించే దుస్సంప్రదాయం. ఇది రాజ్యాంగం 21వ అధికరణంలో హామీ ఇచ్చిన జీవించే హక్కు, స్వేచ్ఛను, భద్రతను హరిస్తుంది. ట్రిపుల్ తలాక్ అని విడాకులు ఇచ్చే పద్ధతి సహజ న్యాయ సూత్రానికి విరుద్ధం. ఓటు బ్యాంకు రాజకీయాలను పెంచి పోషించిన కాంగ్రెస్ ముస్లిం మహిళల సహజ హక్కులను కాపాడే యత్నం చేయకపోవడం దురదృష్టకరం. విడాకుల విషయంలో తీవ్ర వివక్ష ఎదుర్కొంటున్న ముస్లిం మహిళల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం ముమ్మార్లు తలాక్ అని విడాకులు ఇచ్చే సంప్రదాయాన్ని వ్యతిరేకించింది. ఈ విషయంలో సుప్రీం కోర్టు అంతిమ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగానే కాదు... ముస్లిం మహిళలు ప్రధాన జన జీవన స్రవంతిలో కలవడానికి మోదీ ప్రభుత్వం అనేక రకాలుగా ప్రయత్నిస్తోంది. దాదాపు మూడు లక్షల మదర్సాలలో చదువుకుంటున్న వారి కోసం మోదీ ప్రభుత్వం రూ. 3,738 కోట్ల వ్యయంతో నయీ మంజిల్ పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా బాల బాలికలకు మెరుగైన విద్య అందించే అవకాశం ఉంది. దీంతో వారు ఉద్యోగాలు సంపాదించవచ్చు. యూనివర్సిటీ చదువులు చదవొచ్చు. సాంప్రదాయిక కళల్లో నైపుణ్యం సంపాదించడానికి ఉద్దేశించిన ఉస్తాద్ నైపుణ్యాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన మరో పథకం. బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం మౌలానా ఆజాద్ జాతీయ అకాడమీ ద్వారా నైపుణ్యం సంపాదించడానికి సీఖో అవుర్ కమావో పథకం కూడా ప్రారంభించింది.

నయీ మంజిల్ పథకంతో పాటు మైనారిటీల కోసం నయీ ఉడాన్ పథకం యూపీఎస్‌సీ ప్రాథమిక పరీక్ష, ఎస్సెస్సీ ఉత్తీర్ణులైన వారికి ప్రయోజనం కలిగిస్తుంది. నయీ రోష్నీ మహిళల సాధికారికతకు ఉపకరిస్తుంది. దీనిని మౌలానా ఆజాద్ విద్యా నిధి కింద అమలు చేస్తారు. జాతీయ గ్రామీణ, పట్టణ పథకాల కింద అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. మధ్యాహ్న భోజన పథకం, సమగ్ర శిశు అభివృద్ధి పథకం




mudra

**ప్రధానమంత్రి ముద్రా యోజన (PMMY)**

- మంజూరైన ముద్రా రుణాలు **7 కోట్ల 65 లక్షలు**
- మంజూరైన మొత్తం **రూ.3 లక్షల 28 వేల కోట్లు**
- పంపిణీ అయిన మొత్తం **రూ.3 లక్షల 17 వేల కోట్లు**

**(మే 5, 2017 నాటికి)**

మొదలైన వాటిని అంగన్‌వాడీల ద్వారా అమలు చేస్తున్నారు. సరసమైన వడ్డీకి రుణాలు అందిస్తున్నారు. సర్వ శిక్షా అభియాన్, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలూ ఉన్నాయి. విదేశాలకెళ్లి చదువుకునే వారికి రుణ సదుపాయం కల్పిస్తున్నారు. రాష్ట్రీయ మాధ్యమిక్ శిక్షా అభియాన్, జన్ శిక్షన్ సంస్థాన్, బహుళ రంగ అభివృద్ధి పథకం లాంటివి ఎన్నో ఉన్నాయి. వీటి ద్వారా సదుపాయాలు కల్పించడం, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, సామాజిక-ఆర్థిక మౌలిక సదుపాయాల లాంటివి అందుబాటులో ఉంటాయి.

మోదీ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు ఫలప్రదం అవుతున్నాయని చెప్పడానికి యూపీఏ హయాంలో మైనారిటీలకు ప్రభుత్వ ఉద్యోగాలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో, బ్యాంకులలో 6.2, 6.8 శాతం ఉద్యోగాలే దక్కితే 2014-15లో ఈ వర్గాల వారికి 8.6 శాతం ఉద్యోగాలు దక్కడమే నిదర్శనం. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం జనాకర్షణలో నిమగ్నమైతే మోదీ ప్రభుత్వం సచార్ కమిటీ నివేదిక స్ఫూర్తితో అనేక కార్యక్రమాలు అమలు చేసి మైనారిటీల కోసం చేయగలిగినంతా చేసి సుపరిపాలన అమలు చేస్తోంది. అటు పార్సీ మహిళల అభ్యున్నతి కోసం కూడా మోదీ ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటోంది.

'సబ్ కా సాథ్ - సబ్ కా వికాస్' నినాదంతో మోదీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటు పడుతుంటే కాంగ్రెస్, కమ్యూనిస్టులు మాత్రం పసలేని ఆరోపణలతో మోదీపైనా, బిజెపిపైనా బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయి. ఎన్డీఏ ప్రభుత్వాన్ని దళిత వ్యతిరేకిగా, మైనార్టీ వ్యతిరేకిగా, సంపన్నుల పక్షపాతిగా చిత్రీకరించేందుకు చేయని ప్రయత్నం లేదు. అయితే ప్రజల్లో వారి వాదన నిలబడలేదు. దీంతో మోదీ ఆదరణ రోజురోజుకు పెరుగుతుందే కానీ తగ్గడం లేదు. ఇందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న వివిధ ఎన్నికల ఫలితాల్లో బిజెపి విజయాలే నిదర్శనం. మొత్తానికి మూడేళ్ల పాలనలో మోదీ ప్రభుత్వం వ్యవస్థలో జవాబుదారీతనాన్ని తీసుకొచ్చింది. అక్రమార్కులకు అడ్డకట్ట వేసింది. పేదల సంక్షేమానికి కృషి చేస్తోంది. అంత్యోదయ స్ఫూర్తితో అందరి అభివృద్ధికి పాటు పడుతోంది నరేంద్రమోదీ ప్రభుత్వం. ■

# మేలు చేస్తున్న మోదీ పథకాలు

## ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన

**లక్ష్యం:** ▶ అతివృష్టి, అనావృష్టి, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడం. ▶ రైతులకు సామాజిక భద్రత కల్పించడం.

**ప్రయోజనాలు:** ▶ నామమాత్రపు ప్రీమియంతో రైతులకు పంటబీమా. ▶ ఖరీఫ్ సీజన్‌లో ఆహార ధాన్యాలు, నూనె గింజల పంటలకు 2 శాతం ప్రీమియం. ▶ రబీ సీజన్‌లో ఆహార ధాన్యాలు, నూనె గింజల పంటలకు 1.5 శాతం ప్రీమియం. ▶ ఖరీఫ్, రబీ సీజన్‌లలో ఉద్యాన పంటలకు 5 శాతం ప్రీమియం.

## ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన

**లక్ష్యం:** ▶ ప్రమాద బీమాతో భరోసా కల్పించడం

**ప్రయోజనాలు:** ఏడాదికి కేవలం రూ.12 ప్రీమియంతో ప్రమాద బీమా. ▶ 18 నుంచి 70 వయస్సు గలవారికి వర్తింపు. ▶సేవింగ్స్ ఖాతాతో బీమా. ▶ ఆటో డెబిట్ సౌకర్యం. ▶ ప్రమాదంలో మరణించినా, శాశ్వతంగా వికలాంగులుగా మారినా రూ.2 లక్షల బీమా. ▶ పాక్షిక వైకల్యం చెందితే రూ.1 లక్ష బీమా

## దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన

**లక్ష్యం:** ▶ ప్రతి గ్రామానికి విద్యుత్ సరఫరా. ▶ వ్యవసాయానికి నిరంతర విద్యుత్. ▶ 2018 నాటికి సంపూర్ణంగా గ్రామీణ విద్యుదీకరణ.

**ప్రయోజనాలు:** ▶ విద్యుత్ సౌకర్యం లేని గ్రామాలకు విద్యుత్ సరఫరా. ▶ పటిష్టంగా విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థ.

## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన

**లక్ష్యం:** ▶ జీవిత బీమాతో భరోసా కల్పించడం

**ప్రయోజనాలు:** ▶ 18 నుంచి 50 ఏళ్ల వారికోసం ఈ పథకం. ▶ రూ.2 లక్షల జీవిత బీమా సదుపాయం.

▶ ఏడాదికి రూ.330 ప్రీమియం, అంటే రోజుకు ఒక రూపాయి కన్నా తక్కువ. ▶ బ్యాంకు ఖాతా తప్పనిసరి. ▶ ఈ పథకంలోని సభ్యులు ఏదైనా కారణం చేత మరణిస్తే వారి సంబంధీకులకు రూ.2 లక్షల బీమా. ▶ ప్రతి ఏడాది రెన్యువల్ చేసుకోవాలి

## అటల్ పెన్షన్ యోజన

**లక్ష్యం:** ▶ వృద్ధాప్యంలో ఆదాయ భద్రత. ▶ అసంఘటిత రంగంలోని 87 శాతం కార్మికులకు పెన్షన్

**ప్రయోజనాలు:** ▶ 60 ఏళ్ల తర్వాత ప్రతి నెలా రూ.1000 నుండి రూ.5000 వరకు పెన్షన్. ▶ వయస్సును బట్టి ప్రీమియం. ▶ ఎన్.పి.ఎస్ తరహాలో ఎ.పి.వైని 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గలవారికి వర్తింపు. ▶ పింఛన్ రూ.1000, రూ.2000, రూ.3000, రూ.4000, రూ.5000గా వర్తింపు. ▶ కనీసం 20 ఏళ్లు జమ చేయాలి.

▶ ప్రభుత్వ ఉద్యోగులు, సి.పి.ఎస్, ఇతర పథకంలో లేనివారు మాత్రమే అర్హులు. ▶ సభ్యుడి కంట్రిబ్యూషన్‌లో 50 శాతం ప్రభుత్వం ఇస్తుంది.

▶ ప్రీమియం నెలకు కనిష్టంగా రూ.42 నుండి గరిష్టంగా రూ.210.

## సుకన్య సమృద్ధి యోజన

**లక్ష్యం:** ▶ బాలికల పట్ల వివక్ష నిర్మూలించేలా, భ్రూణ హత్యలను అరికట్టేలా ప్రజలను చైతన్య పరచడం. ▶ బాలికా విద్యను ప్రోత్సహించడం.

**ప్రయోజనాలు:** ఈ పథకం కింద 10 సంవత్సరాల లోపు ఆడపిల్లలున్న తల్లితండ్రులు & సంరక్షకుల పేరు మీద ఖాతా.

▶ ప్రారంభ ఖాతా రూ.1000. ▶ సంవత్సరానికి కనిష్టంగా రూ.1000 గరిష్టంగా లక్షన్నర డిపాజిట్. ▶ అమ్మాయికి 18 సంవత్సరాలు నిండిన తర్వాత విద్య కోసం సగం డబ్బు తీసుకునే అవకాశం. ▶ జమ చేసిన డబ్బుపై వడ్డీ, ఆదాయ పన్ను రాయితీ. ▶ బ్యాంక్/పోస్టాఫీస్ ఖాతా తెరిచిన నుండి అమ్మాయికి 21 సంవత్సరాలు పూర్తయ్యే వరకు పథకం.

## ప్రధానమంత్రి కృషి సించాయి యోజన

**లక్ష్యం:** ▶ దేశంలో సాగుభూమిని పెంచడం. ▶ ప్రతి పంటకు సరిపడా సాగునీరు అందించడం.

**ప్రయోజనాలు:** ▶ వ్యవసాయానికి సాగునీటిని కల్పించడం. ▶ 75:25 నిష్పత్తితో కేంద్రం, రాష్ట్రాలు వ్యయం. ▶ ఈ శాన్య రాష్ట్రాల్లో 90:10 నిష్పత్తితో కేంద్రం, రాష్ట్రాలు వ్యయం. ▶ సేద్యపు నీటి సామర్థ్యాన్ని పెంపొందిస్తూ సూక్ష్మ సాగునీటి అభివృద్ధికి చర్యలు. ▶ వచ్చే 5 సంవత్సరాలలో రూ.50 వేల కోట్ల ఖర్చు.

## ప్రధానమంత్రి ముద్రా యోజన

**లక్ష్యం:** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకు రుణ సహాయం చేసేందుకు ప్రత్యేంగా ముద్రా (మైక్రో యూనిట్స్ డెవలప్‌మెంట్ రీ-ఫైనాన్స్ ఏజెన్సీ). ▶ చిన్న వ్యాపారులు, స్వయం సహాయక బృందాలు, స్వయం ఉపాధి పొందేవారికి చేయూత.

**ప్రయోజనాలు:** ▶ ఈ పథకం కింద రూ.10 లక్షల వరకు రుణాలు. ▶ రూ.20వేల కోట్లతో ఈ పథకం ప్రారంభం. ▶ అభి వృద్ధి దశల ఆధారంగా 3 రకాల రుణాలు. ▶ శిశు: రూ.50 వేల రుణం. ▶ కిశోర్: రూ.5 వేల నుండి రూ.5 లక్షల వరకు రుణం. ▶ తరుణ్ : రూ.5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు రుణం. ▶ ఈ పథకంలో 60 శాతం శిశు రుణాలు.



మహాద్భుతాలను సాధించడానికి దృఢ నమ్మకం మూలం. - స్వామి వివేకానంద

## బేటీ బచావో - బేటీ పఢావో

**లక్ష్యం:** ▶ బాలికలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం. ▶ ప్రజల దృక్పథంలో మార్పు తెచ్చి మగ, ఆడ పిల్లల నిష్పత్తిని పెంచడం.

**ప్రయోజనాలు:** ▶ స్త్రీ, పురుష నిష్పత్తి తక్కువగా ఉన్న 100 జిల్లాల్లో పథకం అమలు. ▶ బాలికల సంరక్షణ, భ్రూణ హత్యల నిర్మూలనకు చర్యలు. ▶ మినిస్ట్రీ ఆఫ్ చైల్డ్ డెవలప్‌మెంట్‌చే నిర్వహణ. ▶ ఈ పథకంలో భాగంగా సుకన్య సమృద్ధి యోజన. ▶ మాతృత్వ అభియాన్ కింద బాలింతలకు రూ.6 వేలు ఆర్థిక సాయం

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన

**లక్ష్యం:** ▶ 2022 నాటికి దేశంలో ప్రతి కుటుంబానికి సొంత ఇళ్లు కల్పించడం.

**ప్రయోజనాలు:** ▶ 2022 నాటికి బలహీన వర్గాలకు పూర్తిస్థాయిలో గృహాలు. ▶ పేదల కోసం 5 కోట్ల ఇళ్ల నిర్మాణం- గ్రామీణ ప్రాంతాల్లో 3 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 కోట్ల ఇళ్లు. ▶ బిపిఎల్ కుటుంబాల ఇంటి నిర్మాణానికి అయ్యే వ్యయంలో 75 శాతం కేంద్రం, 25 రాష్ట్రం భరిస్తాయి. ▶ మైదాన ప్రాంతాల్లో ఒక్కో ఇంటికి 1 లక్షా 20 వేలు, కొండ ప్రాంతాల్లో 1 లక్షా 30 వేల రూపాయల సాయం. ▶ నెలకు రూ.50 వేల వేతనం వచ్చే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు సొంత ఇల్లు లేకుంటే వారికి ఆర్థిక సాయం. ▶ 15 నుంచి 20 ఏళ్ల కాలపరిమితితో సబ్సిడీ రుణాలు.

▶ ఎంత రుణం తీసుకున్నా గరిష్టంగా రూ.6 లక్షల సొమ్ముకు 15 ఏళ్ల పాటు 6.5 చొప్పున వడ్డీ. ▶ గరిష్టంగా రూ.2.30 లక్షల వరకు డబ్బు ఒకేసారి లబ్ధిదారుడి ఖాతాలో జమ

## ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన (2016)

**లక్ష్యం:** ▶ పన్ను ఎగవేతదారుల జరిమానాతో వచ్చే ఆదాయాన్ని పేదల సంక్షేమానికి వినియోగించడం.

**ప్రయోజనాలు:** ▶ నల్లధనం వెల్లడిలో భాగంగా ప్రకటించిన ఆదాయంలో పన్ను, జరిమానా, సర్‌చార్జీ కలుపుకొని 50 శాతం చెల్లించాలి. ▶ 25 శాతం నగదు 4 సంవత్సరాల లాకిన్ పీరియడ్, లాకిన్ పీరియడ్‌లో వడ్డీ రాదు.

▶ జమ చేసిన నగదుతో పేదల సంక్షేమానికి ఖర్చు . ▶ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారు, మనీ ల్యాండరింగ్ చేసేవారు, బినామీలుగా వ్యవహరించేవారు ఈ పథకం పరిధిలోకి రారు.

## జన్ ధన్ యోజన

**లక్ష్యం:** ▶ పేదలను బ్యాంకులకు చేరువ చేయడం. ▶ ప్రతి కుటుంబానికి బ్యాంక్ ఖాతా. ▶ పేదలకు ఫైనాన్షియల్ అన్‌టచబులిటీ తొలగించడం.

**ప్రయోజనాలు:** ▶ బ్యాంకు ఖాతా లేని కోట్లాది మందికి జీరో బ్యాలెన్స్ అకౌంట్. ▶ ఖాతాతో పాటు రూపే డెబిట్ కార్డ్, రూ.లక్ష వరకు ప్రమాద బీమా, రూ.30వేల వరకు జీవిత బీమా.

## మేకిన్ ఇండియా

**లక్ష్యం:** ▶ ప్రజలకు ఉపాధి అవకాశాలు పెంచడం. ▶ దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చడం.

**ప్రయోజనాలు:** ▶ భారీగా పెట్టుబడుల ఆకర్షణ, పెరగనున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు. ▶ పరిశ్రమల స్థాపనకు సరళీకరణ విధానాలు. ▶ అంతర్జాతీయ స్థాయికి భారత పరిశ్రమలు. ▶ దేశంలో భారీ యంత్ర పరికరాల ఉత్పత్తి.

▶ తొలిదశలో రూ.930 కోట్ల వ్యయం.

## ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన

**లక్ష్యం:** ▶ పేద కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్.

**ప్రయోజనాలు:** ▶ రూ.8వేల కోట్లతో 5 కోట్ల పేద కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్. ▶ మహిళా లబ్ధిదారులకు సిలిండర్, రెగ్యులేటర్, గ్యాస్ స్టవ్. ▶ ప్రతి గ్యాస్ కనెక్షన్‌కు రూ.3200 వరకు ఖర్చు. ▶ రూ.1600 కేంద్రం సబ్సిడీ, మిగిలిన మొత్తం రుణం

## స్కిల్ ఇండియా

**లక్ష్యం:** ▶ మానవ వనరుల నైపుణ్యాలు పెంపొందించి జీవనోపాధి అవకాశాలు పెంచడం. ▶ మానవ వనరుల కొరతను తీర్చడం. ▶ నైపుణ్యానికి తోడుగా ఎంటర్‌ప్రీనర్‌షిప్ స్కిల్స్ పెంచడం.

**ప్రయోజనాలు:** ▶ 10 లక్షల మంది గ్రామీణ యువతకు శిక్షణ. ▶ గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలు. ▶ అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటుగా నైపుణ్యాభివృద్ధి. ▶ ప్రైవేట్, అంతర్జాతీయ శిక్షకులతో శిక్షణ.

▶ వికలాంగుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ. ▶ సాఫ్ట్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్‌లోనూ శిక్షణ.


## స్వచ్ఛ భారత్ అభియాన్

**లక్ష్యం:** ▶ 2019 అక్టోబర్ 2 గాంధీ 150వ జయంతి నాటికి పరిశుభ్ర దేశాన్ని సాధించడం. ▶ రూ.2 లక్షల కోట్లతో 120 మిలియన్ల మరుగుదొడ్ల నిర్మాణం. ▶ మంచినీటి సరఫరా మెరుగుపర్చడం, కాలుష్యాన్ని నివారించడం.

**ప్రయోజనాలు:** ▶ దేశంలో 2.47 లక్షల గ్రామ పంచాయితీలకు ఏటా రూ.20 లక్షల చొప్పున నిధులు. ▶ నిర్మల్ భారత్ అభియాన్ ఈ పథకంలో విలీనం.

# తెలంగాణకు రెండు లక్షల కోట్ల కేంద్ర నిధులు

- తెలంగాణ విద్యుత్ రంగ అభివృద్ధి కోసం రూ.41,000 కోట్ల కేంద్రం రుణం. ఉత్తర–దక్షిణ భారత విద్యుత్ గ్రిడ్ అనుసంధానంతో రాష్ట్రానికి అందుబాటులో నాణ్యమైన, చవకైన విద్యుత్. అనేక విద్యుత్ ప్రాజక్టులకు సత్వర అనుమతులు. తెలంగాణలోని 12 మున్సిపాలిటీలలో పైలట్ ప్రాజెక్టు కింద ఎల్ఇడి బల్బుల పంపిణీ.
- 2022 నాటికి ప్రతి కుటుంబానికి సొంత ఇళ్లు ఉండాలన్న పథకం కింద పేదల ఇంటి నిర్మాణానికి రూ.1.50 లక్షల ఆర్థికసాయం. ఇంటి రుణంపై లబ్ధిదారుడికి రూ.2.40 లక్షల మేర ప్రయోజనం.
- రాష్ట్రంలో 6.35 లక్షల చిరు వ్యాపారులకు రూ.6,765 కోట్ల ముద్రా రుణాలు మంజూరు.
- రూపాయికి కిలో బియ్యం పథకంలో కేంద్రం వాటా రూ.29.67, రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు రూ.3715 కోట్ల కేంద్ర నిధులు.
- కేంద్రం సహకారంతో వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు అందుతున్న ఆసరా పెన్షన్ పథకం అమలు. 60 సంవత్సరాల పైబడిన వారికి రూ.200, 80 సంవత్సరాలు పైబడిన వారికి రూ.500, వితంతువులకు, దివ్యాంగులకు రూ.500 చొప్పున కేంద్రం సాయం.
- మాతృత్వ అభియాన్ కింద బాలింతలకు రూ.6 వేలు ఆర్థిక సాయం చేస్తున్న మోదీ ప్రభుత్వం
- రాష్ట్రంలో రవాణా సౌకర్యాలను మెరుగుపర్చేందుకు రూ.60,000 కోట్ల విలువ గల రహదారి ప్రాజెక్టులు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం.
- రాష్ట్రంలో ఉపాధి హామీకి రూ.48 వేల కోట్ల కేంద్ర నిధులు. 100 నుంచి 150 రోజులకు 'మన్‌రేగా' పని దినాలు పెంపు.
- రూ.5200 కోట్లతో రామగుండం ఎరువుల కర్మాగారం పనులు. 2000 మందికి ఉపాధి. తెలంగాణకు సమృద్ధిగా యూరియా, అమోనియం నైట్రేట్, ఎరువుల సరఫరా.
- రాష్ట్రంలో రైతులను ఆదుకునేందుకు పంట రుణాల కోసం రూ.30 వేల కోట్లు కేటాయింపు.
- ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఫుడ్ పార్క్‌ల ఏర్పాటు. ఒకొక్క ఫుడ్ పార్క్‌కు రూ.55 కోట్ల కేంద్రం సబ్సిడీ.
- ఈ–నామ్‌లో రాష్ట్రంలోని 44 వ్యవసాయ మార్కెట్ల అనుసంధానం. మార్కెట్ల అభివృద్ధికోసం రూ.75 లక్షల ఆర్థిక సహాయం.
- ప్రధానమంత్రి కృషి సించాయి యోజన కింద 11 రాష్ట్ర ప్రాజెక్టుల నిర్మాణం. రూ.1196 కోట్ల నిధులు మంజూరు. ఇప్పటికే రూ.538 కోట్ల నిధులు రాష్ట్రానికి విడుదల.
- వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కోసం కేంద్ర సబ్సిడీ రాష్ట్రంలో గోడౌన్ల నిర్మాణం.
- మైక్రో ఇరిగేషన్ కోసం నాబార్డు ద్వారా రూ.874 కోట్లు రుణం, రూ.200 కోట్లు గ్రాంటు.
- రాష్ట్రంలో రూ.4 వేల కోట్లతో డిఫెన్స్ ప్రాజెక్టులు. 2,500 మందికి ఉద్యోగ అవకాశాలు.
- మెదక్‌లో నిమ్జ్ (జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి) ఏర్పాటు. భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం, 2.61 లక్షల మందికి ఉపాధి.
- రాష్ట్రంలో డ్రైపోర్ట్, లెదర్ ఫ్యాక్టరీ, ఆర్మూర్‌లో రూ.55 కోట్లతో సెజ్ ఏర్పాటుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకారం.
- బీబీనగర్‌లో రూ.1200 కోట్లతో ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ ఏర్పాటుకు అంగీకారం.
- సనత్‌నగర్‌లో రూ.1200 కోట్లతో 100 ఎంబిబిఎస్ సీట్ల ఇన్‌టేక్‌తో ఈఎస్ఐసీ మెడికల్ కాలేజీ.
- వివిధ ఆరోగ్య పథకాల కింద తెలంగాణకు రూ.7వేల కోట్ల నిధులు కేటాయింపు.
- రూ.202 కోట్లతో మెదక్‌లో ఉద్యానవన విశ్వవిద్యాలయం ఏర్పాటు. వరంగల్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అంగీకారం.
- యాదాద్రి భువనగిరి, నిజామాబాద్ జిల్లాలో కేంద్రీయ విద్యాలయాలు మంజూరు.
- మావోయిస్టు ప్రభావిత జిల్లాలైన కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాలలో మౌలిక వసతుల కల్పనకు రూ.400 కోట్ల కేంద్ర నిధులు.
- శ్యామప్రసాద్ ముఖర్జీ రుర్బన్ పథకంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలంలో రూ.100 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు.
- 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్ర గ్రామపంచాయితీలకు రూ.4265 కోట్ల కేంద్ర నిధులు. ఒక్కో గ్రామ పంచాయితీకి సగటున రూ.80 లక్షల కేంద్ర నిధులు.
- తెలంగాణలో మున్సిపాలిటీలకు రూ.1720 కోట్ల కేంద్ర నిధులు. సగటున ఒక మున్సిపాలిటీకి రూ.21 కోట్లు చొప్పున నేరుగా కేంద్ర నిధులు.
- స్మార్ట్‌సిటీస్‌గా వరంగల్, కరీంనగర్ అభివృద్ధి. ఈ నగరాలకు రూ.500 కోట్ల కేంద్ర నిధులు. హృదయ్ పథకంలో వరంగల్ అభివృద్ధి. తెలంగాణలో 12 అమృత్ నగరాలకు రూ.832 కోట్ల కేంద్ర నిధులు.
- కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రూ.900 కోట్ల ప్రత్యేక కరవు నిధులు.
- నీల్‌క్రాంతి పథకం కింద చేపల పెంపకానికి 2015–16లో రూ.156.25 కోట్లు, 2016–17లో రూ.146.5 కోట్లు.
- జ గొర్రెల పెంపకానికి జాతీయ సహకార సంఘాల అభివృద్ధి సంస్థ రూ.3 వేల కోట్ల ఆర్థిక సహకారం. రూ.1,000 కోట్ల గ్రాంటు.
- మోదీ ప్రభుత్వంలో రూపుమారుతోన్న తెలంగాణ రైల్వే. చకచకా పూర్తవుతున్న పెండింగ్ ప్రాజెక్టులు. పట్టాలపైకి కొత్త ప్రాజెక్టులు.
- భద్రాద్రి కొత్తగూడెంలో రెండో విమానాశ్రయం మంజూరు. వరంగల్ ఎయిర్‌పోర్ట్‌తో పాటు రాష్ట్రంలో మరో మూడు మినీ విమానాశ్రయాలకు గ్రీన్ సిగ్నల్.
- ఉజ్వల పథకం ద్వారా రాష్ట్రంలోని 25 లక్షల పేద కుటుంబాలకు ఉచితంగా వంట గ్యాస్ కనెక్షన్.
- రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి వందల కోట్ల రూపాయల కేంద్ర నిధులు.




# ఒకే దేశం - ఒకే పన్ను

• డా॥ కె.రవీంద్ర, రిటైర్డ్ జాయింట్ కమిషనర్, కమర్షియల్ టాక్స్

వస్తు సేవల పన్ను జీఎస్టీ భారతదేశ పరోక్ష పన్నుల విధానంలో విప్లవాత్మక, చారిత్రాత్మక మార్పు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బిజెపి విజయం. వివిధ పార్టీలు, రాష్ట్రాల అభ్యంతరాల మధ్య కొన్ని సంవత్సరాలుగా నలుగుతూ వస్తున్న జీఎస్టీ మోదీ ప్రభుత్వ కృషితో చట్టరూపం దాల్చింది. జీఎస్టీతో ప్రజలకే కాదు.. ప్రభుత్వానికి, వ్యాపారవేత్తలకూ ప్రయోజనకారి అవుతుంది. జాతీయస్థాయిలో ఏకీకృత పన్ను విధానం అమలులోకి వస్తుంది.

### వస్తు సేవా పన్ను (జీఎస్టీ) అంటే..?

ప్రస్తుతం ఉన్న పాత పద్ధతి ప్రకారం ఒక్కో రాష్ట్రం ఒక్కో పన్నుల విధానం ఉంది. కానీ జీఎస్టీ అమలైతే దేశవ్యాప్తంగా ఒకే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల వినియోగదారునికి వ్యయం తగ్గే అవకాశముంది. అంతేకాదు స్థూల జాతీయోత్పత్తి కూడా 1.5 నుంచి 2.0 శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుందని ఆర్థిక విశ్లేషకుల అంచనా వేస్తున్నారు.

### పరోక్ష పన్నుల విధానంలో విప్లవాత్మక మార్పు

జీఎస్టీ అమలులోకి వస్తే కేంద్ర పన్ను విధానం విప్లవాత్మకమైన మార్పులు రానున్నాయి. ప్రస్తుత కేంద్ర పన్నులైన సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, సర్‌చార్జీలు, సెస్సులు, ఎక్సైజ్, కస్టమ్స్ అదనపు పన్నులు రద్దు కానున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో విధించే వ్యాట్, అమ్మకపు పన్ను, విలాస పన్ను, ప్రవేశ పన్ను, వినోదపు పన్ను, ప్రకటన పన్నులు కలుపుకొని మొత్తం 12 కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పన్నులు జీఎస్టీలో విలీనం అవుతాయి. ఏకీకృత పన్నుల విధానం అమల్లోకి వస్తుంది.

### లాభాలు:

1. ఏకీకృత పన్ను విధానంతో సామాన్య ప్రజానీకంపై పన్ను భారం తగ్గుతుంది. అలాగే వాణిజ్య కార్యకలాపాలు మరింత సులభతరం అవుతాయి. వ్యాపారవేత్తలు వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు తిరిగే అవసరం ఉండదు.

2. జీఎస్టీ విధానంలో పన్నుపై పన్ను ఉండదు. దీంతో ప్రజలపై పన్ను తగ్గుతుంది.

3. జీఎస్టీ పూర్తిగా సాంకేతికసరంగా నడుస్తుంది. రిజిస్ట్రేషన్, రిటర్నుల దాఖలు డిజిటల్‌లోనే సాగుతాయి.

4. జీఎస్టీలో పన్ను ఎగవేతకు ఆస్కారం ఉండదు. అన్ని లావాదేవీలు కంప్యూటర్ ఆధారంగానే జరగాలి కాబట్టి ప్రతి బిల్లును నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది. ఈ ఆదాయం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడుతుంది.

5. ప్రధాని మానస పుత్రిక 'మేక్ ఇన్ ఇండియా'కు జీఎస్టీ దోహదం చేస్తుంది. సరళమైన ఏకీకృత విధానం వల్ల విదేశీ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉంది.

6. జీఎస్టీ సులభతర వ్యాపారానికి (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) దోహదం చేస్తుంది. విదేశీ పెట్టుబడులను ఆకర్షిస్తుంది.

7. జీఎస్టీలో నాలుగు రకాల పన్ను స్లాబులు ఉంటాయి. వస్తువు, సేవ ఆధారంగా 5, 12, 18, 28 శాతం పనున్నలు ఉంటాయి.

8. చమురు ఉత్పత్తులు, మద్యంపై జీఎస్టీ అమలు కాదు. పాత పద్ధతిలోనే వీటిపై పన్నులుంటాయి.

9. సామాన్యుడు నిత్యం వినియోగించే ఆహార ధాన్యాలపై జీఎస్టీ విధించరు. అంటే పప్పు దినుసులు, నూనెలు, తృణ ధాన్యాలు జీఎస్టీ ఉండదు.

10. చిన్న, మధ్య వ్యాపారస్తులకు జీఎస్టీ పెద్ద ఊరటగా చెప్పవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో సంవత్సరానికి రూ.20 లక్షల టర్నోవర్ దాటిన వ్యాపారులు మాత్రమే జీఎస్టీ పరిధిలోకి వస్తారు.

11. 50 లక్షల టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులు కాంపోజిషన్ స్కీం ద్వారా పన్ను చెల్లించవచ్చు. వీరికి జీఎస్టీ రేట్లు అమలు కావు. పూర్తి టర్నోవర్‌పై నిర్ణీత శాతం పన్ను చెల్లించవచ్చు. ఉదాహరణకు రెస్టారెంట్లు 5 శాతం, వస్తువులపై 2 శాతం, ఇతర సేవలపై 1 శాతం పన్ను చెల్లిస్తే సరిపోతుంది. ఇది సామాన్య వ్యాపారులకు ఎంతో ఉపయోగకరం.

12. జీఎస్టీ విధానంలో సీజీఎస్టీ, ఎస్‌జీఎస్టీ, ఐజీఎస్టీ అనే మూడు రకాలైన పన్నులు ఉంటాయి. సీజీఎస్టీ, ఎస్‌జీఎస్టీ ఒక రాష్ట్రంలో జరిగే లావాదేవీలపై విధిస్తారు. ఐజీఎస్టీ వివిధ రాష్ట్రాల మధ్య జరిగే లావాదేవీలపై విధిస్తారు.

జీఎస్టీ పన్ను విధానంలో ప్రపంచంలో 156 దేశాల్లో అమలవుతోంది. జీఎస్టీతో పరోక్ష పన్నులు పోయి ఏకీకృత పన్ను విధానం రావడంతో వ్యాపారస్తులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అగత్యం తప్పుతుంది. ఇంతటి ప్రయోజనకారి అయిన జీఎస్టీ నరేంద్రమోదీ ప్రభుత్వం చొరవ, కృషితోనే సాధ్యమైంది. ■

### జీఎస్టీతో లాభాలు:



తక్కువ పన్ను భారం | వాణిజ్య కార్యకలాపాలు మరింత సులభతరం | జీడీపీ పెరుగుదల

### కేంద్ర పన్నుల్లో విలీనమయ్యే రాష్ట్ర పన్నులు




- వ్యాట్
- అమ్మకపు పన్ను
- కొనుగోలు పన్ను
- లగ్జరీ పన్ను
- ప్రవేశ పన్ను
- వినోదపు పన్ను
- ప్రకటనల పన్ను
- స్టేట్ సెస్, ప్రవేశ పన్ను

ఆచరణలో విజ్ఞులు సలహాలిస్తారు, మేధావులు ఆచరిస్తారు, మూర్ఖులు విభేదిస్తారు.




# నగరాలకు నూతన శోభ




**యం. వెంకయ్యనాయుడు**
కేంద్ర పట్టణాభివృద్ధి, సమాచార, ప్రసారాల శాఖ మంత్రి


ప్రపంచం మారుతున్న కొద్దీ నగరాల తీరుతెన్నులు మారిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా పట్టణ జనాభా పెరిగిపోతోంది. ఉద్యోగం, ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, విజ్ఞానం, వినోదాల కోసం ప్రజలు పట్టణబాట పడుతున్నారన్నది విస్మరించలేని వాస్తవం. ఉదాహరణకు 1976లో పట్టణ జనాభా శాతం 37.8 శాతం. అది 1996 నాటికి 45.1 శాతానికి పెరిగింది. 2016 నాటికి ఈ జనాభా 54.5 శాతం దాటింది. త్వరలో ప్రపంచ దేశాల్లో పట్టణ జనాభా 60 శాతం చేరనుంది. మనదేశంలోనూ పట్టణ జనాభా అతివేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం 32.37 శాతానికి పెరిగిన పట్టణ జనాభా, 40 శాతం వైపు పరుగెడుతోంది. ఈ నేపథ్యంలో కొన్ని ఆసక్తికరమైన విషయాలు మనం తెలుసు కోవాల్సి ఉంది! గడచిన రెండు వందల సంవత్సరాల్లో ప్రపంచ జనాభా ఆరు రెట్లు పెరిగింది. పట్టణ జనాభా రెండింతలైంది. అయితే పట్టణీకరణకు కేటాయించిన మొత్తం భూమి పెరుగుతున్నప్పటికీ, ఎక్కువ శాతం జనాభా తక్కువ భూభాగంపై నివసిస్తున్నారు. ఉదాహరణకు అమెరికా జనాభాలో 62.5 శాతం నగరాల్లో నివసిస్తున్నప్పటికీ వారు అక్కడి భూభాగంలో 3.5 శాతం భూమిని మాత్రమే ఆక్రమించుకున్నారు. భారతదేశంలోనూ అత్యధిక జనాభా గల పెద్ద నగరాలకే ప్రజలు మరింతగా వచ్చి చేరుతున్నారు. దీనివల్ల ఇరుకైన ఇళ్లలో, చాలీచాలని వసతుల మధ్య ప్రజలు జీవించాల్సి వస్తోంది. ప్రపంచ జనాభాలో 54.5 శాతం పట్టణ ప్రజలు కేవలం రెండు శాతం భూమినే ఉపయోగించు కుంటున్నప్పటికీ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)కి 70 శాతం దోహదం చేస్తున్నారు. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా వ్యర్థపదార్థాలు, ఉద్గారాలు 70 శాతం పట్టణ ప్రాంతాల నుంచే వస్తున్నాయి.

### పట్టణీకరణతో సవాళ్లు

తాజా పరిస్థితి ప్రపంచానికి ఎన్నో సవాళ్లు విసురుతోంది. మెరుగైన అవకాశాల కోసం పట్టణాలవైపు పరుగులిడుతున్న ప్రజలకు ప్రాథమిక వసతులు, జీవన సదుపాయాలు కల్పించకపోతే పట్టణీకరణ దుర్భరంగా మారుతుంది. దాదాపు నాలుగు దశాబ్దాల క్రితమే ఐక్యరాజ్య సమితి ఈ అంశంపై దృష్టి సారించింది. 1976లో కెనడాలోని వాంకూవర్‌లో తొలి మానవ ఆవాసాల కార్యక్రమం (యూఎన్ హ్యాబిటేట్) సదస్సును నిర్వహించింది. ప్రతి రెండు దశాబ్దాలకోసారి


> భారతదేశంలోనూ అత్యధిక జనాభా గల పెద్ద నగరాలకే ప్రజలు మరింతగా వచ్చి చేరుతున్నారు. దీనివల్ల ఇరుకైన ఇళ్లలో, చాలీచాలని వసతుల మధ్య ప్రజలు జీవించాల్సి వస్తోంది. ప్రపంచ జనాభాలో 54.5 శాతం పట్టణ ప్రజలు కేవలం రెండు శాతం భూమినే ఉపయోగించుకుంటున్నప్పటికీ స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)కి 70 శాతం దోహదం చేస్తున్నారు. అదేసమయంలో ప్రపంచవ్యాప్తంగా వ్యర్థపదార్థాలు, ఉద్గారాలు 70 శాతం పట్టణ ప్రాంతాల నుంచే వస్తున్నాయి.

సమావేశమై నగరాల భవిష్యత్తుపై సమీక్షలు జరపాలని అందులో నిర్ణయించింది. ఆ మేరకు 1996 టర్కీలోని ఇస్తాంబుల్‌లో, 2016 అక్టోబర్ 17-20 తేదీల మధ్య ఈక్వెడార్‌లోని క్విటోలో యూఎన్ హ్యాబిటేట్ సదస్సులు జరిగాయి. 2010 యూఎన్ నివేదిక ప్రకారం పట్టణీకరణ పెరుగుతున్న కొద్దీ మురికివాడల్లో ఇరుకిరుకు ఆవాసాల్లో, సురక్షిత తాగునీరు, పారిశుద్ధ్యం లేక జీవిస్తున్నవారి సంఖ్య పెరుగుతోంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 82.7 కోట్ల ప్రజలు మురికివాడల్లో నివసిస్తున్నారు. మరో మూడేళ్లలో వీరి సంఖ్య దాదాపు 89 కోట్లకు చేరనుంది. ఈ సవాళ్లను ఎదుర్కోవాలంటే సమర్థవంతమైన స్థానిక స్వపరిపాలన అవసరమని పలు ప్రపంచ సంస్థలు గుర్తించాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది మే 8న కెన్యా దేశంలోని నైరోబీలో జరిగిన యూఎన్ హ్యాబిటాట్ గవర్నింగ్ కౌన్సిల్ సదస్సు స్థిరమైన పట్టణాభివృద్ధిని వేగవంతం చేయడం, నగరాల్లో పర్యావరణ మార్పుపై ప్రధానంగా దృష్టి సారించింది. ఈ సదస్సులోనే నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్టణాభివృద్ధి కోసం భారతదేశం చేస్తున్న కృషికి, గుర్తింపునకు నిదర్శనం! ఐక్యరాజ్య సమితిలోని దాదాపు 193 సభ్యదేశాలు ఏర్పరచుకున్న యూఎన్ హ్యాబిటాట్‌కు మూడు ప్రధాన సంస్థలు విధానాలను నిర్ణయిస్తాయి. ఆర్థిక, సామాజిక మండలి, యూఎన్ హ్యాబిటాట్ గవర్నింగ్ కౌన్సిల్, శాశ్వత ప్రతినిధుల కమిటీ (సీపీఆర్) ద్వారా సమితికి చెందిన సాధారణ అసెంబ్లీ ఈ సంస్థకు దిశానిర్దేశం చేస్తాయి. గవర్నింగ్ కౌన్సిల్‌లోని 58 మంది సభ్యులను ఆర్థిక, సామాజిక మండలి ప్రతి నాలుగేళ్లకు ఒకసారి ఎన్నుకుంటుంది. ఈ 58 సభ్యదేశాలు ప్రపంచంలోని అయిదు ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి.

యూఎన్ హ్యాబిటాట్‌లో ఆఫ్రికా దేశాలు, లాటిన్ అమెరికా, కరేబియన్ దేశాలు, తూర్పు-పశ్చిమ ఐరోపా దేశాలు, ఆసియా-పసిఫిక్ దేశాలు అయిదు గ్రూపులుగా పనిచేస్తాయి. ఈ బృందాలు అయిదు సంస్థలను ఏర్పరచు కున్నాయి. ఆసియా పసిఫిక్ దేశాలకు కూడా కాకతాళీయంగా భారత్ అధ్యక్షత వహిస్తోంది. 2016 డిసెంబర్‌లో గృహనిర్మాణం, పట్టణా భివృద్ధిపై జరిగిన ఆసియా పసిఫిక్ దేశాల సదస్సులో నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. నగరాలు, మానవ ఆవాసాలను సురక్షితంగా మార్చడం, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను కల్పించడం, అందరికీ ఇళ్లు నిర్మించడం, పరిశుభ్రత పాటించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం, పట్టణాల్లో సుపరిపాలనకు అనువైన చట్టాలు, భూమి, పట్టణ ప్రణాళిక, ఆర్థిక వ్యవస్థ, పన్నుల సమీకరణ, ఆస్తుల పరిరక్షణ, ప్రజారవాణా,


చేయడానికి చాలా సమయం పట్టేలా ఉందంటూ యువత వదిలిపెట్టిన పనిని చేయడానికి వృద్ధాప్యం సిద్ధమవుతుంది. - సోమర్‌సెట్ మామ్

ప్రమాదాల, ప్రకృతి విపత్తుల నివారణ, పునరావాసం, సామర్థ్య నిర్వహణకు సంబంధించి యుఎన్ హ్యాబిటాట్ నూతన పట్టణ అజెండాలోని అంశాలను అమలు చేయాలని 'న్యూదిల్లీ డిక్లరేషన్' ప్రకటించింది. యుఎన్ హ్యాబిటాట్ సమావేశాల ప్రధాన ఉద్దేశాలు– ప్రపంచ దేశాలు తమ అనుభవాలను ఒకరికొకరు తెలుసుకోవడం, వివిధ దేశాల్లో ఉత్తమ ఆచరణను గుర్తించి, తమ దేశాల పరిస్థితులకు అనుగుణంగా అమలు చేయడం, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆహ్వానించడం, మెరుగైన సేవలందించడం, ఆన్‌లైన్ అనుమతులు, జీపీఎస్ మ్యాపింగ్, పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించడం. పరిపాలనలో ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే పట్టణ సుపరిపాలన సాధ్యమవుతుందని యుఎన్ హ్యాబిటాట్ గుర్తించింది. స్థానిక సంస్థల్లో ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకుని స్వపరిపాలన ద్వారానే పట్టణీకరణ ప్రజాస్వామికంగా జరుగుతుందనని యుఎన్ హ్యాబిటాట్ భావిస్తోంది. యుఎన్ హ్యాబిటాట్ 'అర్బన్ కాంపైన్' మొదలైన చర్యల ద్వారా పౌర సమాజాన్ని మరింత జాగృతం చేస్తుంది. స్థానిక సంస్థలు, ప్రైవేట్ రంగ పరిశోధన సంస్థలు, వృత్తి నిపుణులు, విద్యావేత్తలు, పార్లమెంటేరియన్లు, కార్మిక సంఘాలు, యువజన బృందాలు, ప్రసార సాధనాలతో కలిసి బహుముఖంగా పనిచేస్తుంది. యుఎన్ హ్యాబిటాట్‌కు నిధులు సభ్యదేశాల నుంచి, అంతర్జాతీయ సంస్థల నుంచి వస్తాయి. జనరల్ కౌన్సిల్ వివిధ దేశాల అనుభవాలను క్రోడీకరించి వాటిని తీర్మానాలుగా రూపొందిస్తుంది. వాటిని ఏకగ్రీవంగా ఆమోదింపజేసి ఐక్యరాజ్య సమితి ద్వారా అమలు చేసే ప్రయత్నం చేస్తుంది. సవాళ్లను గుర్తించి, అందరికీ ఆమోదయోగ్యమైన అజెండాపై కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తుంది. ఈ తీర్మానాల ప్రభావం ఐక్యరాజ్య సమితి సభ్యదేశాలపై గణనీయంగా ఉంటుంది. యుఎన్ హ్యాబిటాట్ సమావేశాలకు ముందు గవర్నింగ్ కౌన్సిల్ బ్యూరో సమావేశం ఉంటుంది. అధ్యక్ష దేశంతోపాటు ముగ్గురు ఉపాధ్యక్షులు, ఒక కార్యదర్శి, ఒక రాపోర్టర్ (సంధానకర్త)ని



> చారిత్రక వారసత్వ స్థలాలు, వాటి సమీప ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలకు మద్దతునిచ్చే వారసత్వ నగరాల అభివృద్ధి 'హృదయ్' ద్వారా జరుగుతోంది. ప్రధాన నగరాల్లో మెట్రోలను విస్తరించడం తదితర చర్యల ద్వారా పట్టణ రవాణాకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇంకా ప్రజల్లో నైపుణ్యాభివృద్ధి కల్పించే జాతీయ పట్టణ జీవనోపాధి పథకం, పేదల్లో నిరుపేదలకు చేయూతనిచ్చే దీనదయాళ్ అంత్యోదయ మొదలైనవన్నీ ప్రధాని చొరవతో పెద్దయెత్తున అమలవుతున్నాయి.

కౌన్సిల్ ఎన్నుకుంటుంది. కెన్యా, రష్యా, గ్వాటెమలా దేశాలు ఈసారి ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యాయి. రెండేళ్లపాటు ఈ పదవీ కాలం ఉంటుంది. నూతన పట్టణ అజెండాను సమర్థంగా అమలు చేసేందుకు గల అవకాశాలపై కెన్యాలో సదస్సు జరిగినప్పుడు, యుఎన్ హ్యాబిటాట్‌కు భారత్ అధ్యక్షత వహించాలని సభ్యదేశాలు ఏకగ్రీవంగా తీర్మానించాయి.

### పట్టణాభివృద్ధి విధానం

పట్టణ పాలన, స్థానిక సంస్థలకు సంబంధించి మన ఆలోచన విధానంలో గణనీయ మార్పు రావాలని, అధికార వికేంద్రీకరణ జరిపి స్థానిక సంస్థలకు విధులు, నిధులు, అధికారాలను కట్టబెట్టినప్పుడే సరైన పట్టణీకరణ సాధ్యమవుతుందని నేను అధ్యక్షోపన్యాసంలో చెప్పాను. పట్టణీకరణ గురించి భారతదేశ అనుభవాన్ని వివరిస్తూ మౌలిక సదుపాయాలు, మెరుగైన పౌర సరఫరాల కల్పన స్థానిక సంస్థల పరిధిలో ఉన్నాయని, 73, 74వ రాజ్యాంగ సవరణల ప్రకారం 29 అంశాలను స్థానిక సంస్థలకు బదిలీ చేసి నిధులు, విధులు, అధికారాలను దఖలు పరచాల్సిన అవసరం ఉందన్నారు. అయితే రాజ్యాంగ సవరణల్లో ఎక్కువ భాగం ఇంకా పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని చెప్పాను. మనదేశంలో పట్టణీకరణ ప్రాధాన్యాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముందుగానే గుర్తించారు. పట్టణీకరణ వాస్తవికతను దృష్టిలో ఉంచుకుని నూతన పట్టణాభివృద్ధి విధానానికి రూపకల్పన చేశారు. ఎన్నో ప్రధాన కార్యక్రమాలు ప్రారంభించారు. పట్టణ జీవితాలను మెరుగుపరచి, పరిశుభ్రమైన, సరైన వాతావరణం కల్పించడం కోసం వంద 'స్మార్ట్' (ఆకర్షణీయ) నగరాలను అభివృద్ధి చేస్తున్నాం. అయిదు లక్షల జనాభా దాటిన 500 నగరాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు అమృత్ పథకానికి శ్రీకారం చుట్టాం. 2022 నాటికి అందరికీ ఇళ్ల పథకం కింద రెండు కోట్ల ఇళ్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మిస్తున్నాం. పరిశుభ్రమైన, పర్యావరణానికి అనుకూలమైన, సమర్థమైన ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ టెక్నాలజీలను ఉపయోగించడాన్ని స్వచ్ఛభారత్ ప్రోత్సహిస్తోంది. చారిత్రక వారసత్వ స్థలాలు,

వాటి సమీప ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలకు మద్దతునిచ్చే వారసత్వ నగరాల అభివృద్ధి 'హృదయ్' ద్వారా జరుగుతోంది. ప్రధాన నగరాల్లో మెట్రోలను విస్తరించడం తదితర చర్యల ద్వారా పట్టణ రవాణాకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇంకా ప్రజల్లో నైపుణ్యాభివృద్ధి కల్పించే జాతీయ పట్టణ జీవనోపాధి పథకం, పేదల్లో నిరుపేదలకు చేయూతనిచ్చే దీనదయాళ్ అంత్యోదయ మొదలైనవన్నీ ప్రధాని చొరవతో పెద్దయెత్తున అమలవుతున్నాయి. వీటన్నింటికీ దన్నుగా 'మేక్ ఇన్ ఇండియా', 'డిజిటల్ ఇండియా', 'స్కిల్ ఇండియా', 'స్టార్ట్ అప్ ఇండియా' దోహదం చేస్తున్నాయి. నగరాలు ఒకదానితో మరొకటి పోటీపడేందుకు మొట్టమొదటిసారి 'క్రెడిట్ రేటింగ్'ను అనుసరిస్తున్నాం. స్వచ్ఛసర్వేక్షణ్ పేరిట నగరాల మధ్య పోటీ ఏర్పాటుచేస్తున్నాం. అవసరమైన చోట్ల పబ్లిక్-ప్రైవేట్ భాగ స్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నాం. గృహనిర్మాణ రంగానికి పెద్దపీట వేస్తున్నాం. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాం. అందుబాటు ధరల్లో ఇళ్ల నిర్మాణానికి మౌలిక సదుపాయాల హోదా కల్పించాం. ప్రధానమంత్రి జోక్యంతో బ్యాంకు రుణాల వడ్డీరేట్లు తగ్గించాం. ఆర్థికంగా బలహీనవర్గాల వారికి, తక్కువ ఆదాయ వర్గాలకు ఆరున్నర శాతం, దిగువ మధ్యతరగతికి నాలుగు శాతం, మధ్యతరగతికి మూడు శాతం వడ్డీ మినహాయించాం. ఆర్థికమంత్రి కేంద్ర బడ్జెట్‌లో గృహనిర్మాణ రంగానికి ప్రోత్సాహకాలు ప్రకటించారు.

రాబోయే రోజుల్లో జీవించడానికి యోగ్యమైన నగరాల సూచికను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నాం. జనాభాకు తగ్గ వసతులు, విద్య, ఆరోగ్య, వైద్య ప్రమాణాలు, భద్రత, గృహనిర్మాణం, సరైన రవాణా సౌకర్యాలు, రహదారులు, ఉపాధి, ఆర్థికావకాశాలు, తక్కువ జీవన వ్యయం, అధిక జీవన ప్రమాణాలు, పారిశుద్ధ్యం, ప్రణాళికాబద్ధమైన వాతావరణం మొదలైనవి ఉన్నప్పుడే నగరాలు జీవించడానికి యోగ్యంగా ఉంటాయి. ఇలాంటి నగరాల నిర్మాణమే నేడు ప్రధాన అజెండా కావాలి. మనదేశంలో రవాణా రంగంలో వినూత్న చర్యలు చేపడుతున్నాం. కార్లవంటి ప్రైవేట్ రవాణా బదులు పబ్లిక్ రవాణా రంగాన్ని, మెట్రో, సబర్బన్ రైళ్లను ప్రోత్సహిస్తున్నాం. విద్యుత్‌తో నడిచే బస్సులను ప్రవేశపెట్టడం ఈ విధానంలో భాగం. సైకిల్ ప్రయాణాన్ని ప్రోత్సహించడం, పాదచారులకు ఫుట్‌పాత్ సౌకర్యం కల్పించడం ఈ విధానం ఉద్దేశం. దీనివల్ల కాలుష్యం, రద్దీ తగ్గుతాయి. ప్రజల భాగస్వామ్యం లేకపోతే పట్టణాభివృద్ధికి సంబంధించిన సవాళ్లను ఎదుర్కోవడం కష్టం. ఇందుకు ప్రజాప్రతినిధులతో కూడిన స్థానిక సంస్థలు నిర్మాణాత్మకంగా పనిచేయాల్సి ఉంటుంది. ప్రజా ప్రతినిధులు, గుత్తేదారులు టెండర్ల విషయంలో కాకుండా మౌలిక

> **ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అందుబాటులో ధరల్లో ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి ఇంటికీ లక్ష రూపాయల నుంచి రూ.2.40 లక్షల వరకు కేంద్రసాయాన్ని ఆమోదించడం అన్నింటికన్నా ప్రధానమైన చర్య. ఈ మొత్తంలో 18 లక్షల ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే రూ.30 వేలకోట్ల మేర కేంద్రసాయం మంజూరైంది. ప్రాజెక్టులు ఆమోదం పొందుతున్న కొద్దీ ఈ నిధులు మరింత పెద్ద మొత్తంలో విడుదల కానున్నాయి.**

సదుపాయాల కల్పనపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాలి. నగరాల్లో పచ్చదనం పెంపొందించడం, పారిశుద్ధ్యాన్ని ప్రోత్సహించడం, ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, సోలార్ వీధి దీపాలు, ఎల్ఈడీ విద్యుత్ కల్పించడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంది. రింగ్‌రోడ్లు, బైపాస్ రోడ్ల ద్వారా రవాణా రద్దీ తగ్గించాలి. పట్టణ సంస్థలు ఆదాయాల్ని పెంచుకోవడానికి వినూత్న మార్గాలను అవలంబించాలి. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు, విధానాల రూపకల్పన చేసినా, స్థానిక సంస్థలు, ప్రజల భాగస్వామ్యం ఉంటేనే నగరాలు నవజీవన స్వర్గాలుగా మారడం సాధ్యం!

### నిధులే నిధులు

నూతన పట్టణ పథకాలను ప్రకటించిన నాటినుంచి ఇప్పటివరకు నా పరిధిలోని రెండు మంత్రిత్వ శాఖలు పట్టణ మౌలిక సదుపాయాలను మెరుగుపరచేందుకు నాలుగు లక్షల కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులకు అనుమతినిచ్చాయి. ఇప్పటివరకూ అనుమతి పొందిన 60 స్మార్ట్ నగరాలకు రూ. 1.38 లక్షల కోట్లు, అమృత్ పథకానికి రూ. 78 వేలకోట్లు, స్వచ్ఛభారత్ పథకానికి (పట్టణాల్లో) రూ. 66 వేల కోట్లు. నూతన మెట్రో ప్రాజెక్టులకు రూ. 45 వేల కోట్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణాల్లో) కింద అందుబాటు ధరలో ఇళ్ల నిర్మాణానికి రూ. 1.04 లక్షల కోట్లు మంజూరయ్యాయి. నగర పాలనకు అవసరమైన వనరులను విస్తరించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికే భారీయెత్తున రూ. 1.25 లక్షల కోట్ల మేరకు సహాయం ప్రకటించింది. ఇది గత యూపీఏ ప్రభుత్వం కేటాయించినదానికంటే మూడు రెట్లు ఎక్కువ. అటల్ మిషన్ కింద రూ. 50 వేలకోట్లు, స్మార్ట్ నగరాల పథకం కింద రూ. 48 వేలకోట్లు, స్వచ్ఛభారత్ మిషన్ (పట్టణాల్లో) రూ. 14,643 కోట్లు, హృదయ్ కింద కేటాయించిన రూ. 500 కోట్లు ఈ మొత్తంలో భాగం. వీటికి అదనంగా నూతన మెట్రో ప్రాజెక్టులకు 50 శాతం ఈక్విటీ తోడ్పాటు లభిస్తుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర మంత్రివర్గం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అందుబాటులో ధరల్లో ఇళ్ల నిర్మాణం కోసం ప్రతి ఇంటికీ లక్ష రూపాయల నుంచి రూ. 2.40 లక్షల వరకు కేంద్రసాయాన్ని ఆమోదించడం అన్నింటికన్నా ప్రధానమైన చర్య. ఈ మొత్తంలో 18 లక్షల ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే రూ. 30 వేలకోట్ల మేర కేంద్రసాయం మంజూరైంది. ప్రాజెక్టులు ఆమోదం పొందుతున్న కొద్దీ ఈ నిధులు మరింత పెద్ద మొత్తంలో విడుదల కానున్నాయి. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం నగర ప్రభుత్వాలకు రూ. 87 వేలకోట్లు లభించనున్నాయి. 13వ ఆర్థిక సంఘం ఆమోదించిన రూ. 27 వేలకోట్ల కంటే ఇది ఎన్నో రెట్లు ఎక్కువ. ■



అజ్ఞానమే అన్ని దురదృష్టాలకు హేతువు. ఏదో ఒకటి నేర్చుకోకపోవడం కంటే అసలు పుట్టకుండా ఉండటమే మంచిది. - ప్లేటో

ముఖాముఖి

# 'దిక్కుతోచని స్థితిలో ప్రతిపక్షాలు'



**కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాష్ జవదేకర్ బిజెపి సీనియర్ నాయకుల్లో ఒకరు. వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పార్టీ తరఫున ప్రచారం చేశారు. ఇటీవల జరిగిన మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన కీలకపాత్ర పోషించారు. ఇటీవల ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో జవదేకర్ ఎన్డీఏ ప్రభుత్వం మూడేళ్ళు పూర్తి చేసుకోవడం గురించి, బిజెపి విస్తరణ కార్యక్రమాల గురించి, దేశంలో విద్యావ్యవస్థను మార్చడానికి తాను చేస్తున్న ప్రయత్నాల గురించి వివరించారు.**

**ప్ర: గత మూడేళ్ళలో ఎన్డీఏ ప్రభుత్వ పనితీరు, విజయాల గురించి వివరిస్తారా?**

**జ:** మూడు దశాబ్దాల తర్వాత ఇప్పుడు మన దేశానికి ఒక సుస్థిర ప్రభుత్వం, సమర్థ నాయకుడు ఉన్నారు. మా ప్రభుత్వ ప్రధాన విజయాలలో పెద్ద నోట్ల రద్దు, వస్తు, సేవల పన్ను, ఆధార్‌ను సమర్థంగా అమలు చేయడం కొన్ని. అవినీతిపై రాజీలేని పోరాటం, నల్ల డబ్బును వెలికి తీయడానికి సమర్థమైన చర్యలు కూడా మా ప్రభుత్వ విజయాల్లో ఉన్నాయి. బినామి ఆస్తుల చట్టం, సింగపూర్, సైప్రస్, మారిషస్‌లతో ఒప్పందాల సవరణ ఇవన్నీ నల్లడబ్బును అరికట్టే ప్రయత్నాల్లో ముఖ్యమైనవి. భారత్ నుంచి బయటకు వెళ్ళే నల్లడబ్బు ఈ దేశాల ద్వారా తిరిగి దేశంలోకి వస్తుంది. ఇప్పుడు దాన్ని అడ్డుకోగలిగాం.

**ప్ర: ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రతిపక్షాల పాత్రపై మీ అభిప్రాయం?**

**జ:** మేము ఒకే సమయంలో అనేక అంశాలపై చర్యలు తీసుకోవడంతో ప్రతిపక్షాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఏం మాట్లాడాలో తెలియక ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో లోపాలు ఉన్నాయంటూ అర్థపర్థం లేని వివాదాలు లేవనెత్తుతున్నారు. ఇప్పుడు వాటిని నిందిస్తున్న వారంతా ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈ ఓటింగ్ యంత్రాలతోనే గెలిచారు. మా ప్రభుత్వం చైతన్యవంతమైన పాలన, ప్రతిపక్షాల దివాలాకోరుతనం... ఇవి నేటి రాజకీయ సన్నివేశ లక్షణాలు.

**ప్ర: యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రవేశ పెట్టిన పథకాలనే మీ ప్రభుత్వం కేవలం అమలు చేస్తోందన్న విమర్శ తరచుగా వినిపిస్తోంది...**

**జ:** పరిపాలన అనేది ఒక నిరంతర ప్రక్రియ. ఏవైనా మంచి పథకాలను, కార్యక్రమాలను వేగవంతం చేసినా, సమర్థంగా అమలు చేసినా అది మంచి విషయమే. మేము మంచి పథకాలను మరింత బాగా అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు దాన్ని వ్యతిరేకించ కూడదు. కాని అవి వ్యతిరేకించడమే పనిగా పెట్టుకున్నాయి.

**ప్ర: అట్టడుగు స్థాయిలో మార్పుల విషయానికొస్తే విద్యారంగంలో ఎటువంటి మార్పులు చోటుచేసుకున్నాయి?**

**జ:** 2200కి పైగా సీబీఎస్ఈ పాఠశాలలు ఎన్‌సీఈఆర్‌టీ (జాతీయ విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ) పుస్తకాలను తీసుకున్నాయి. ఎందుకంటే ప్రైవేటు ప్రచురణకర్తల పుస్తకాల ఖరీదు ఎక్కువగా ఉంటున్నదని మాకు ఫిర్యాదులు అందాయి. మేము బోర్డు పరీక్షలను పునరుద్ధరించాం. ఐదు, ఎనిమిదవ తరగతుల్లో విద్యార్థులను డిటైన్ (నిర్దిష్టమైన మార్కులు రాకపోతే అదే తరగతిలో తరువాతి ఏడాది కూడా కొనసాగించే) విధానాన్ని అమలు చేసే స్వేచ్ఛ రాష్ట్రాలకు కల్పించాం.

**ప్ర: మీ ప్రభుత్వం మైనారిటీల అభ్యున్నతికి కృషి చేస్తుందని చెబుతున్నారు. ప్రస్తుతం నిద్రావస్థలో ఉన్న జాతీయ మైనారిటీల విద్యా కమిషన్ గురించి ఏం చేస్తున్నారు?**

**జ:** అది పూర్తిగా పనిచేయకుండా లేదు. ఇంకా పనిచేస్తూనే ఉంది. అయినా దానిపై ఒక సమీక్ష నిర్వహించి ఒక నిర్ణయం తీసుకుంటాను.

**ప్ర: ఇంజనీరింగ్‌కు నీట్ తరహాలో ఒక ఉమ్మడి పరీక్షను ప్రభుత్వం ప్రతిపాదించింది కదా, అది ఏమైంది?**

**జ:** నీట్ ఫలితాలు చూసి, కేవలం ప్రతిభ ఆధారంగా నీట్ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ ముగిసిన తరువాత మాత్రమే ఇంజనీరింగ్ ఉమ్మడి పరీక్ష విషయంలో ముందుకు వెళతాం. దానిపై జూలైలో ఒక నిర్ణయం తీసుకుంటాం.■

# మిర్చి రైతులకు సంకెళ్లు

## రైతులపై కేసీఆర్ ప్రభుత్వం కక్ష సాధింపు

• ప్రవీణ్

దేశానికి వెన్నెముకగా పరిగణించే అమాయక రైతులను ఉగ్రవాదులు, దొంగలు, గుండాలు, రౌడీల మాదిరిగా సంకెళ్లు వేసి ఖమ్మం సబ్ జైలు నుండి కోర్టుకు తీసుకువెళ్లడం ద్వారా రైతుల పట్ల కె.చంద్రశేఖర రావు ప్రభుత్వం ఎంత కక్షపూరితంగా ఉందో వెల్లడవుతోంది. తమది రైతు ప్రభుత్వం అని మాటలు చెప్పడమే గాని రెండు నెలలుగా మిర్చి ధరల్లేక గగ్గోలు పెడుతుంటే కనీసం మార్కెటింగ్ మంత్రి అయినా మార్కెట్ యార్డ్ వైపుకు వచ్చి వాస్తవ పరిస్థితులు తెలుసుకొనే ప్రయత్నం చేయక పోవడం దారుణం.

దళారులు కుమ్మక్కయి రాత్రికి రాత్రి ఒకేసారి మిర్చి ధరను క్వింటాల్‌కు రూ.2,000 కు తగ్గించడంతో దిక్కుతోచని రైతులు తిరగబడడంతో ఏప్రిల్ 28న ఖమ్మం మార్కెట్ యార్డులో విధ్వంసానికి దారితీయడం తెలిసిందే. అయితే ఈ విధ్వంసంలో రైతులు లేరని, కుట్రపూరితంగా కొందరు రాజకీయ నాయకులు, బయటి వ్యక్తులు ఉన్నారంటూ మంత్రులు, అధికారపక్ష నాయకులు అప్పట్లో తీవ్రమైన ఆరోపణలు చేశారు.


దళారులు కూడబలుక్కొని ధర తగ్గించడంతోనే ఇటువంటి పరిస్థితి ఏర్పడిందని స్వయంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపినా... వారి పైన చర్య తీసుకొనే సాహసం ఈ ప్రభుత్వం చేయలేదు. అక్కడ జరిగిన సంఘటనకు రైతులు బాధ్యులు కారని ప్రభుత్వం చెప్పినా ప్రభుత్వ ఆస్తి ధ్వంసం, నేరపూరిత కుట్ర కింద సాధారణ రైతులపై ఖమ్మం మూడో పట్టణ





“అన్నం పెట్టే అన్నదాతల చేతులకు సంకెళ్ళు వేయడం తెలంగాణ ప్రభుత్వ రైతు వ్యతిరేక వైఖరికి నిదర్శనం. ఉగ్రవాదులను, తీవ్రవాదులను, దేశద్రోహులను, సంఘవిద్రోహక శక్తులకు వేసే సంకెళ్ళను అమాయకులైన రైతులకు వేయడం అమానుషం. మిర్చి కొనుగోలుపై ఇప్పటికీ స్పష్టమైన విధానాన్ని ప్రకటించక బాధ్యతను కేంద్ర ప్రభుత్వంపై నెట్టి తప్పించుకోవాలని చూడడం టీఆర్ఎస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానానికి అద్దం పడుతుంది. రైతులపై అక్రమ కేసులు బనాయించడమే కాకుండా సంకెళ్ళు వేయడానికి బాధ్యత వహించి టీఆర్ఎస్ ప్రభుత్వం బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలి. మిర్చి రైతులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఎత్తేయాలి. రైతులకు పరిహారం కూడా చెల్లించాలి. లేకుంటే టీఆర్ఎస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.”

**జి.కిషన్ రెడ్డి, బిజెపి శాసనసభా పక్షనేత**



“మిర్చి రైతులను అరెస్ట్ చేసి, చేతికి బేడీలు వెయ్యడం దురదృష్టకరం. రైతులను ఏదో ఒక రాజకీయ పార్టీలకు అంటగట్టి అరెస్టులు చెయ్యడం సరికాదు. కేంద్రం మిర్చి రైతులను ఆదుకోవడానికి ఐదు వేల మద్దతు ధరతో పాటు ఓవర్ హెడ్ ఛార్జిల కింద అదనంగా రూ.1250 ప్రకటించింది. కేంద్ర సహాయాన్ని అందిపుచ్చుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైంది. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మిర్చికి బోనస్ ప్రకటించాలి. తెలంగాణలో మార్కెట్ యార్డ్‌లను ఈ-నామ్ వెబ్ పోర్టల్‌కి అనుసంధానం చేస్తే రైతులు తమ పంటను దేశంలో ఎక్కడైనా అమ్ముకోగలుగుతారు.”

**-బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి**

పోలీసులు 3 కేసులు నమోదు చేశారు. మండెపూడి ఆనందరావు సహా 10 మందిని న్యాయస్థానంలో హాజరుపరచగా కోర్టు వారికి రిమాండు విధించింది. ఒక కేసులో న్యాయస్థానం మే 8న బెయిల్ మంజూరు చేసింది. మరో కేసులో మే 11న వారిని కోర్టుకు హాజరుపరచాల్సి ఉంది. అయితే కోర్టుకు జైలు నుండి తీసుకు వచ్చిన రైతుల చేతులకు సంకెళ్లు వేసి ఉండడాన్ని చూసి అందరూ దిగ్భ్రాంతి చెందారు. వారి కుటుంబ సభ్యులు ఏడుపులు, పెడబొబ్బలతో తీవ్ర కలత చెందారు. ఆ విధంగా సంకెళ్లతో తీసుకురావడాన్ని పలువురు న్యాయవాదులు నిరసించారు. ఇది నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. పండించిన పంటకు ధర అడగమే తాము చేసిన నేరమా అని బెయిల్‌పై జైలు నుంచి విడుదలైన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆ రోజు మార్కెట్‌లో దాడి జరిగిన తరువాత కనీసం అందులో పాల్గొన్నారా..? లేదా..? అని విచారించకుండానే తమను అరెస్టు చేశారని వారు వాపోయారు. వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. అంతకుముందు జిల్లా కారాగారం వద్ద వివిధ పార్టీల నాయకులు ‘తెలంగాణ ప్రభుత్వంలో అన్నదాతకు సంకెళ్లు’ అంటూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.

రెండు కేసులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక సెషన్స్ జడ్జి





“అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసిన మిర్చి రైతులను కోర్టుకు హాజరు పరుస్తూ సంకెళ్ళు వేయడాన్ని బిజెపి తీవ్రంగా ఖండిస్తుంది. ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసిన టీఆర్ఎస్ ప్రభుత్వం సభ్యసమాజం తలదించుకునేలా చేసింది. రైతే రాజు అంటూ.. రైతు చేతికి బేడీలు వేసి రైతాంగాన్ని అవమానపర్చింది. జరిగినదానికి కేసీఆర్ రైతులకు వెంటనే క్షమాపణ చెప్పాలి. ఇందుకు భాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి. కేంద్రం ఇస్తోన్న మద్దతు ధరకు బోనస్ ప్రకటించి మిర్చి రైతులను ఆదుకోవాలి. లేకుంటే మిర్చి రైతుల తరఫున పెద్ద ఎత్తున బిజెపి ఆందోళన చేపడుతుంది.”

**డా॥ కె.లక్ష్మణ్, బిజెపి తెలంగాణ అధ్యక్షుడు**

డా॥ బి.జ్ఞానేశ్వరరావు వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేశారు. నిందితులు రూ.10 వేల పూచీకత్తు సమర్పించాలని, ఇద్దరు వ్యక్తులు హామీ ఇవ్వాలని ఆదేశాలిచ్చారు. ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య ఖమ్మం మూడో పట్టణ ఠాణాలో నిందితులంతా హాజరు కావాలని కూడా ఆదేశించారు. అయితే రైతులతో పాటే అన్ని కేసుల్లో రెండో నిందితుడిగా ఛార్జిషీటులో పేర్కొన్న తెలుగు దేశం పార్టీకి చెందిన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను మాత్రం పోలీసులు అరెస్ట్ చేయకుండా పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

ఏదో పొరపాటున సంకెళ్లు వేసినట్లు చెబుతూ ఇద్దరు కింది స్థాయి పోలీస్ అధికారులను మాత్రం సస్పెండ్ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకొంది. సంఘటన జరిగిన నాడు ‘సంఘ వ్యతిరేక శక్తులు’ కుట్రపూరితంగా మార్కెట్ యార్డులోకి ప్రవేశించి, విధ్వసం సృష్టించినట్లు ముఖ్యమంత్రి ఆరోపణలు చేశారు. ఆ ఆరోపణల ప్రభావంతోనే పోలీసులు ఈ విధంగా వ్యవహరించి ఉండాలి. సంక్షోభంలో ఉన్న మిర్చి రైతులను ఆదుకోవడానికి కేంద్రం ఒక పథకం ప్రకటిస్తే దానిని మిలీనియం జోక్ అంటూ బాధ్యతా రహితంగా రాష్ట్ర మంత్రి టి.హరీష్ రావు కొట్టిపారేశారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం తరఫున రైతులను ఆదుకోవడానికి ఒక్కడుగు కూడా ముందుకు వేయలేదు. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. కనీసం కేంద్రం చేయజూపిన సహాయాన్ని అందుకొనే ప్రయత్నం చేయలేదు.

టీఆర్ఎస్ ప్రభుత్వం చేతగానితనం వల్లే రైతులు.. వ్యాపారులు, దళారుల కబంధ హస్తాల్లో చిక్కుకునే పరిస్థితులు నెలకొన్నాయి. వారందరికీ టీఆర్ఎస్ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే వారిపై చర్య తీసుకొనే సాహసం ఈ ప్రభుత్వం చేయలేదు. రైతులకు చేయూతనిచ్చేందుకు కేంద్రం ముందుకు వస్తే దానిని కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయం చేయడం ద్వారా రైతులను ఆదుకోవడం పట్ల తమకు ఏ మాత్రం ఆసక్తి లేదని మరో పర్యాయం నిరూపించుకున్నారు. కేంద్రంపై నిందలు వేయడం ద్వారా తమ అసమర్థతను, దివాళాకోరుతనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశారు. ■

### మార్కెట్‌కు వెళ్తే అరెస్టా..!?



మార్కెట్లలో దళారీలకు టీఆర్ఎస్ ప్రభుత్వం కొమ్ము కాస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ ధ్వజమెత్తారు. మే 8న రైతులను కలవడానికి వరంగల్ ఎనుమాముల మార్కెట్‌కు వెళ్తే పోలీసులు లక్ష్మణ్ సహా బిజెపి నేతలను అరెస్టు చేశారు. రైతుల కష్టసుఖాలు తెలుసుకునేందుకు మార్కెట్‌కు వెళ్తే అరెస్ట్ చేస్తారా అని లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. లక్ష్మణ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు బద్దం బాల్‌రెడ్డి, ధర్మారావు, మాజీ ఎమ్మెల్సీ డా॥ టి.రాజేశ్వర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రేమేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మంలో కిషన్‌రెడ్డి అరెస్ట్



జైల్లో పెట్టిన మిర్చి రైతులను పరామర్శించేందుకు, ఖమ్మం మార్కెట్ యార్డును సందర్శించేందుకు మే 5న ఖమ్మం వెళ్లిన బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. మార్కెట్‌కు వెళ్తున్న తనను అరెస్ట్ చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఖమ్మం మార్కెట్ పరిస్థితులు తెలుసుకునేందుకు కలెక్టర్ సహా జిల్లా అధికారులెవరూ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయ్ ప్రతాప్, విద్యాసాగర్, కొండపల్లి శ్రీధర్ రెడ్డి తదితరులను పోలీసులు అరెస్ట్ చేశారు.



వ్యర్థమైన మాటలు వేల కన్నా, సార్థకమైన మాట ఒక్కటి చాలు. - గౌతమ బుద్ధుడు

అసూయ అగ్నికణం వంటిది. అది అంటుకున్న వారిని దహించేస్తుంది. - గౌతమ బుద్ధుడు

సైద్ధాంతిక విషయాలు

# కాలం కబళించని నాయకులు!

● శివరాం

పరమాత్మపై భక్త్యావేశం ఎవరిని ఆవేశిస్తుందో వారికి బాహ్యమైన చింతలేవీ ఉండవు. మనం ఏమి తింటున్నాం, ఏమి త్రాగుతున్నాం, ఎక్కడ పడుకుంటున్నాం అన్నవేమీ వారికి పట్టవు. వారి మనసును ఏ నిరాశా క్రమ్ముకోదు.

మన కార్యకర్త కూడా తన ధ్యేయ సాధన గురించిన తత్పరతతో అదే విధంగా పని చేస్తుంటాడు. ఈ భావనా తీవ్రతను ఎప్పుడూ క్షీణించనివ్వకూడదని ఎల్ల వేళలా గుర్తుంచు కోవాలి. ఈ భావ ప్రవాహంలోనే మునిగి ఉండాలి. ఈ ప్రవాహపు తీవ్రతను అధికం కానివ్వాలి. ఈ భావనా తీవ్రతను సమాజానికి కూడా రుచి చూపితే మన కార్యం వృద్ధి చెందుతూ ఉంటుంది. మన ధ్యేయ నిష్ఠను, ఏకాత్మతను, అంకిత భావాన్ని భద్రంగా కాపాడు కుంటే తక్కినవన్నీ అవే సరైపోతాయి. కార్యకర్తలను గురించి జాగ్రత్త వహిస్తే, తక్కినవన్నీ జాగ్రత్తగానే ఉంటాయి.

### పూ.డాక్టర్జీ నాయకత్వ విశిష్టత

మనదేశంలో 1857వ సంవత్సరం తరువాత అనేక మంది మహా పురుషులు తమ తమ సంకల్పాలను అనుసరించి దేశ జీవనంలోని వివిధ రంగాలలో గొప్ప కార్యాలను నిర్మాణం చేశారు. కాని మన అనుభవం ఏమిటి అంటే ఆ కార్యాలను ప్రారంభించిన మహా పురుషులు గతించాక ఆ కార్యాలన్నీ మెల్ల మెల్లగా పెడదారి పట్టి, చివరకు నిర్జీవమై పోవడమే జరిగింది. ఆ మహత్కార్యాల మూల ప్రేరణలు ముందుగా వికృతమై పోయి, తరువాత ఖండితమై పోయాయి. ఇందుకు చాలా ఉదాహరణలున్నాయి. ఇవన్నీ కాకపోయినా ఎవరి మహనీయత, త్యాగ ప్రవృత్తి, తపశ్శీలత నిర్వివాద మైనవో అటువంటి మహా పురుషులిద్దరి విషయం మనం పరిశీలించవచ్చు. వారు లోకమాన్య తిలక్ మహాత్మా గాంధీ. తిలక్‌జీ తన చివరి రోజుల్లో స్వయంగా "నా భుజాలపై కాళ్ళుంచి పైకెక్కి నిలబడగల యువకుడెవరినీ కూడా నా జీవిత కాలంలో చూడగలనని అనిపించడం లేదు." అన్నారు. ఆయన మరణానంతరం ఎంత శీఘ్రంగా ఆయన వారసత్వం దుర్బలమై పోయిందో అందరికీ తెలుసు. గాంధీయిజం కూడా గాంధీజీ మరణం తరువాత అంత త్వరగా ఎందుకు పతనమై పోయింది? దీని గురించిన చర్చ, విశ్లేషణ శ్రీ వినోభాజీ చేశారు. అంత శ్రేష్ఠులు, సిద్ధాంత నిష్ఠులు అయిన మహనీయుల సిద్ధాంతాలు, కార్య ప్రణాళిక ఎలా నవ్వుల పాలవుతాయి అనేది అధ్యయనం చేయవలసిన విషయం.

కాని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్మాత పూ.డాక్టర్జీ విషయంలో జరిగినది మాత్రం మిగిలిన వాటికి పూర్తి భిన్నం. ఆయన మరణం తరవాత కూడా సంఘ కార్యపు స్ఫూర్తి, కార్య ప్రణాళిక యొక్క పరంపర అవిచ్ఛిన్నంగా కొన సాగుతూ అనేక ఆఘాతాల తాకిడి అనంతరం కూడా, దినదినమూ బలపడుతున్నాయి. "ఎవరి మరణం తరువాత కూడా కార్యకర్తలు విచలితులు కాలేదో, ఎవరి సంకల్పిత కార్యం ఇంకా సూత్ర బద్ధంగా నడుస్తోందో అట్టి నాయకుడు ఆధునిక భారతంలో డాక్టర్జీ ఒక్కరే!" అని శ్రీ బాపురావు భిశీకర్ చెప్పిన మాట పరమ సత్యం. ఈ అపూర్వ పరిస్థితికి కారణంగా చెప్పుకో వలసింది డాక్టర్జీ యొక్క పరిపూర్ణ వ్యక్తిత్వం. ఈ అలౌకికమైన వ్యక్తిత్వం ద్వారాఈ దేశానికి ప్రదానం చేయబడిన మహా సాధనం, మహాసాధన "సంఘశాఖ". సంజీవనిగా, పాశుపతాస్త్రంగా రెండు పాత్రలను ఏకకాలంలో నిర్వహించగల "శాఖ". పరమ వైభవమనే శ్రేష్ఠతమ జాతీయ ఆకాంక్షను సఫలం చేయగల కల్పవృక్షం "సంఘం". సంఘం యొక్క వ్యక్తి నిర్మాణ ప్రక్రియ వల్ల నిర్మాణమైన అంకిత హృదయుడైన కార్యకర్త. ఇటువంటి దేవ దుర్లభులైన కార్యకర్తల ఆధారం గానే సంఘ కార్యం పెరుగుతూవచ్చింది. పెరుగుతూ ఉంటుంది.

ఇటువంటి నాయకుడి శ్రేష్ఠతను కొలిచే ప్రమాణం కూడా భిన్నమైన రీతిలో ఉంటుంది. ఆయన యశస్సు బహుశా వార్తా పత్రికలలో కనిపించదు. అయితే వార్తా పత్రికల ద్వారా లభించే సమకాలీన కీర్తి ఎల్లకాలమూ నిలిచేది కాదు. 1975–85 మధ్య గల పది సంవత్సరాల కాలంలో వార్తా పత్రికలలో ప్రముఖులుగా చెప్పుకో బడ్డ వ్యక్తుల గురించి ఇండియా టుడే పత్రికలలో ఒక వ్యాసం వచ్చింది. "వారు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు?" అనేది దాని శీర్షిక. అంటే వార్తా పత్రికలలో పెద్దగా చర్చించబడిన వారు కూడా కొంత కాలం తరువాత విస్మృతులైపోతారు. వారి ఊరు, పేరు కూడా మిగిలి ఉండవు. అలాంటి వారిని కాలం కబళించిన నేతలు అంటారు. కాలం కబళించని డాక్టర్జీ వంటి నాయకులు కొద్ది మందే ఉంటారు!

**ఆధారం కార్యకర్త, దత్తోపంత్‌ఠేంగ్డే**



మే 10న హుజూర్ నగర్‌లో జరిగిన సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశంలో కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోలి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జీవితమనే యుద్ధరంగంలో ధైర్యంగా పోరాడే సైనికుని శక్తి, స్ఫూర్తి మనకిప్పుడు కావాలి. – స్వామి వివేకానంద

స్ఫూర్తి

# ధర్మమే మతం కాదు

**సుధాకర్ రాజే సంపాదకత్వంలో వెలువడిన "పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఎ ప్రొఫైల్" గ్రంథంలోని భాగం.**

మనం ఇప్పుడు చూస్తున్న ధర్మం విరూపం కావడానికి ప్రధాన కారణం విదేశీ విద్య. ఇంగ్లీషులో "రిలిజియన్" (మతం) అన్న మాట ధర్మం అన్న మాటకు ఉన్న అసలు అర్థాన్ని విరూపం చేయడానికి బాగా తోడ్పడింది. బ్రిటిష్ వారు మన దేశానికి వచ్చినప్పుడు ధర్మం అన్న మాట మొదటిసారి విన్నారు. ధర్మం అన్న మాటకు వారి భాషలో సమగ్రమైన అర్థం చెప్పే సమానార్థకం లేదు. అందుకని వారు దాన్ని "రిలిజియన్" అని అనువదించారు. అలాంటి అనువాదాలు భారతీయ పదాలకు ఉన్న అసలు అర్థాన్ని మార్చేశాయి. విరూపం చేశాయి. ధర్మం అన్నది అనేక మతాలతో ఇమిడి ఉన్న విస్తారమైన అర్థం ఉన్న మాట. ఈ దేశంలో మతం ఓ ఆరాధనా విధానం. అలాంటి అనేక విధానాలు ఇక్కడ ఉన్నాయి. ఈ వ్యవస్థలు ఎన్ని ఉన్నా ధర్మం కూడా ఉంది. ధర్మం అంటే అందరికీ మేలు చేసేది. ఎలాంటి ఆరాధనా పద్ధతులను అనుసరించినా ఉపయోగపడేది. అది ముక్తిమార్గం చూపుతుంది.

### ధర్మమే లోకానికి ఆధారం

మతం అంటే ఒక శాఖ. అది ధర్మం కాదు. ధర్మం చాలా విశాలమైన భావన. అది జీవితంలోని సకల అంశాలకు సంబంధించింది. అది సమాజ మనుగడకు ఉపకరిస్తుంది. ప్రపంచ మనుగడకు తోడ్పడుతుంది. మనుగడకు దోహదం చేసేదే ధర్మం. ధర్మంలోని మౌలిక సూత్రాలు శాశ్వతమైనవి, విశ్వజనీనమైనవి. అయితే ధర్మం అమలు స్థలకాలాదులను, పరిస్థితులను బట్టి మారొచ్చు. ఈ సూత్రాలు ఏకపక్షమైనవి కావు. అవి మనుగడకు, పురోగమనానికి తోడ్పడాలి.

### నాగరిక జీవన మౌలిక సూత్రం

మనం ధర్మాన్ని విశ్వసించేది కేవలం ఆర్థిక దృష్టితోనే కాదు. అది నాగరిక జీవన మౌలిక సూత్రం కూడా. కామం కూడా ధర్మం ద్వారా సాధించవలసిందే. మంచి ఆహారం ఎప్పుడు, ఎలా, ఎక్కడ సంపాదించాలి, ఎలా వినియోగించాలి అన్న పాదార్థిక అంశాలన్నీ ధర్మం ద్వారానే నిర్ణయం అవుతాయి.



రోగగ్రస్తుడైన వ్యక్తి ఆరోగ్యవంతుడు తీసుకునే ఆహారం తీసుకున్నా, లేదా ఆరోగ్యవంతుడైన వ్యక్తి రోగి తీసుకోవాల్సిన ఆహారం తీసుకున్నా ఇద్దరికీ అది ఉపయోగపడదు. ధర్మం స్వాభావికమైన ధోరణులను నియంత్రించడానికి ఉపయోగపడుతుంది. దాన్ని బట్టే తనకు ప్రయోజనకరమైంది ఏది, ఆనందం కలిగించేది ఏది అని నిర్ణయించుకోగలుగుతాడు. అందుకే మన సంస్కృతిలో ధర్మానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చారు.

### ధర్మం దేవుడికి మార్గదర్శకం

దేవుడు కూడా ధర్మానికి విరుద్ధంగా ప్రవర్తించలేడు. ఒకవేళ అలా చేస్తే అతడు సర్వాంతర్యామి కాదు. అధర్మం బలహీనత స్వభావమే కాని బలానికి కాదు. అగ్ని వేడిని పుట్టించకుండా ఆరిపోతే అది బలంగా ఉన్నట్టు కాదు. నియంత్రణ లేని ప్రవర్తన బలం కాదు. అందువల్ల సర్వాంతర్యామి అయిన భగవంతుడు కూడా నియంత్రణ ఉండాల్సిన వాడే. అంటే ధర్మానికి కట్టుబడాల్సిందే. అధర్మాన్ని నాశనం చేయడానికి భగవంతుడు మానవ రూపంలో అవతరిస్తాడు. ఏదైనా చేయగల సామర్థ్యం ఉన్న దేవుడు ధర్మానికి పూర్తిగా నిబద్ధుడై ఉండాల్సిందే. అపార్థం చేసుకున్నా సరే ధర్మం భగవంతుడి కన్నా గొప్పది. భగవంతుడు ధర్మానుసారంగా వ్యవహరించడం వల్లే ఈ విశ్వం మనగలుగుతుంది.

### ధర్మం ఉదాత్తమైంది

చట్టసభా ఉన్నతమైంది కాదు. న్యాయ వ్యవస్థా ఉన్నతమైంది కాదు. ధర్మం ఈ రెండింటికన్నా ఉదాత్తమైంది. చట్టసభ ధర్మానికి అనుగుణంగా వ్యవహరించాల్సిందే. ధర్మం రెండింటి పరిమితులను నిర్ధారిస్తుంది. చట్టసభ, న్యాయ వ్యవస్థ, ప్రజానీకం కూడా ధర్మాన్ని మించినవి కావు. కొంత మంది ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకుంటారు కాబట్టి వారే అన్నింటి కన్నా ఎక్కువ అంటారు. కాని ప్రజలు కూడా సర్వాధికారులు కారు. ధర్మానికి విరుద్ధంగా వ్యవహరించే హక్కు ప్రజలకు కూడా లేదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం గనక ప్రజలు ధర్మ విరుద్ధంగా వ్యవహరించడానికి అనుమతించి వారిని శిక్షించకుండా ఉంటే ఆ ప్రభుత్వం దొంగల ప్రభుత్వం కిందే లెక్క. సేనాధిపతి కూడా ధర్మాన్ని మించిన వాడు కాదు. ఏదో కుటిల పద్ధతిలో దొంగలు మెజారిటీ సంపాదించి తమలో ఒకరికి సర్వాధికారాలు అప్పగిస్తే ఏమవుతుందో ఆలోచించండి. అప్పుడు అత్యధిక సంఖ్యాకులైన వారు దొంగలే అయితే ప్రజలు ఏం చేయాలి?

### ధర్మ రాజ్యం

మనదేశంలో ధర్మంతో ముడిపడని ఏ భావన కనీసం ఊహకు కూడా అందదు. అందుకే రాజ్యవ్యవస్థ ధర్మాన్ని మీరకూడదనుకుంటాం. సెక్యులర్ రాజ్యం అంటే ధర్మం లేని రాజ్యం కాదు. మతం అంటే ఈ దేశంలో ఓ సూత్రం, ఓ నిబంధన. అందులో విశ్వాసం ఉన్న వారిని జైనులు, శైవులు, క్రైస్తవులు మొదలైన శాఖల కిందకు వచ్చే వారే. సహజంగానే రాజ్యం ఇందులో ఏ ఒక్క శాఖకు పరిమితం అయింది కాలేదు. రాజ్యవ్యవస్థ అందరినీ సమాన దృష్టితో చూడాలి. అంటే రాజ్యం ఏ శాఖకు చెందనిది అనొచ్చు. ఇది ఆదర్శ ప్రాయమైంది. కాని అలాంటి రాజ్యం ఏ శాఖ పట్ల పక్షపాతం చూపకపోయినా, ఏ శాఖ పట్ల వ్యతిరేకత లేకపోయినా, అది పాదార్థిక, ఆధ్యాత్మిక అభివృద్ధి సాధించడాన్ని ప్రోత్సహిస్తే అదే ధర్మబద్ధమైన రాజ్యం.

దుర్బలురైన వారు బలవంతులతో విరోధం పెంచుకోకూడదు. - విదురుడు

### జన రాజ్యం–ధర్మ రాజ్యం

కశ్మీర్‌లో ఉన్న 40 లక్షల మంది తాము విడిపోతామంటే గోవాలో పోర్చుగీసు వారు మళ్లీ రావాలని కొందరు అంటే అది ధర్మ విరుద్ధమైందే. దేశంలో ఉన్న 45 కోట్ల మంది ప్రజల్లో 449,999,999 మంది ధర్మ విరుద్ధంగా ప్రవర్తించినా అది సత్యం కాబోదు. కాని ఒక్క మనిషి ధర్మానికి కట్టుబడి ఉంటే అదే సత్యం. ఎందుకంటే సత్యం ధర్మంలో ఇమిడి ఉంటుంది. ఆ ఒక్క మనిషి సత్యమైన మార్గాన్ని అనుసరించి మిగతా వారు మారడానికి పాటు పడాలి. దీని ఆధారంగానే ఆ ఒక్క మనిషి ధర్మ మార్గం అనుసరిస్తాడు. ధర్మం అధిక సంఖ్యాకుల ఆమోదం ఉన్నదే కాదని, ప్రజలు చెప్పిందే ధర్మం కాదని స్పష్టంగా అర్థం చేసుకోవాలి. ధర్మం శాశ్వతమైంది. అందువల్ల ప్రజాస్వామ్యాన్ని నిర్వచించినప్పుడు ప్రజల ప్రభుత్వం అని నిర్వచిస్తే సరిపోదు. అది ప్రజలకు మంచి చేసేది అయి ఉండాలి. అది ధర్మం మాత్రమే నిర్ణయిస్తుంది. అందువల్ల ప్రజాస్వామ్య ప్రభుత్వం అంటే జన రాజ్యం మూలాలు ధర్మంలో ఉండాలి. అదే ధర్మ రాజ్యం. ప్రజాస్వామ్యం అంటే "ప్రజల, ప్రజల కోసం, ప్రజలు నడిపే ప్రభుత్వం" అన్న నిర్వచనంలో ప్రజల అంటే స్వతంత్రత. ప్రజల కోసం అంటే ప్రజాస్వామ్యం కోసం. ప్రజల కొరకు అంటే ధర్మం కోసం. అంటే నిజమైన ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛతో పాటు ధర్మం కూడా ఉండాలి.

### ఆధ్యాత్మికతకు తప్పుడు అర్థం

మన ఆర్థిక సమస్యల పరిష్కారానికి పశ్చిమ దేశాల వైపు చూడడానికి ప్రధాన కారణం ఏమిటంటే మన సంస్కృతి, మతం ఆధ్యాత్మికమైనవి కాబట్టి అవి పాదార్థిక అంశాలను పట్టించుకోవు అన్న తప్పుడు అభిప్రాయం ఉండడమే. పనిగట్టుకుని చేసిన దుష్ప్రచారం వల్ల, ఆధ్యాత్మికతకు పొరపాటు అర్థం కల్పించినందు వల్ల ఈ పరిస్థితి వచ్చింది. నిజానికి మతం (ధర్మం) అన్న నిర్వచనం భౌతిక వాదాన్ని సంపూర్ణంగా పరిగణనలోకి తీసుకుంది. భౌతిక, ఆధ్యాత్మిక అభివృద్ధి సాధించడానికి దోహదం చేసేదే మన ధర్మానికి ఉన్న నిర్వచనం. భౌతికవాదం, ఆధ్యాత్మికత పరస్పర విరుద్ధమైనవీ కాదు, ఒకదానితో మరొకటి సంబంధం లేనివీ కాదు. ఆధ్యాత్మికత అంటే జీవిత దృక్పథం. మనం సకల సమస్యలను చూసే దృష్టి. ఆధ్యాత్మికత విశ్వానికి అసలైన నిర్వచనం ఇవ్వగలిగితే ప్రపంచంలోని సమస్యలకు పరిష్కారం ఎందుకు చూపదు. భారత్ అధ్యాత్మిక ప్రపంచం గురించే కాదు భౌతిక సంపద గురించి కూడా ఆలోచించింది. సంతోషం ధర్మం మీద ఆధారపడి ఉంటుందని ధర్మం పాదార్థిక సంపద మీద ఆధారపడి ఉంటుందని చాణక్యుడు చెప్పాడు.

### గతిశీలమైన మతం

వైదిక మతం ఎప్పుడు పరిణామం చెందుతూనే ఉంది. ఈ మతం గతిశీలమైంది, సజీవమైంది. అది నిలవ నీరు లాంటిది కాదు. ఈ మతంలో నిరంతరం కొత్త ఆలోచనలు చేరాయి. పాత ఆలోచనలు మారి పరిణామం చెందాయి. కాని ప్రతి కొత్త ఆలోచనకు పాత దానితో లంకె ఉంది. కొత్త ఆలోచనలు చేసిన ప్రతి వ్యక్తి తన పూర్వీకులను గౌరవించాడు. ప్రతి సంస్కర్త మన ప్రాచీన సంప్రదాయాన్ని గౌరవించాడు. పాత విజయాలను కొనియాడి కొత్త ఆలోచనలను ప్రతిపాదించాడు. ఈ ఆలోచనలు ఆ సమయానికి తగినవి. ఈ కొత్త ఆలోచనలు మౌలిక ఆలోచనలతో సంబంధం లేనివి కాదు గనక అవి ఏ రకంగానూ జీవితానికి, జాతికి అపకారం చేయలేదు. పైగా అవి అభివృద్ధికి దోహదం చేశాయి.

–జనసందేశ్ ప్రతినిధి

## పార్టీ కోసం 15 రోజులు అంకితం

### మే 29 నుండి జూన్ 12 వరకు విస్తారక్ యోజన

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి దేశాన్ని అంధకారంలోకి నెట్టిన ఇందిరాగాంధీ ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా సుమారు 18 నెలల పాటు పోరాడిన వారసత్వం మనది. 1984లో గవర్నర్ అప్రజాస్వామికంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కూల్చినప్పుడు ప్రజాస్వామ్య పునరుద్ధరణకై పోరాడిన చరిత్ర మనది. అయోధ్యలో రామ మందిర నిర్మాణానికై మమోద్యమంతో దేశ రాజకీయాన్ని మార్చిన ఘనత మనది. ఇంతటి ఘనమైన వారసత్వాన్ని సొంతం చేసుకున్న మనం మరోసారి ఆ స్ఫూర్తితో కదులుదాం..! బిజెపి జాతీయాధ్యక్షుడు అమిత్ షా పిలుపు మేరకు పార్టీకి 15 రోజుల సమయం కేటాయిద్దాం..! తెలంగాణ సాధనకై విశేషంగా పోరాడిన మనం తెలంగాణ ద్రోహుల నుండి రాష్ట్రాన్ని రక్షిద్దాం.. దేశ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేద్దాం.

మన సిద్ధాంతకర్త, స్ఫూర్తిదాత, కర్మశీలి, త్యాగమూర్తి పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని వాడవాడలా, పల్లెపల్లెలా, నగరాల్లో, ఇంటింటికీ వెళ్దాం.. తలుపు తలుపూ తడదాం.! విస్తారక్ యోజనలో భాగంగా బిజెపి పోలింగ్ బూత్ కమిటీని పటిష్టపర్చడంతో పాటు దేశాభివృద్ధికై పాటుపడుతున్న నరేంద్రమోదీ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్దాం.. తెలంగాణలో కేసీఆర్ వైఫల్యాలను ప్రజల్లోనే ఎండగడుదాం..! తెలంగాణ ప్రజల నిరాశ, నిస్పృహలను దూరం చేద్దాం.. దేశ, రాష్ట్ర భవిష్యత్తుకు బాటలు వేద్దాం.

పదివేల మంది కార్యకర్తలు కార్యోన్ముఖులైతే ముప్పై రెండు వేల పోలింగ్ కేంద్రాలు, 85 లక్షల కుటుంబాలు, 3.75 కోట్ల ప్రజలను సందర్శిద్దాం. మనల్ని చూసి సూర్యభగవానుడూ కరుణిస్తాడు. వరుణుడూ మనల్ని ఆశీర్వదిస్తాడు. ఒక మహా సంగ్రామానికి వెళ్తున్నామని కుటుంబ సభ్యులను ఒప్పిద్దాం. ఉదయం నిద్ర లేచినప్పటి నుండి రాత్రి నిద్రకు ఉపక్రమించే వరకు ప్రజలలో మమేకం అవుదాం. గోళీలాడుతూ, చిర్రగోనెలతో పిల్లలను కలుద్దాం.. బావులలో ఈత కొడుదాం.. రైతులతో కలిసి వ్యవసాయ పనులు చేద్దాం.. సాయంత్రం ఎవరో ఒకరి ఇంటి అరుగు మీద పడుకుందాం.. 2019లో మరోసారి కేంద్రంలో బిజెపి నేతృత్వంలో నరేంద్ర మోదీ ప్రభుతం ఏర్పర్చేందుకు కృషి చేద్దాం. బిజెపి కార్యకర్తలుగా సవాలు స్వీకరిద్దాం. అనేక సంవత్సరాల తపస్సుకు తప్పక ఫలితం వస్తుంది.

**అహంకారపూరిత, నిరంకుశ, వారసత్వ రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బాసటగా ఉండేదుకై నడుం బిగిద్దాం..**



పరోపకారమే పుణ్యం, పర పీడనమే పాపం. – శ్రీ విద్యా ప్రకాశనందగిరి స్వామి

మనమాట

# అంబేద్కర్ దృక్పథంతో నవ భారత నిర్మాణం



**వీరేంద్ర సింఘ్ మస్త్**
బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు, ఎంపీ

వ్యవసాయమే భారత్‌కు జీవనాడి. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా 14 శాతమే అయినప్పటికీ దేశ జనాభాలో మూడింట రెండు వంతుల మందికి జీవనాధారంగా ఉంది. రైతుల సంతోషమే దేశ సంతోషంగా భావిస్తున్న మోదీ ప్రభుత్వం రైతుకే ప్రథమ ప్రాధాన్యం ఇచ్చింది. ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల సమయంలో కిసాన్ సంకల్ప్ పత్రం ప్రజల ముందుంచాను. ఇప్పుడు అక్కడ బిజెపి ప్రభుత్వం ఉంది. తొలి మంత్రివర్గ సమావేశంలోనే చిన్న, సన్నకారు రైతు రుణాలు మాఫీ చేసింది. రైతుకు బిజెపి ఎంత ప్రాధాన్యం ఇస్తుందో ఇది రుజువు చేస్తుంది. ఈ ఏడాది మన దేశంలో గోధుమలు బాగా పండాయి. రైతుల దగ్గర నుంచి 80 లక్షల టన్నుల గోదుమలు కొనాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. బంగాళాదుంప రైతుల సమస్యలు పరిశీలించ డానికి ఓ సంఘాన్ని ఏర్పాటు చేసింది. బంగాళాదుంప పంట బాగున్నప్పుడు రైతుకు కనీసం ఖర్చులు కూడా రావడం లేదు. మధ్యాహ్న భోజన పథకంలో బంగాళాదుంపను చేర్చి ఈ సమస్య పరిష్కరించాలని ఉత్తరప్రదేశ్ విద్యా శాఖ మంత్రికి లేఖ రాశాను. బంగాళాదుంప సమగ్ర ఆహారం. మధ్యాహ్న భోజన పథకంలో బంగాళాదుంప చేరిస్తే దాని వినియోగం పెరుగుతుంది.

రుణమాఫీ పథకాన్ని అమలు చేయడానికి రైతు సహాయక బాండ్లు జారీ చేయాలని ఉత్తరప్రదేశ్ పరభుత్వం నిర్ణయించింది. సమాజ్‌వాదీ పార్టీ, బీఎస్పీ దుష్పరిపాలనలో ఆర్థిక వ్యవస్థ కుదేలైనందువల్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రైతుల రుణమాఫీకి అయ్యే భారాన్ని భరించే స్థితిలో లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పట్టాల మీదకు ఎక్కించడానికి ప్రభుత్వం దీర్ఘకాలిక బాండ్లను జారీ చేసింది. ఈ బాండ్లు జారీ చేయడం వల్ల తిరిగి చెల్లించడానికి ప్రభుత్వ ఖజానా మీద భారం పడదు. ప్రతి అంశానికి ప్రభుత్వం మీద భారం వేసే బిజెపియేతర ప్రభుత్వాలకు యోగీ ఆదిత్యనాథ్ ప్రభుత్వం తీసుకున్న చర్య మార్గదర్శకంగా ఉంటుంది.

రైతులను రుణభారం నుంచి విముక్తం చేయడం కోసం డా॥ బాబాసాహెబ్ అంబేద్కర్ చాలా ఏళ్ల కింద ఇదే దృక్పథాన్ని ప్రదర్శిం చారు. సంపన్నులకు-పేదలకు మధ్య ఉన్న అఖాతాన్ని ఎలా పూడ్చాలా అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిరంతరం ఆలోచిస్తున్నారు. రైతుల కష్టాలు మోదీకి తెలిసినట్టుగా మరెవరికీ తెలియవు. బాబా సాహెబ్ దృక్పథాన్ని కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి.

దేశ ఆర్థిక వ్యవస్థ, విధానం బాగు పడాలంటే అంబేద్కర్ ఆలోచనలను అమలు చేయాలి. బాబాసాహెబ్ దృక్పథాన్ని అను సరించి నవ భారతాన్ని నిర్మించాలని బిజెపి భావిస్తోంది. ఈ ఆలోచన ఆధారంగా బాబాసాహెబ్ దృక్పథాన్ని ఏప్రిల్ 6 నుంచి 14 వరకు ప్రతి పంచాయతీ స్థాయికి తీసుకెళ్లాం. చరిత్రను మార్చడానికి కృషి చేసిన అతి కొద్ది మందిలో అంబేద్కర్ ఒకరు. వివిధ సందర్భాలలో వ్యవసాయం, రైతులపై తన అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ... "పారిశ్రామి కీకరణను పెంపొందించే క్రమంలో మనం వ్యవసాయ రంగాన్ని విస్మరించకూడదు. వ్యవసాయ రంగం పటిష్టంగా ఉంటే నవ భారత నిర్మాణం సాధ్యం" అని అన్నారు. పొలాల్లో పని చేసే వారికి, పరిశ్రమల్లో పని చేసే వారికి ఒకే రకమైన సదుపాయాలు ఉండాలని బాబాసాహెబ్ చెప్పేవారు. పింఛన్లు, పరిహారం కూడా సమానంగా ఉండాలని అన్నారు. అంబేద్కర్ కలలను సాకారం చేయడం కోసం మోదీ ప్రభుత్వం దేశంలోని పేదలకు బీమా, పింఛన్ పథకాలు ప్రారం భించింది.

ఎవరూ పెద్ద భూస్వాములు, కౌలుదార్లు, వ్యవసాయ కార్మికులుగా మిగిలిపోకుండా భూ పంపిణీ జరగాలని అంబేద్కర్ చెప్పేవారు. ఆయన సమష్టి సేద్యం కావాలన్నారు. శ్రామికుల ప్రయోజనానికి అంబేద్కర్ కట్టుబడి ఉండేవారు. వారికి సామాజిక భద్రత కోసం కృషి చేశారు. మోదీ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన బడ్జెట్లను పరిశీలిస్తే అంబేద్కర్ కలలను సాకారం చేసే ప్రయత్నం చేస్తున్నట్టు స్పష్టం అవుతుంది. ■



మే 15న భైంసాలో జరిగిన నిర్మల్ జిల్లా కార్యవర్గ సమావేశంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు డా॥ రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# 'తలాక్'పై ముస్లిం మహిళల నిరసనోద్యమం

కామర్సు బాలసుబ్రహ్మణ్యం
బిజెపి పార్లమెంటరీ కార్యాలయ కార్యదర్శి



మూడుసార్లు 'తలాక్' శబ్దాన్ని ఉచ్చరించి విడాకులు ఇచ్చేసే దుష్ట సంప్రదాయానికి వ్యతిరేకంగా ముస్లిం మహిళలు దీర్ఘకాలంగా చేస్తున్న పోరాటం కీలక దశకు చేరింది. ముస్లింలను 'మూకుమ్మడి ఓటు బ్యాంకు'గా పరిగణిస్తూ కాంగ్రెస్ అనేక దశాబ్దాలుగా అనుసరిస్తూ వచ్చిన ముస్లిం సంతుష్టీకరణ విధానాల వల్ల అత్యధికంగా నష్టపోయింది ఆ వర్గం మహిళలే. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంతుష్టీకరణ విధానాలకు, ఓటు బ్యాంకు రాజకీయాలకు అతీతంగా మానవతాదృక్పథంతో వ్యవహరించడం వల్ల 'తలాక్' అంశం సుప్రీం కోర్టు ధర్మాసనం వద్దకు చేరింది. మూడుసార్లు 'తలాక్' శబ్దం ఉచ్చరించడం ద్వారా ముస్లిం మహిళలకు వారి భర్తలు క్షణకాలంలో విడాకులు ఇచ్చే సంప్రదాయం రాజ్యాంగ వ్యతిరేకమని, మానవతా ధర్మాన్ని ఉల్లంఘించడమేనని కేంద్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేసింది. 'తలాక్' పేరిట అణిచివేతకు గురవుతున్న ముస్లిం మహిళలకు విముక్తి ప్రసాదించాలే తప్ప ఈ అంశాన్ని రాజకీయ కోణం నుంచి చూడరాదు. భారత్‌తో పాటు ప్రపంచంలోని నామమాత్రపు దేశాలలో అమలులో వున్న తలాక్ విధానం లింగ వివక్షకు నిదర్శనం. ముస్లిం మహిళల ఆత్మగౌరవాన్ని కించపరుస్తుంది.

మూడుసార్లు తలాక్ కారణంగా లక్షలాది మంది ముస్లిం మహిళలు అనాథలయ్యారు. ఇందులో పేద ముస్లిం మహిళల పరిస్థితి మరీ ఘోరం. దిక్కుతోచనిస్థితిలో దుర్భర పరిస్థితుల మధ్య వీరు జీవనం కొనసాగిస్తున్నారు. భారతదేశంలో దాదాపు 20 కోట్ల మంది ముస్లింలు ఉన్నారు. వీరి వివాహాలు, విడాకులు 'ముస్లిం పర్సనల్ లా' ఆధారంగా జరుగుతున్నాయి. 'షరియత్' (ఇస్లామిక్ చట్టం) ఆధారంగా ఈ ముస్లిం పర్సనల్ లా ఏర్పడిందని చెబుతారు. 1937లో ముస్లిం పర్సనల్ లా అమలులోకి వచ్చింది. ముస్లింల వ్యక్తిగత విషయాలలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోకూడదని ఇందులో రాశారు. ఆంగ్లేయులు భారత్‌ను వదిలివెళ్ళిపోవాల్సిన రోజుల్లో మన సమాజాన్ని దీర్ఘకాలం ఇబ్బందులు గురిచేయడం కోసం 'విభజించు – పాలించు' సిద్ధాంతాన్ని వారు అమలు చేశారు. ఇందులో భాగంగానే హిందువులు, ముస్లింల మధ్య వైరుధ్యాలు పెంచేందుకు కుట్రపూరితంగా ఇటువంటి చట్టాలను అమలులోకి తెచ్చి

**మూడుసార్లు 'తలాక్' శబ్దం ఉచ్చరించడం ద్వారా ముస్లిం మహిళలకు వారి భర్తలు క్షణకాలంలో విడాకులు ఇచ్చే సంప్రదాయం రాజ్యాంగ వ్యతిరేకమని, మానవతా ధర్మాన్ని ఉల్లంఘించడమేనని కేంద్ర ప్రభుత్వం తన అభిప్రాయాన్ని స్పష్టంగా తెలియజేసింది. 'తలాక్' పేరిట అణిచివేతకు గురవుతున్న ముస్లిం మహిళలకు విముక్తి ప్రసాదించాలే తప్ప ఈ అంశాన్ని రాజకీయ కోణం నుంచి చూడరాదు.**

సమాజం, రాజ్యాంగం కంటే ముస్లింలే అధికులు అన్న భావనను కలిగించే ప్రయత్నం చేశారు. ముస్లిం మహిళలను కించపరచే, క్షణకాలంలో వారి జీవితాల్లో నిప్పులు కురిపించే 'ట్రిపుల్ తలాక్' విధానం గురించి షరియత్ కానీ ఖురాన్‌లో కానీ ఎక్కడా కనపడదు. అనేక దశాబ్దాలుగా అమలులో ఉన్న 'తలాక్' సంప్రదాయం ఒక విషపుమొక్క అని ముస్లిం మేధావులు అంగీకరిస్తూనే ఈ విధానాన్ని సమర్థించడం అర్థరహితం.

విడాకులకు సంబంధించిన అంశాలను ఖురాన్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. విడాకులు పొందడానికి కనీసం మూడు నెలలు గడువు ఉండాలి. ఈ మధ్యకాలంలో విభేదాలను తొలగించుకోవడానికి, మనసు మార్చుకోవడానికి తగిన సమయం భార్యాభర్తలిద్దరికీ లభిస్తుంది. ఇస్లామిక్ రాజ్యాలుగా ఏర్పడ్డ పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లలో కూడా తలాక్ విధానం అమలులో లేదు. దురదృష్టవశాత్తూ సెక్యులర్ దేశం భారత్‌లో మతం పెత్తనం చేస్తున్న ఇటువంటి అమానవీయ విధానం అమలులో ఉన్నది.

మూడు సార్లు తలాక్ శబ్ద ఉచ్చారణ ద్వారా విడాకులు పొందిన స్త్రీ గొడవలు సద్దుమణిగిన తరువాత తన భర్తతో కాపురం చేయాలని అనుకుంటే మధ్యకాలంలో మరొక పురుషుడిని వివాహమాడి ఆయనతో శారీరక సంబంధాలు పెట్టుకొని సదరు వ్యక్తి నుంచి విడాకులు పొందిన తరువాతనే తన మొదటి భర్తను చేరగలదు. కేవలం భారతదేశంలో మాత్రమే ఇటువంటి నీతిబాహ్యమైన, ఇస్లాం వ్యతిరేక విధానం కొనసాగుతూండడం మనందరికీ సిగ్గుచేటు. ఇటువంటి మహిళా వ్యతిరేక విధానాలను అమలుచేస్తున్న ముస్లిం పర్సనల్ లా విధానాలన్నింటినీ పునఃసమీక్ష చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇస్లాం సూత్రాలకు వ్యతిరేకమైన తలాక్ లాంటి పద్ధతుల కారణంగా ముస్లిం ఖాజీలు, మౌల్వీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ముస్లిం మహిళలను మరిన్ని కష్టాలకు గురిచేస్తున్నారు.

ట్రిపుల్ తలాక్ విధానాన్ని ఖండిస్తూ దీన్ని 'హరామ్' (నిషిద్ధం)గా పేర్కొంటూ ఈ విధానం కొనసాగాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు వాదించడం హాస్యాస్పదం. "ట్రిపుల్ తలాక్ విధానాన్ని ఖురాన్ ఆమోదించలేదు. అయినప్పటికీ దీన్ని నిషేధించే అధికారం భారత ప్రభుత్వానికి, భారత కోర్టులకు లేదు. 'ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఒక నైతిక సంస్థ. దీని ద్వారా మేం ముస్లింలను చైతన్యపరుస్తాం," అని వర్కింగ్ కమిటీ సభ్యురాలు అస్మా జిహ్రా వాదించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. ముస్లిం మహిళల మాన ప్రాణాలకు అతిపెద్ద శాపంగా మారిన ట్రిపుల్ తలాక్ విధానాన్ని సమర్థించుకునేందుకు కొత్త కొత్త వాదనలు పుట్టిస్తున్నారు. భారత్‌లో



అనుభవాలతో పండిన ముఖబింబం పవిత్రమైన స్థలంలోని ప్రమిదలా వెలుగుతుంది. – బైరన్

ట్రిపుల్ తలాక్ విధానం అమలులో ఉన్నప్పటికీ ముస్లింలలో విడాకుల శాతం తక్కువే కాబట్టి ఈ విధానం కొనసాగించాలన్నది ఒక వర్గం వాదన. ఈ అంశాన్ని గోరంతలు కొండంతలుగా చూపిస్తూ ముస్లిం మత విధానాలలో జోక్యం చేసుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదన్నది ఇంకొక వాదన. నరేంద్ర మోదీ నేతృత్వంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత ముస్లింల జీవనం దుర్భరమై పోయిందని, తలాక్ అంశాన్ని అడ్డం పెట్టుకొని మోదీ ప్రభుత్వం ఉమ్మడి పౌరస్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్) అమలు చేయాలని ప్రయత్నిస్తున్నదని ఇంకొక వాదన.

ట్రిపుల్ తలాక్ విధానం చెల్లదని, 'పర్సనల్ లా' పేరిట మానవ హక్కుల ఉల్లంఘన సహించరాని అంశమని అలహాబాద్ హైకోర్టు గతంలోనే తీర్పు చెప్పింది. రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వ సిద్ధాంత స్ఫూర్తికి ఈ విధానం పూర్తిగా భిన్నమైందని అలహాబాద్ హైకోర్టు వ్యాఖ్యానించింది. దశాబ్దాలుగా తమకు జరుగుతున్న అన్యాయాలను ఇకపై ఏ మాత్రం సహించబోమని ముస్లిం మహిళలు తెగేసి చెబుతున్నారు. కూరలో ఉప్పు తక్కువైతే విడాకులు ఇచ్చేస్తున్నారు. ఆడ సంతానం పుడితే తలాక్ చెప్పేస్తున్నారు. మరో స్త్రీని వివాహం చేసుకోదలిస్తే విడాకులు ఇచ్చేస్తున్నారు. మూడుసార్లు తలాక్ ఉచ్చారణ ద్వారా సమయం, సందర్భం, కారణం, న్యాయం, తర్కం లేకుండా ముస్లిం మహిళలకు విడాకులు ఇచ్చేసి వారిని అనాథలను చేస్తున్నారు. కన్నుమూసి తెరిచేలోగా సంసారాలు భగ్నం అవుతున్నాయి. భవిష్యత్ పైన ఏ మాత్రం నమ్మకం లేని దిక్కుతోచని స్థితికి ముస్లిం మహిళలు లోనవుతున్నారు. ఏ క్షణాన భర్త ఇంటి నుండి బయటికి గెంటివేస్తాడో అన్న భయంతో కట్టుబానిసల్లా పడి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. విద్యావంతులైన ముస్లింలు కూడా తెల్లకాగితం మీద మూడుసార్లు 'తలాక్' అని రాసి భార్యకు పంపించి విడాకులు ఇచ్చేస్తున్నారు. ఇదెక్కడి అన్యాయం? అని ప్రశ్నించే కనీస హక్కు కూడా ముస్లిం మహిళలకు లేదు. అడిగితే ఇస్లాంకు, ఖురాన్‌కు వ్యతిరేకం అంటూ ముల్లాలు, మౌల్వీలు అడ్డుపడుతున్నారు. ముస్లిం పురుషులు తమ శారీరక వాంఛలు తీరిన తరువాత 'ట్రిపుల్ తలాక్'ను అడ్డు పెట్టుకుని పైసా ఖర్చు లేకుండా మహిళలను వదిలించుకుంటున్నారు. విడాకులు ఇచ్చిన భార్యకు భరణం సంగతి దేవుడెరుగు, వారిని తమ గడపలు కూడా తొక్కనీయడం లేదు. వీరు తిరిగి పుట్టింటికో లేదా అనాథ శరణాలయాలకో చేరుతున్నారు. వీరి సంతానం గురించి పట్టించుకునే వారే లేరు. అయితే ఇరానీ హోటళ్ళల్లో కప్పులు కడగడం లేదా సైకిల్ దుకాణాల్లో పంచర్లు వేయడానికో వారి పిల్లలు పరిమితం అవుతున్నారు. మన దేశంలో తీవ్రవాద కార్యక్రమాలు, హింసాత్మక విధానాలను అమలుచేయడానికి శత్రు దేశాల వారికి ఉపయోగపడే అరాచక శక్తులుగా తయారవుతున్నారు.


**తలాక్ విధానం ఇంకా కొనసాగితే ఇస్లాంను వీడి హిందూ ధర్మంలోకి మారిపోతామని ఇప్పటికే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందిన మహిళలు హెచ్చరిస్తున్నారు. లింగ, వర్గ, మత వివక్షలకు తావీయకుండా పటిష్టమైన సామాజిక వ్యవస్థ నిర్మాణంలో సుప్రీం కోర్టు తన వంతు పాత్రను నిర్వహిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు.**

మూడుసార్లు 'తలాక్' అని పలికినంత మాత్రాన విడాకులు ఇచ్చినట్లు కాదని, ముస్లిం మహిళలందరూ ఖురాన్‌ను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ ధర్మపత్ని సల్మా అన్సారీ చేసిన బహిరంగ ప్రకటన మారుతున్న ముస్లిం మహిళల మనస్తత్వానికి అద్దం పడుతున్నది. ఈ అంశమై ప్రపంచంలోని ఇస్లాం దేశాల ఉలేమాలు, భారతదేశంలోని ఉలేమాల మధ్య విస్తృతమైన చర్చ జరగాలి. భారత ముస్లిం మత పెద్దలు 'తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్లు' అన్నట్లుగా వ్యవహరించడం కుదరదు.


ఏ పర్సనల్ లా అయినా సరే రాజ్యాంగానికి లోబడి మాత్రమే పని చేయాలి. ముస్లిం పర్సనల్ లా పేరిట ఫత్వాలను జారీ చేయడం మన న్యాయవ్యవస్థను సవాల్ చేసినట్లే. ఇతరుల హక్కులకు భంగం కలిగించే ఫత్వాలు చెల్లవు. తమ వర్గం లేదా మతం వారి పట్ల నిర్దాక్షిణ్యంగా, క్రూరంగా వ్యవహరించే పర్సనల్ లా ఎందుకు ఉండాలి? ముస్లిం మహిళలు, స్వచ్ఛంద సంస్థలు ఇప్పుడు పురుషాధిక్యతపై నేరుగా పోరుకు సిద్ధమయ్యారు. కాంగ్రెస్ హయాంలో నోరు మెదపని నాయకులందరూ ఇప్పుడు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. ముస్లిం మహిళల హక్కుల సంరక్షణ కోసం మోదీ ప్రభుత్వం అందిస్తున్న నైతిక బలం కారణంగా ఈ ఉద్యమానికి ఇప్పుడు మరింత ఊతం లభిస్తున్నది. జమాత్ ఉలేమా ఐహింద్ సంస్థ ఆధ్వర్యంలో దేశంలోని ప్రముఖ ముస్లిం నాయకులు మోదీని కలిసి ట్రిపుల్ తలాక్ అంశాన్ని వ్యతిరేకిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.

మూడుసార్లు తలాక్ విధానంపై సుప్రీం కోర్టులో వాదోపవాదాలు ప్రారంభమవుతున్నాయి. హిందూ, సిఖ్, క్రిస్టియన్, జోరాస్ట్రియన్, ముస్లింలతో కూడిన అయిదుగురు సుప్రీంకోర్టు జడ్జీల ధర్మాసనం వెలువరించే తీర్పు కోసం ప్రపంచమంతా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నది. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పు భారత ముస్లిం సమాజంలో విప్లవాత్మకమైన ప్రక్షాళన తీసుకువస్తూ మన దేశ సామాజిక వ్యవస్థను బలోపేతం చేస్తుందన్న ఆశలు కనబడుతున్నాయి. ముస్లిం మహిళల ప్రాథమిక హక్కులను కాపాడుతూ వారికి జీవిత భద్రత కల్పిస్తుందన్న నమ్మకాలు కనపడుతున్నాయి. తలాక్ విధానం ఇంకా కొనసాగితే ఇస్లాంను వీడి హిందూ ధర్మంలోకి మారిపోతామని ఇప్పటికే ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందిన మహిళలు హెచ్చరిస్తున్నారు. లింగ, వర్గ, మత వివక్షలకు తావీయకుండా పటిష్టమైన సామాజిక వ్యవస్థ నిర్మాణంలో సుప్రీం కోర్టు తన వంతు పాత్రను నిర్వహిస్తుందని ప్రజలు ఆశిస్తున్నారు. ■

ఈ భూమ్మీద జన్మచేత ఎవరూ అధికులు కారు. బహిరింద్రియ నిగ్రహం కలవారే ఇతరులకన్నా అధికులు, ఉత్తములు. – శ్రీ జ్యోతిరావు ఫూలే




# ప్రజాసంక్షేమమే మోదీ ప్రభుత్వం పరమావధి

**ఎం.జె.అక్బర్**
కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ
సహాయ మంత్రి


గతానుభవం రీత్యా భారత ఓటర్లు నిరాశావాదులుగా మారారు. రాజకీయ శక్తి మంచి చేస్తుందని జనం నమ్మడం లేదు. కానీ కేంద్ర ప్రభుత్వం ఓ ప్రయోజనం, గమనం, దిశతో పని చేస్తున్నందువల్ల ప్రజల దృక్పథంలో మార్పు వచ్చింది. ప్రభుత్వ పరమావధి ఏంటో ప్రజలు గ్రహిస్తున్నారు. రాజకీయాలపై ముందున్న అభిప్రాయాలు మారుతున్నాయి.

2014లో ప్రజలలో నిరాశ ఆవహించడానికి కారణం లేకపోలేదు. దశాబ్ద కాలం పాటు అభివృద్ధి కుంటువడడం, అవినీతి మితిమీరడం వల్ల ప్రజలు ఆశ వదులుకున్నారు. ప్రభుత్వం మీద నమ్మకం కోల్పోయారు. ఈ అసంతృప్తి ఆగ్రహంగా మారింది. కాని నరేంద్ర మోదీ ఎనిమిది నెలలపాటు కొనసాగించిన ఎన్నికల ప్రచారం ద్వారా ఈ నిరాశను ఆశాభావంగా మార్చగలిగారు. భవిష్యత్తు మీద భరోసా కలిగించారు.

మార్పు మంత్రదండంతో సాధించేది కాదు. కానీ ప్రతిపక్షాలు సత్వర ఫలితాలు చూపించాలన్నాయి. తమకు స్థానం లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడేళ్ల కన్నా తక్కువ వ్యవధిలో అట్టడుగు స్థాయిలో మళ్లీ విశ్వాసం పాదుకొల్పారు. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో ఇది రుజువైంది. ప్రజాభిప్రాయానికి ఎన్నికలే కొలమానం. సమీప భవిష్యత్తులో ఎన్నికలు లేని చోట నుంచి కూడా గుణపాఠాలు నేర్చుకోవాల్సి ఉంటుంది. అక్కడ ఇంకా అలజడి ప్రారంభం కాలేదు. కాని పిల్లగాలులు వీస్తున్నాయి.

**ప్ర బ్రిటిశ్ పరిపాలనలోని ఏ భాగం 1947 ఆగస్టు 15న స్వతంత్రం కాలేదు?**

**జ:** బెంగాల్ లోని మాల్దా. అప్పుడు తూర్పు పాకిస్తాన్‌గా ఉన్న మేజిస్ట్రేట్ పాలన కింద ఆ ప్రాంతం రెండు రోజులు ఉంది. అంటే ఆగస్టు 17 దాకా తూర్పు పాకిస్తాన్ పాలనలోనే ఉంది. ఆ తర్వాతే అక్కడ త్రివర్ణ పతాకం ఎగిరింది. (ఆ సమయంలో పోర్చుగీసువారి వలసగా ఉన్న గోవాకు, స్వతంత్ర సంస్థానమైన హైందరాబద్‌కు కూడా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం రాలేదు. కాని అవి బ్రిటిష్ పరిపాలనలోనివి కాదు).

దీనికి జనాభా స్వరూపం కారణం. ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న బంగ్లాదేశ్ పక్కన ఉన్న ప్రాంతం మాల్దా. అక్కడ గంగా నది ప్రవహిస్తుంది. ఆ తర్వాత అది చీలి ఫరక్కాగా మారి హుగ్లీ నదిలో కలుస్తుంది. మరో ఉపనది తూర్పు సరిహద్దున వెళ్తుంది. మాల్దాకు ఓ చరిత్ర ఉంది. అది పెద్ద చరిత్రే. పురాణాలలో దాని ప్రస్తావన ఉంది. ప్రాచీన బెంగాల్‌కు రాజధానిగా ఉండేది. రాజవంశ పాలనలో ఉంది. ఆ తర్వాత మొగల్ నవాబుల ఏలుబడిలో ఉంది.

మొదటి సార్వత్రిక ఎన్నికల దగ్గర నుంచి ఆ ప్రాంతం కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చింది. నేను ఏప్రిల్ మధ్యలో ఓ రాజకీయ సమావేశంలో పాల్గొనడానికి నేను మాల్దా వెళ్లాను. అక్కడ గాజోల్ అనే చిన్న పట్టణం ఉంది. అక్కడ కొద్దిపాటి దుకాణాలు, కొన్ని ఇళ్లు ఉన్నాయి. పొరుగున ఉన్న గ్రామాలకు ఇది ఉపయోగపడుతూ ఉంటుంది. అక్కడ జరిగిన బహిరంగ సభకు బ్రహ్మాండంగా జనం వచ్చారని చెప్తే బాగుండదు. మహా అయితే 2,000 మంది హాజరై ఉంటారు.

బెంగాలీ ఓటర్లు రాజకీయాలలో చాలా చురుకుగా ఉంటారు కాని ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఎక్కువ సమయం తీసుకుంటారు. బహిరంగ సభ వేదిక మీద నుంచి ప్రజల ఆలోచనా ధోరణిలో మార్పు గమనించవచ్చు. వారి కళ్లు, హావభావాలు, తలూపడం, గట్టిగా చప్పట్లు కొట్టడంలో వారి భావాలు తెలుసుకోవచ్చు. ప్రజల్లో మరో మథనం ప్రారంభ అయినట్టు నాకు కనిపించింది. కాని ఈ మార్పు ఎక్కడికి దారి తీస్తుందో కచ్చితంగా చెప్పలేం. కాని మాల్దాలో ఏదీ దీర్ఘకాలం పాటు ఉండదు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్తంభించిపోయినప్పుడు, ఆకాంక్షలు పెరుగుతున్నపక్పుడు ఓటర్ల అభిప్రాయాలు స్థిరంగా ఉంటాయని చేప్పలేం. ఒక వర్గం పట్ల విశ్వాసపాత్రంగా ఉండడం ఎటూ ఉంటుంది. కాని ఏడు దశాబ్దాలుగా ఉన్న పరిస్థితి ఇప్పుడు అస్థిరంగా ఉంది. దీనికి కారణం అవినీతే.

బెంగాల్‌లో ఒకప్పుడు అవినీతిపై నిరసన నర్మగర్భంగా వ్యక్తమయ్యేది. కాని ఇప్పుడు తృణమూల్ ఎంపీలు, మంత్రులు అవినీతి ద్వారా సంపాదించిన డబ్బును జేబుల్లో ఎలా కుక్కుకుంటున్నారో మీడియా పరిశోధనలో చూపించిన తర్వాత అవినీతిపై ప్రజల ఆగ్రహం వెల్లువెత్తుతోంది. నైతిక విలువలకు కట్టుబడి ఉంటానని చెపక్పుకునే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సహజమైన తన కయ్యానికి కాలు దువ్వే ధోరణిలో బహిరంగంగా అవినీతిని సమర్థించడం ద్వారా జనాన్ని దిగ్భ్రాంతికి గురి చేశారు. దీనివల్ల తృణమూల్ ప్రభుత్వంలో అవినీతి తాండవిస్తోందోని గుసగుసల్లో వినిపించే మాట ఇప్పుడు మమతా బంధుగణమే అవినీతికి పాల్పడుతున్నారని నమ్మడానికి తోడ్పడుతోంది. పెద్ద నోట్ల రద్దు నిర్ణయాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించడానికి దాచిపెట్టుకున్న డబ్బు అందకపోవడమే కారణం అని ఇప్పుడు అంతటా వినిపిస్తోంది.

2014 ఎన్నికల క్రీడలో అవినీతి ప్రధానాంశం అయింది. ఇప్పుడు ఆ క్రీడ సెమీ ఫైనల్ దశకు వచ్చింది. తుది పోరు 2019 ఎన్నికలలో ఉంటుంది. బాగా ప్రసిద్ధులైన నాయకులు కూడా ఈ రొంపిలో ఇరుక్కుంటున్నారు. అల్లుళ్ల ప్రాబల్యంతో నిండిపోయిన, ఆర్థిక అవకతవకలలో ఆరి తేరిన కాంగ్రెస్ నేషనల్ హెరాల్డ్ పత్రిక నిధుల మళ్లింపులో పీకల లోతు చిక్కుకు పోయింది. ఇదివరకే ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హుడైన లాలూ ప్రసాద్ యాదవ్ మళ్లీ ఇబ్బందుల్లో పడ్డారు. ఆయన వారసులు బహుమానాలు, నకిలీ కంపెనీల పేర డబ్బు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.

మాయావతికి నమ్మిన బంటుగా ఉండే నసీముద్దీన్ సిద్ధిఖీనే ఆమె బలవంతంగా డబ్బు వసూలు చేస్తారన్న ఆరోపణలు చేశారు. దిల్లీ ప్రభుత్వంలో సీనియర్ మంత్రిగా ఉన్న కపిల్ మిశ్రా ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అసలు స్వరూపం బయటపెడుతున్నారు.

ఓటర్లు అసాధారణమైన పరిస్థితులను గమనిస్తున్నారు. సంపన్నులు ఒకరి వీపు ఒకరు



పొగిడితే మందహాసం చేసి, తిడితే మౌనం వహించువాడు ఉత్తముడు. – గాంధీ




# కాంగ్రెస్ మెడకు నేషనల్ హెరాల్డ్ ఉచ్చు

నేషనల్ హెరాల్డ్ కేసులో ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తును నిలిపి వేయడానికి ఢిల్లీ హైకోర్టు నిరాకరించినందువల్ల ఇక సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాము నిర్దోషులమని నిరూపించుకోవాల్సిన బాధ్యత ఉంది. వారు ఈ పనిని చట్ట ప్రకారం చేయాలి తప్ప తమ మీద రాజకీయ కక్ష తీర్చుకుంటున్నారని యాగీ చేయడం ద్వారా కాదు. ఢిల్లీ హైకోర్టు నిర్ణయం ప్రకారం ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తు దురుద్దేశం లేదని తేలిపోయింది. హైకోర్టు బెంచి ఆదాయపు పన్ను శాఖకు నోటీసు పంపించాలని కాంగ్రెస్ నాయకులు పెట్టుకున్న అర్జీని కూడా న్యాయస్థానం అంగీకరించలేదు.

కోర్టును బెదిరించడం కుదరదని తేలిపోయిన తర్వాత హడావుడిగా ఈ అభ్యర్థనను ఉపసంహరించుకున్నారు. నేషనల్ హెరాల్డ్ వ్యవహారంలో తాము ఏ తప్పు చేయలేదని కాంగ్రెస్ నాయకులు భావిస్తే అది రుజువు చేసుకోవాలి. ఆ పార్టీలోనే అనేక మంది అగ్రశ్రేణి న్యాయవాదులు ఉన్నారు. అలాంటప్పుడు తమ తప్పేమీ లేదని నిరూపించుకోవచ్చు. కాని మీడియా వాస్తవాలను వక్రీకరిస్తోందని, ప్రభుత్వం అసత్యాలను ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ నానా యాగీ చేస్తోంది. ఈ వ్యవహారం మొత్తంలో నేషనల్ హెరాల్డ్ సంబంధం ఉన్న కాంగ్రెస్ నాయకులందరూ యంగ్ ఇండియన్, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ద్వారా ఆదాయపు పన్ను శాఖకు సహకరించడం లేదు. ఆదాయపు పన్ను శాఖ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీతో పాటు అనేక మందికి నోటీసులు జారీ చేసినప్పుడు వారు తగిన రీతిలో స్పందించలేదు. పైగా కోర్టుకెక్కడం ఆశ్చర్యకరం కలిగించింది. తాము నిర్దోషులమని అనుకుంటే దర్యాప్తునకు ఎందుకు భయపడాలి? నేషనల్ హెరాల్డ్ వ్యవహారంలో బిజెపి నాయకుడు డా॥ సుబ్రహ్మణ్య స్వామి కింది కోర్టులో కాంగ్రెస్ నాయకుల మీద కేసు దాఖలు చేసిన తర్వాత ఆదాయపు పన్ను శాఖ రంగంలోకి దిగింది. యంగ్ ఇండియన్‌లో వాటాదార్లకు నోటీసులు జారీ చేశారు. వారిలో కాంగ్రెస్ అధ్యక్షురాలు, ఉపాధ్యక్షుడు ఉన్నారు.

యంగ్ ఇండియన్, ఏజేఎల్‌ను ఉపయోగించుకుని కాంగ్రెస్ నాయకులు ఆర్థిక అక్రమాలకు పాల్పడుతున్నారని సుబ్రహ్మణ్య స్వామి నిరంతరం పోరాడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు దేశవ్యాప్తంగా నేషనల్ హెరాల్డ్ పేర ఉన్న రూ. 5,000 కోట్ల విలువైన ఆస్తులను దుర్వినియోగం చేశారని స్వామి ఆరోపించారు. ఆదాయపు పన్ను శాఖ ఈ వ్యవహారాన్ని ఇంకా పరిశీలిస్తోంది కనక ఇప్పుడే ఒక నిర్ణయానికి రావడం సముచితం కాదు. ఈ వ్యవహారం చివరకు ఎటూ కోర్టుకెక్కుతుంది. అయినప్పటికీ అనుమానించడానికి కావాల్సిన సమాచారం అందుబాటులో ఉంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ఎక్కువ దుర్వినియోగం జరిగింది. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే ఆదాయపు పన్ను శాఖ 2011-12 సంవత్సరానికి నోటీసులు జారీ చేసింది.

**-జనసందేశ్ ప్రతినిధి**

చరుచుకునే రోజులు పోయాయి. ఎవరూ చట్టానికి అతీతులుగా ఉండలేని పరిస్థితి నెలకొంది. డబ్బుతో కాపాడుకోలేమని విజయ్ మాల్యా వంటి వారు గ్రహిస్తున్నారు. ఓటర్లు పెద్ద నోట్ల రద్దును ఆహ్వానించారు. 2014కు పదేళ్ల ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ మీద వచ్చినట్టుగా ప్రస్తుత ప్రభుత్వం మీద అవినీతి ఆరోపణలు లేవు.

నిర్దిష్టంగా, నిలకడగా పని చేస్తే సుపరిపాలన సాధ్యం అవుతుంది. దీని అంతిమ లక్ష్యం త్వరితగతిన పేదరికాన్ని రూపుమాపడం. అవినీతి అంటే ప్రజల సొమ్ము కాజేయడం అని పేదలు భావిస్తారు. సామాజిక సంక్షేమ కార్యక్రమాల కోసం భారీగా ఖర్చు చేయడంతో పేదల జీవితంలో మార్పు కనిపిస్తోంది. అభివృద్ధి ఫలాలు అవి ఎక్కువగా అవసరమైన పేదలకు అందాలన్న ప్రధాని మాటలను జనం నమ్ముతున్నారు. నరేంద్ర మోదీ సమయం వృథా చేయరని కూడా వారికి తెలుసు. ■



మే 6న జరిగిన ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశంలో బిజెపి శాసనసభా పక్షనేత జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఖమ్మ జిల్లా అధ్యక్షుడు సన్నె ఉదయ్ ప్రతాప్, కిసాన్ మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి పి.సుగుణాకర్ రావు తదితరులు




# సంఘ్ పరివార్‌పై ఫాసిస్టు ముద్రా..?!

• డేవిడ్ ఫ్రాలే

దశాబ్దాల పాటు భారత రాజకీయాలను ప్రభావితం చేసిన వామపక్షాల ప్రచారాన్ని ఇప్పుడు ఎవరూ వినిపించుకోవడం లేదు. ఈ ప్రచారాన్ని ఓటర్లు తిరస్కరిస్తున్నారు. ఇటీవల ఢిల్లీలోనూ, ఉత్తరప్రదేశ్‌లోనూ జరిగిన ఎన్నికలలో ఈ తిరస్కార ధోరణి ప్రస్ఫుటంగా కనిపించింది. నరేంద్ర మోదీ, బిజెపి గురించి వామపక్షాలు చేసే వ్యతిరేక ప్రచారాన్ని పాతకాలం నాటి భారత మీడియా ఎంతగా భుజాన వేసుకున్నా ఓటర్లు మాత్రం బిజెపికి ఘన విజయం అందించారు.

బిజెపి/ఆరెస్సెస్ ఫాసిస్టు ధోరణి గల సంస్థలని దశాబ్దాల పాటు ప్రచారం చేశారు. సంఘ్ పరివార్‌ను ఇస్లామిక్ స్టేట్‌తో కూడా పోల్చారు. కాని వాస్తవం ఏమిటంటే రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాలు సమర్థంగా పని చేస్తున్నాయి. పేదలకు మేలు చేస్తున్నాయి. పరిపాలనను, మౌలిక సదుపాయాలను మెరుగు పరుస్తున్నాయి. కాంగ్రెస్ వంశపారంపర్య పాలనతో పోలిస్తే ఇది మంచి పరిణామం. కాంగ్రెస్ విభజించి పాలించే పద్ధతి అనుసరించేది. దీనివల్ల అభివృద్ధి మందగించి సామాజిక అశాంతి నెలకొన్నది. మిలిటెంట్ కార్యకలాపాలను, హత్యాకాండను ప్రోత్సహించిన చరిత్ర వామపక్షాలకు ఉంది. కేరళలో హిందూ కార్యకర్తలను హతమార్చారు. దేశంలో మావోయిస్టు విధ్వంసకాండ కొనసాగుతూనే ఉంది.

సామరస్యానికి ప్రతీకలైన హిందువుల మీద అసహనం ప్రదర్శిస్తున్నారన్న ఆరోపణలు చేస్తున్నారు. ముస్లింల మీద, క్రైస్తవుల మీద హిందువులు దాడి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇతర మతాలతో పోలిస్తే హిందువులు ఎక్కువ సహనశీలురు. ఇతర మతాలను అణగ దొక్కేతత్వం హిందువులకు లేదు. పైగా మిషనరీ సంస్థలే హిందువుల మీద దాడి చేశాయి. చేస్తున్నాయి. అదీగాక ఆసియాలో ఏ దేశంలోనూ భారత్‌లో ముస్లింలకు, క్రైస్తవులకు ఉన్న స్వేచ్ఛ లేదు. పాకిస్థాన్‌లో హిందువులే తక్కువ. ఉన్న వారినీ ఏరి పారేస్తున్నారు.

భారత్‌లో హిందువులు మెజారిటీ మతస్థులైనప్పటికీ వారు ఇతర మతాల వారిని సహిస్తారు. ఏ ఇస్లామిక్ దేశంలోనూ మెజారిటీ మతస్థులు ఇతరులను సహించే పరిస్థితి లేదు. మెజారిటీ ఆధిపత్యం కొనసాగుతోందని వాదించే వారు దీర్ఘకాలం కుల, మతాల ఆధారంగా ఓటు బ్యాంకు విధానాలు అనుసరించారు. వారికి జాతి సమైక్యత అంటే భయం. అది సాధ్యమైతే తమకు ఓటు వేసే వారి మద్దతు కోల్పోతామను కుంటారు.

కాషాయ తీవ్రవాదం అన్న వాదన ప్రధానంగా వామపక్షాలు చేసే ప్రచారమే. చెదురుమదురుగా జరిగే సంఘటనల ఆధారంగా మీడియా ఈ అంశాన్ని ప్రచారంలో పెడుతుంది. చివరికి అవి నిరాధారమైనవని తేలుతోంది. హిందూ తీవ్రవాదం అన్న ఆరోపణపై సాధ్వీ ప్రజ్ఞా సింఘ్ ఠాకూర్‌ను జామీను కూడా ఇవ్వకుండా తొమ్మిదేళ్ల జైలులో

**కాంగ్రెస్ విభజించి పాలించే పద్ధతి అనుసరించేది. దీనివల్ల అభివృద్ధి మందగించి సామాజిక అశాంతి నెలకొన్నది. మిలిటెంట్ కార్యకలాపాలను, హత్యాకాండను ప్రోత్సహించిన చరిత్ర వామపక్షాలకు ఉంది. కేరళలో హిందూ కార్యకర్తలను హతమార్చారు. దేశంలో మావోయిస్టు విధ్వంస కాండ కొనసాగుతూనే ఉంది.**

పెట్టారు. చివరకు కోర్టు ఆమెను నిర్దోషిగా తేల్చింది. దీనిని ఐఎస్ఐఎస్, అల్ ఖాయదా, తాలిబన్‌తో పోల్చి చూడండి. ఈ సంస్థలకు వ్యవస్థీకృతమైన సాయుధ బలగాలున్నాయి. మారణకాండకు పాల్పడ్డారు. దీనిని ఇస్లామిక్ తీవ్రవాదం అనడానికి మీడియా జంకుతుంది.

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యు)లో దాడి అంశాన్ని కూడా వామపక్షాలు ఎక్కువగా ప్రచారంలో పెట్టుంటాయి. కాని జెఎన్‌యులోని కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలు చాలా కాలంగా ప్రభుత్వ వ్యతిరేక, మావోయిస్టు, కశ్మీరీ వేర్పాటువాద అనుకూల విధానాలను ప్రోత్సహించాయి. దీనికి భావ ప్రకటనా స్వేచ్ఛ ముసుగు తొడిగాయి. జెఎన్‌యు విద్యార్థులు ఏ పాపం ఎరగరని, ప్రభుత్వ దమనకాండను ఎదుర్కుంటున్నారని మీడియా సానుభూతి వ్యక్తం చేసింది. అదే జెఎన్‌యు విద్యార్థులు తమ ప్రాంగణంలో హిందూ అనుకూలురను కనీసం మాట్లాడ నివ్వరు.

యోగీ ఆదిత్యనాథ్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఒక స్వామి ముఖ్యమంత్రిగా ఉండడం ప్రమాదకరమని, ఇది మతాన్ని-రాజకీయాలను కలగాపులగం చేయడమన్న కొత్త ఆరోపణ మొదలైంది. యోగీ ఆదిత్యనాథ్ అంతకు ముందు అధికారంలో ఉన్న సెక్యులర్ ప్రభుత్వం కన్నా బాగా పని చేస్తున్నారు. సెక్యులర్ అని చెప్పుకునే ఆ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది. శాంతి భద్రతలు అడుగంటాయి. యోగీ ఆదిత్యనాథ్ మీద గౌరవం పెరుగుతోంది. ఇప్పుడు కావాల్సింది బాగా పని చేసే ప్రభుత్వమే కాని పేరు ప్రఖ్యాతులో, నేపథ్యమో కాదు. దూషించడం తప్ప వామపక్షాలకు జాతీయ అభివృద్ధికి కావాల్సిన ఎజెండా ఏదీ లేదు. భవిష్యత్తు గురించిన ఆలోచనే లేదు. కాంగ్రెస్‌కు, వామపక్షాలకు చెప్పుకోదగ్గ నాయకత్వం లేదు. అవి స్వయం వినాశకరమైన పక్షాలు. ఆ పక్షాల నాయకులను ప్రజలు ఈసడిస్తున్నారు.

మరోవైపు బిజెపి ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రజల ఆకాంక్షకు ప్రతీకగా నిలుస్తోంది. జాతిపై గౌరవం ఉండడంలో తప్పు లేదు. సోషలిస్టు శకం నుంచి వ్యక్తి చొరవను దెబ్బ తీశారు. భారతీయ సంస్కృతిని కించ పరిచారు. ప్రపంచ స్థాయిలో అభివృద్ధి సాధించాలంటే భారత్‌లో ఐక్యత అవసరం. నెహ్రూ-మార్క్సిస్టు కూటమి దీన్ని ఎన్నడూ సాధించలేదు.

భారత్‌కు గొప్ప ధార్మిక నాగరికత ఉంది. అది ప్రపంచానికంతటికీ ఆదర్శం. తన నాగరికత ఆధారంగా ముందుకు సాగడం, మరో విఫల సోషలిస్టు రాజ్యంగా మిగిలిపోక పోవడం ప్రపంచం సంతోషించాల్సిన విషయం. అయినా మోదీ నాయకత్వంలో దేశం క్రియాశీలంగా మారడం కన్నా వామపక్ష మీడియాకు లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన నాయకత్వంలో బిహార్ వెనుకబడి పోవడమే ఎక్కువగా నచ్చింది. అదృష్టవశాత్తు ఓటర్లను ఇంకా మోసగించడం కుదరదు. ■

# అమిత్ షా పర్యటనతో మారనున్న రాజకీయ సమీకరణాలు

• కృష్ణ చైతన్య

2019 నాటికి తెలంగాణలో అధికార పక్షంగా మారాలనే దృఢ సంకల్పంతో బిజెపి అధ్యక్షుడు అమిత్ షా మే 22 నుండి మూడు రోజుల పాటు తెలంగాణలో పర్యటించడం రాష్ట్ర పార్టీలకు కలవరం కలిగిస్తోంది. గత నెల వరంగల్‌లో జరిగిన వార్షికోత్సవ బహిరంగ సభలో వ్యూహాత్మకంగా బిజెపి ఊసెత్తని టీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు వరుసగా పోటీ పడి మరీ బిజెపికి వ్యతిరేకంగా ప్రకటనలు ఇస్తున్నారు. మరోవైపు టీఆర్ఎస్‌ను ప్రజలు తిరస్కరిస్తే తామే గద్దె ఎక్కుతామని ఇప్పటి వరకు భ్రమలో ఉన్న కాంగ్రెస్ నాయకులు అభద్రతాభావానికి గురవు తున్నారు.

2019లో మరిన్ని సీట్లతో కేంద్రంలో తిరిగి నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవాలన్న లక్ష్యంతో అమిత్ షా దేశవ్యాప్తంగా చేపట్టిన పర్యటనలో భాగంగా తెలంగాణకు వస్తున్నారు. అటు వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు తెలంగాణ బిజెపి నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్, వామపక్షాలతో అవగాహన ద్వారా తెలంగాణలో తమ రాజకీయ ఉనికి కాపాడుకోవాలని టీడీపీ నాయకులు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలో టీఆర్ఎస్ పొత్తు కోసం బిజెపి తహతహలాడుతోందన్నట్లు వదంతులు వ్యాప్తి చేశారు. ఇప్పుడు బిజెపి సొంతంగా పోటీ చేస్తుందన్న ప్రకటనలతో ఆ వదంతులకు తెరపడినట్టైంది. రాష్ట్రంలో బలమైన శక్తిగా ఆవిర్భవించడం కోసం బిజెపి చేసే ప్రయత్నాలు టీఆర్ఎస్, కాంగ్రెస్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నది.



తెలంగాణ ఉద్యమ పార్టీగా సెంటిమెంటుతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ తెలంగాణ ద్రోహులుగా గతంలో తామే ముద్ర వేసిన వారికి ప్రాధాన్యత ఇస్తూ, ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వారిని నిరాదరణకు గురి చేయడంతో టీఆర్ఎస్‌లో మొదటి నుండి ఉన్న నాయకులు అనేకమంది తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఈ అసంతృప్తిని గ్రహించే ఉగాదిలోపు నాలుగు వేలకు పైగా ప్రభుత్వ పదవులు కట్టబెడతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా అరకొర పదవులు మాత్రం ఇచ్చి ఊరుకున్నారు. పార్టీ ధోరణి పట్ల అసంతృప్తిగా ఉన్నవారు ఇప్పుడు బిజెపివైపు చూడవచ్చని అధికార పక్షంలో ఆందోళన నెలకొంది. టీఆర్ఎస్ అసంతృప్తి వర్గాలు తమతో వచ్చి చేరతారని ఆశించిన కాంగ్రెస్‌కూ సొంతపార్టీ వలసలు తలనొప్పిగా మారాయి. కొందరు సీనియర్ నాయకులు కాంగ్రెస్‌కు రాం రాం చెప్పి, బిజెపి వైపు చూస్తున్నారన్న కథనాలు ఉండడంతో కంగారు పడుతున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ దిగ్విజయ్ సింగ్ ముందే కాంగ్రెస్ వర్గాలు భౌతిక దాడులకు దిగడం, ఆయన ఏమీ చేయలేక మౌనం దాల్చడం చూసాము. రాష్ట్రంలో కాంగ్రెస్ వర్గాలలో నెలకొన్న అనైక్యత ఆ పార్టీకి శాపంగా మారింది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మనుగడ ప్రశ్నార్థకరంగా మారడం, ప్రజాబలం ఉన్న నాయకులను కాకుండా రాహుల్ గాంధీ చుట్టూ చేరే భజన బృందం పార్టీలో పెత్తనం చేస్తూ ఉండడంతో రాష్ట్ర కాంగ్రెస్‌లో పెద్ద ఎత్తున తిరుగుబాటుకు రంగం సిద్ధమవుతున్నది.

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండే వ్యక్తి ఎన్నికలలో పోటీ చేయరాదనే నిబంధన కారణంగా పార్టీలో బలమైన నాయకులు పార్టీ బాధ్యతలు చేపట్టడానికి ముందుకురావడం లేదని, ఈ నిబంధనను మార్చాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మొరపెట్టుకున్నా రాహుల్ పట్టించుకోవడం లేదు. దాంతో విసుగెత్తి పలువురు సమయం కోసం వేచి చూస్తున్నారు. ఇప్పుడు అమిత్ షా పర్యటనతో కాంగ్రెస్ ఉనికికి ప్రమాదకరం కాగలదని ఆ పార్టీ నాయకత్వం ఆందోళన చెందుతోంది. పైగా అమిత్ షా తన పర్యటనలో మూడు రోజుల పాటు పాత నల్గొండ జిల్లాలో పర్యటిస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్‌కు అంతోఇంతో బలం ఉన్న ప్రాంతం ఇదే. అమిత్ షా పర్యటనతో ఇక్కడే కాంగ్రెస్‌కు గండి పడే ప్రమాదం ఉన్నట్లు ఆందోళన చెందుతున్నారు.

హైదరాబాద్ లోక్‌సభ సీట్‌పై అమిత్ షా దృష్టి పెట్టడం పాతబస్తీ పార్టీ నాయకత్వంలో కలవరం మొదలైంది. ఇతర పక్షాలతో లాలూచి పడి, ఎన్నికల రోజు రిగ్గింగ్‌ను అడ్డుకొనే వారు లేకుండా చేసుకొని ఇప్పటి వరకు పాతబస్తీలో ఎంఐఎం గెలుస్తూ వస్తున్నది. ఇప్పుడు బిజెపి సీరియస్‌గా తీసుకుంటే సీన్ మారే పరిస్థితి ఉందని వారికి తెలుసు. తెలంగాణలో నూతన రాజకీయ సమీకరణాలకు, రాజకీయ బలాబలాలలో కొత్త పోకడలకు అమిత్ షా పర్యటన దారితీసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ■

సంస్థాగతం

# జిల్లాలకు, మోర్చాలకు నూతన ఇంచార్జీలు

తెలంగాణలో బిజెపిని విస్తృతపరిచి, మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర జోనల్, జిల్లా, మోర్చాలకు నూతన ఇంచార్జీలను నియమితులయ్యారు. తమ రాజకీయానుభవంతో పార్టీ విస్తృతికి ఈ ఇంచార్జీలు తోడ్పడనున్నారు.

| జోన్ | ఇంచార్జీ |
|---|---|
| హైదరాబాద్ | డా॥ టి.రాజేశ్వర్ రావు |
| రంగారెడ్డి | యెండల లక్ష్మీనారాయణ |
| మేడ్చల్ | |
| వికారాబాద్ | |
| మమబూబ్ నగర్ | డా॥ కాసం వెంకటేశ్వర్లు |
| జోగులాంబ గద్వాల | |
| వనపర్తి | |
| నాగర్ కర్నూల్ | |
| నిజామాబాద్ | దుగ్యాల ప్రదీప్ కుమార్ |
| కామారెడ్డి | |
| జగిత్యాల | |
| సంగారెడ్డి | వి.మురళీధర్ గౌడ్ |
| మెదక్ | |
| సిద్దిపేట | |
| నల్గొండ | ఎం.ధర్మారావు |
| సూర్యాపేట | |
| యాదాద్రి భువనగిరి | |
| జనగాం | |
| ఆదిలాబాద్ | జి.రామకృష్ణారెడ్డి |
| నిర్మల్ | |
| అసిఫాబాద్ | |
| వరంగల్ (అర్బన్) | బద్దం బాల్‌రెడ్డి |
| వరంగల్ (రూరల్) | |
| భూపాలపల్లి | |
| ఖమ్మం | కె.సత్యనారాయణ |
| కొత్తగూడెం | |
| మహబూబాబాద్ | |
| కరీంనగర్ | నాగూరావు నామోజి |
| రాజన్న సిరిసిల్ల | |
| మంచిర్యాల | కె.దిలీప్ కుమార్ |

| జిల్లా | ఇంచార్జీ |
|---|---|
| అసిఫాబాద్ | చాడ శ్రీనివాస్ రెడ్డి |
| మంచిర్యాల | నాగపురి రాజమౌళి |
| నిర్మల్ | పి.మోహన్ రెడ్డి |
| ఆదిలాబాద్ | పి.విక్రం రెడ్డి |
| కరీంనగర్ | బి.వెంకట్ రెడ్డి |
| పెద్దపల్లి | డా॥ ఓ.శ్రీనివాస్ రెడ్డి |
| జగిత్యాల | ఏ.భూమయ్య |
| రాజన్న సిరిసిల్ల | రావుల రామ్‌నాథ్ |
| నిజామాబాద్ | వెంకట రమణి |
| కామారెడ్డి | డా॥ ఎస్.మల్లారెడ్డి |
| వరంగల్ (అర్బన్) | మీసాల చంద్రయ్య |
| వరంగల్ (రూరల్) | కట్టా సుధాకర్ రెడ్డి |
| జనగాం | టి.అంజన్ కుమార్ గౌడ్ |
| మహబూబాబాద్ | ఎస్.నందకుమార్ యాదవ్ |
| భూపాలపల్లి | బి.శాంతి కుమార్ |
| నల్గొండ | బి.కొండయ్య |
| యాదాద్రి భువనగిరి | వి.నరేందర్ రావు |
| సూర్యాపేట | కొండపల్లి శ్రీధర్ రెడ్డి |
| మెదక్ | ఎటిక్యాల లింగం |
| సిద్దిపేట | పి.పాపారావు |
| సంగారెడ్డి | ఎన్.శ్రీవర్ధన్ రెడ్డి |
| మహబూబ్‌నగర్ | డా॥ ప్రేమ్‌రాజ్ యాదవ్ |
| వనపర్తి | శేరి నర్సింహా రావు |
| జోగులాంబ గద్వాల | జె.శ్రీకాంత్ |
| నాగర్ కర్నూల్ | బి.శ్యాంసుందర్ గౌడ్ |
| రంగారెడ్డి | సంకినేని వెంకటేశ్వర్ రావు |
| వికారాబాద్ | కె.రతంగ్ పాండు రెడ్డి |
| ఖమ్మం | కె.యాదగిరి రెడ్డి |
| భద్రాద్రి కొత్తగూడెం | ఎస్.అమర్‌నాథ్ |
| హైదరాబాద్ | డా॥ టి.రాజేశ్వర్ రావు |



ఈ భూమ్మీద జన్మచేత ఎవరూ అధికులు కారు. బహిరింద్రియ నిగ్రహం కలవారే ఇతరులకన్నా అధికులు, ఉత్తములు. – శ్రీ జ్యోతిరావు పూలే

| మోర్చా | ఇంచార్జీ |
|---|---|
| మహిళా మోర్చా | టి.ఆచారి (బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) |
| కిసాన్ మోర్చా | జి.ప్రేమేందర్ రెడ్డి (బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) |
| ఎస్సీ మోర్చా | ఎస్.కుమార్ (బిజెపి రాష్ట్ర కార్యదర్శి) |
| ఎస్టీ మోర్చా | చింతా సాంబమూర్తి (బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) |

| మోర్చా | ఇంచార్జీ |
|---|---|
| యువ మోర్చా | డా॥ జి.మనోహర్ రెడ్డి (బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) |
| ఓబిసి మోర్చా | డా॥ కాసం వెంకటేశ్వర్లు (బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు) |
| మైనారిటీ మోర్చా | డా॥ ఎస్.మల్లారెడ్డి (బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు) |

☞ **బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా కొణతం సత్యనారాయణ నియమితులయ్యారు.**



ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేయడాన్ని నిరసిస్తూ మే 12న కోదాడలో బిజెపి నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కొనగాల నారాయణ, వంగవీటి శ్రీనివాస్ రావు, కొల్లు వెంకటేశ్వర్లు సహా బిజెపి నాయకులు పాల్గొన్నారు.



ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేయడాన్ని నిరసిస్తూ మే 12న వరంగల్‌లో బిజెపి నాయకులు సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ అర్బన్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ధర్మారావు, వన్నాల శ్రీరాములు, డా॥ విజయ్ చందర్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పుల్యాల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గమనిక

**సోషల్ మీడియా ద్వారా బిజెపి తెలంగాణ కార్యకర్తలకు మరింత చేరువైంది. ఫేస్‌బుక్‌లో బిజెపి తెలంగాణ అఫీషియల్ పేజ్**

**https://www.facebook.com/BJP4Telangana**

**ను లైక్ కొట్టండి.**

**ట్విట్టర్‌లో బిజెపి తెలంగాణ అఫీషియల్ అకౌంట్**

**https://twitter.com/BJP4Telangana**

**ను ఫాలో అవ్వండి.**

**బిజెపి తెలంగాణ అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మన్ అఫీషియల్ ఫేస్‌బుక్ పేజ్**

**https://www.facebook.com/DrKLaxman**

**అఫీషియల్ ట్విటర్ అకౌంట్**

**https://twitter.com/drlaxmanbjp**

**ను ఫాలో అవ్వండి.**

**సమకాలీన విషయాలపై పార్టీ విధానం, పార్టీ మరియు అగ్రనేతల సందేశం, భవిష్యత్ కార్యక్రమాలు తదితర సమాచారాన్ని కార్యకర్తలు మొబైల్ ఫోను, కంప్యూటర్ ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.**




# మూడేళ్లలో ఎంత మార్పు!

• అరవింద్ పనగాడియా, నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు

ఎన్డీఏ మూడేళ్ళ పాలనలో అన్ని రంగాల్లోనూ గణనీయమైన పురోగతి చోటుచేసుకుంది. మూడేళ్ళ క్రితం నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక వ్యవస్థ దయనీయంగా ఉందన్న విషయాన్ని ఎవరూ కాదనలేరు. కొత్త స్థూల జాతీయోత్పత్తి గణాంకాల ప్రకారం అంతకుముందు నడిచిన 8.3 శాతం వృద్ధితో పోలిస్తే 2012-13లో వృద్ధి రేటు 5.6 శాతానికి, 2013-14లో 6.6 శాతానికి పడిపోయింది. ద్రవ్యోల్బణం, కరెంటు ఖాతా లోటు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి. విధాన నిర్ణయాలు దాదాపు పూర్తిగా ఆగిపోయాయి. అన్ని మౌలిక సదుపాయాల రంగాల్లో ప్రాజెక్టులు మందగించి పోయాయి. రోజుకో అవినీతి కుంభకోణం బయటపడుతూ ఉండేది. గడచిన కాలం నుంచి ప్రభుత్వం వడ్డిస్తున్న పన్నులతో మదుపుదారులు బెంబేలెత్తి పోయారు.

మరి ఇప్పుడు? విధాన నిర్ణయాల ప్రక్రియ సజావుగా సాగుతోంది. మౌలిక సదుపాయాల కల్పన జోరందుకుంది. అవినీతికి పగ్గాలు పడ్డాయి. గడచిన కాలానికి పన్ను వడ్డింపులు ఉండవన్న భరోసా మదుపుదారుల్లో ఏర్పడింది. వీటన్నిటి ఫలితంగా వృద్ధి రేటు మళ్లీ గాడిలో పడింది. ఆర్థిక వ్యవస్థ 2014-15లో 7.2 శాతం, 2015-16లో 7.9 శాతం, 2016-17లో 7.1 శాతం వృద్ధి సాధించింది. దీంతోపాటు ద్రవ్యోల్బణం 2014 మొదటి నాలుగు నెలల్లో 8 శాతం ఉన్నదల్లా ఇప్పుడు 4 శాతం కంటే తక్కువకు చేరుకుంది. ఈ ప్రభుత్వం అధికారంలో ఉన్న మూడేళ్ళ కాలంలో దేశంలోకి 15,600 కోట్ల డాలర్లు (దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పైగా) వచ్చాయి. ఒక్క 2016-17లోనే 5,600 కోట్ల డాలర్ల విదేశీ పెట్టుబడులు దేశంలోకి వచ్చాయి.

ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, తీసుకున్న నిర్ణయాల కారణంగా ఆర్థిక వ్యవస్థ సంతరించుకున్న బలాన్ని, సామర్థ్యాన్ని కొలవడానికి ఈ అంకెలు సరిపోవు. కొత్త విధానాలను అమలు చేసినప్పుడు వాటి పూర్తి ఫలాలు అందడానికి కొంత సమయం పడుతుంది. మొదట పి.వి.నరసింహా రావు ఆ తరువాత వాజ్‌పేయి ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంస్కరణల ఫలితంగా 2003-04 నుంచి తరువాత తొమ్మిదేళ్ళ కాలంలో 8.3 శాతం వృద్ధి సాధ్యమైంది.

స్థూల ఆర్థిక వ్యవస్థ విషయానికొస్తే 2013-14లో 4.5 శాతం ఉన్న ద్రవ్యలోటును 2016-17 నాటికి 3.5 శాతానికి తగ్గించింది. 2017-18లో దీన్ని 3.2 శాతానికి, ఆ తరువాత 3 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ధరలను దీర్ఘకాలంలో అదుపులో పెట్టేందుకు గాను ద్రవ్యోల్బణానికి కూడా పగ్గాలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రూపాయి మారకం విలువ విషయంలోనూ ప్రభుత్వం విజ్ఞతతో వ్యవహరిస్తోంది. 2013లో కేవలం అమెరికా కేంద్ర బ్యాంకు అయిన ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రెట్లు పెంచుతుందన్న భయాందోళనల మధ్య రూపాయి విలువ బాగా క్షీణించింది. కానీ అందుకు భిన్నంగా ఇప్పుడు ఫెడరల్ రిజర్వ్ గణనీయంగా వడ్డీ రెట్లు పెంచినా కూడా రూపాయి నిబ్బరంగా నిలిచింది.

> **విధాన నిర్ణయాల ప్రక్రియ సజావుగా సాగుతోంది. మౌలిక సదుపాయాల కల్పన జోరందుకుంది. అవినీతికి పగ్గాలు పడ్డాయి. గడచిన కాలానికి పన్ను వడ్డింపులు ఉండవన్న భరోసా మదుపుదారుల్లో ఏర్పడింది. వీటన్నిటి ఫలితంగా వృద్ధి రేటు మళ్లీ గాడిలో పడింది. ఆర్థిక వ్యవస్థ 2014-15లో 7.2 శాతం, 2015-16లో 7.9 శాతం, 2016-17లో 7.1 శాతం వృద్ధి సాధించింది.**

ప్రభుత్వం ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తున్న రంగాల్లో పాలన ఒకటి. నిర్ణయాలు తీసుకోవడంలో అధికార యంత్రాంగంలో అలసత్వానికి స్వస్తి పలకడం, ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతుల మంజూరు విధానాన్ని పునర్వ్యవస్థీకరించడం, వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడం, డిప్లొమాలు, డిగ్రీల ప్రతులను అభ్యర్థులే స్వయంగా ధ్రువీకరించుకునే వీలు కల్పించడం, కాలం చెల్లిన 1,175 చట్టాల రద్దు, ప్రాజెక్టుల అమలును నిశితంగా పర్యవేక్షించడం, ఆరోగ్యం, విద్య, నీటి సరఫరాల విషయంలో రాష్ట్రాలకు ర్యాంకులు ఇవ్వడం, బడ్జెట్‌లో ప్రణాళిక, ప్రణాళికేతర విభజనను తొలగించడం, మంత్రిత్వ శాఖలకు, రాష్ట్రాలకు నిధుల పంపిణీలో జాప్యాన్ని నివారించడానికి బడ్జెట్ సమర్పణ తేదీని ముందుకు జరపడం పాలనా వ్యవస్థను మెరుగుపరచే దిశలో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో కొన్ని. గత మూడేళ్ళ కాలంలో పైస్థాయిలో అవినీతి జరుగుతున్నట్టు ప్రభుత్వంపై ఒక్క ఆరోపణ కూడా రాకపోవడం ఈ సందర్భంగా గమనార్హం.

కొత్త చట్టాల ద్వారా అనేక కీలకమైన సంస్కరణలను మోదీ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ తరగతికి చెందిన వాటిలో బొగ్గు, ఖనిజాల గనుల వేలానికి సంబంధించినవి ఉన్నాయి. ఆ తరువాత తెచ్చిన చట్టాల్లో ఆధార్ చట్టం, దివాలా చట్టం, వస్తు సేవల పన్ను (జీఎస్టీ)కు సంబంధించిన వివిధ చట్టాలు ఉన్నాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) రంగంలో ప్రభుత్వం నింపాదిగా ముందుకు వెళుతోంది. రక్షణ రంగంలో ఎఫ్‌డీఐకి అనుమతి ఇచ్చింది. బీమా రంగంలో ఎఫ్‌డీఐ పరిమితిని 49 శాతానికి పెంచింది. ఆహార ఉత్పత్తుల మార్కెటింగ్‌లో ఎఫ్‌డీఐని 100 శాతం అనుమతించింది.

ఖాయిలా పడిన ప్రభుత్వ రంగ సంస్థల మూత, ఆరోగ్యంగా ఉండి ప్రజా ప్రయోజనాలకు ఉపకరించని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ తిరిగి ప్రభుత్వ విధాన కార్యక్రమంలో అంతర్భాగంగా మారింది. ఈ విషయంలో ప్రభుత్వ కృతనిశ్చయంపై కొందరిలో ఉన్న సందేహాలను పటాపంచలు చేస్తూ కేంద్ర మంత్రివర్గం దాదాపు 12 ఖాయిలా పడిన ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయాలని నిర్ణయం తీసుకుంది. ప్రైవేటీకరణ అంతే ఊపులో సాగకపోయినా 20 ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు మంత్రివర్గం ఇప్పటికే ఆమోదముద్ర వేయడంతో ఈ దిశలో కూడా వడివడిగా అడుగులు పడుతున్నాయి. ప్రస్తుతం స్టాక్ మార్కెట్‌లో లిస్టు కాని ప్రభుత్వ రంగ సంస్థలను లిస్టింగ్ చేసే ప్రక్రియను నిర్ణీత కాలంలో పూర్తిచేయడానికి ప్రయత్నిస్తోంది.

లబ్ధిదారులకు కేవలం ఉచితంగా లేదా తక్కువ ధరలకు వస్తువులు, సౌకర్యాలు కల్పించడంతో సరిపెట్టక వారిని సాధికారీకరించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం



నిరుత్సాహపడితే దైవం కూడా వ్యతిరేకిస్తుంది. - ఆచార్య చాణక్యుడు

ముందుకు సాగడంతో గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమం కొత్త దిశలో పయనిస్తున్నాయి. గ్రామీణ విద్యుదీకరణ శరవేగంతో ముందుకు సాగుతోంది. 2018 మే 1 నాటికి దేశమంతా విద్యుదీకరణ జరగాలన్న లక్ష్యం నెరవేరబోతోంది. 2011-14లో రోజుకు 73కిలోమీటర్ల చొప్పున జరిగిన గ్రామీణ రోడ్ల నిర్మాణం దాదాపు రెట్టింపై 2016-17లో రోజుకు 133 కి.మీలకు చేరుకుంది. అతి తక్కువ కాలంలో రెండు కోట్లకు పైగా పేద కుటుంబాలు వంటగ్యాస్ కనెక్షన్లు పొందాయి.

'అందరికీ ఇళ్ళు' లక్ష్యం సాకారానికి పెద్దఎత్తున కృషి జరుగుతోంది. 2019 నాటికి ఒక్క గ్రామీణ ప్రాంతాల్లోనే కోటి ఇళ్ళ నిర్మాణం జరగబోతోంది. ఆధార్ వాడకంతో ప్రజా పంపిణీ వ్యవస్థ, వంట గ్యాస్ కనెక్షన్లు, గ్రామీణ ఉపాధి హామీ వేతనాల్లో అక్రమాలకూ, బోగస్ లబ్ధిదారులకు కాలం చెల్లింది. ఉపాధి హామీ పథకం కింద ఆస్తుల కల్పనా మెరుగుపడింది.

నిజమైన సమాఖ్య స్ఫూర్తికి నిదర్శనంగా రాష్ట్రాలు అభివృద్ధిలో కేంద్రంతో సమాన ప్రతిపత్తిగల భాగస్వాములుగా ఆవిర్భవించాయి. కొన్నికారణాల వల్ల కార్మిక చట్టాలు, భూ సేకరణపై చట్టాలను తీసుకురావడంలో కేంద్రం ముందుకు సాగలేక పోయినా కొన్ని రాష్ట్రాలు ఈ అంశాలపై సొంత చట్టాలు తెచ్చాయి. కొన్ని రాష్ట్రాలు ఆధునిక కౌలు చట్టాలు తీసుకురావడం ద్వారా కౌలు చట్టాల సంస్కరణకు సత్వర చర్యలు తీసుకున్నాయి. ఇంకొన్ని రాష్ట్రాలు డిజిటైజేషన్, ఈ-మార్కెటింగ్‌లలో ఇతరులకు ఆదర్శంగా నిలిచాయి. దాదాపు అన్ని రాష్ట్రాలు వ్యవసాయానికి కొత్త జవసత్వాలు కల్పించడానికి, స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రోత్సహించడానికి కొత్తకొత్త ప్రయోగాలు చేస్తున్నాయి.

సంక్లిష్టమైన, విస్తారమైన మన ఆర్థిక వ్యవస్థలో పరిష్కరించాల్సిన సమస్యలు అనేకం ఉన్నా రానున్న కొన్ని సంవత్సరాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించగలదని ఆశించడానికి బలమైన కారణాలు కనిపిస్తున్నాయి. ఒక ధైర్యవంతుడైన ప్రధాన మంత్రి, కొత్త ఆలోచనలను స్వాగతించే, కష్టపడే ముఖ్యమంత్రులు ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకు వెళ్ళడానికి కలిసి కృషిచేస్తే విజయం అసాధ్యం కాదు. ■



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్ సమక్షంలో మే 14న మల్కాజ్‌గిరిలో టీఆర్ఎస్ సీనియర్ లీడర్ జిల్లెల రవీందర్ కార్యకర్తలతో సహా బిజెపిలో చేరారు.




మే 13న హైదరాబాద్ లాలాగూడ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో కుమ్మరి కుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా॥ కె.లక్ష్మణ్‌ను సన్మానించారు.



మే 6న బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలో 'జనజాగరణ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి మోదీ పథకాలను, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు.




రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో చోటుచేసుకుంటున్న వరుస మరణాలను నిరసిస్తూ బిజెపి తెలంగాణ మహిళామోర్చా కోఠి ప్రసూతి ఆసుపత్రిలో ధర్నా చేపట్టింది. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు ఆకుల విజయ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యెడ్ల గీత తదితరులు పాల్గొన్నారు.






కిరీటాన్ని ధరించే శిరస్సు సుఖానికి దూరమవుతుంది. – షేక్స్పియర్